# కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్నసిరిసిల్ల

శుక్రవారం 17, ఫిబ్రవరి 2023 | 16 పేజీలు


## నిర్దేశించిన ప్రభుత్వ లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలి

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి




2లో..

# మండుతున్న.. ఎండలు

వాతావరణంలో చోటుచేసుకుంటున్న మార్పులు

పెరుగుతున్న ఉష్ణోగ్రతలు

అధిక విద్యుత్ వినియోగం

శీతల పానియాలకు డిమాండ్

2లో..

కరీంనగర్ బ్యూరో, ప్రభాతవార్త : వాతావరణంలో అనూహ్యా మార్పులు చోటుచేసుకుంటున్నాయి. రోజు రోజుకు ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. ఫిబ్రవరి మాసంలో ఎప్పుడూ ఈ రకమైన పగటి ఉష్ణోగ్రతలు చూడలేదంటున్నారు జనం. సహజంగా మహాశివ పర్వదినం ముగిసిన తరువాత క్రమక్రమంగా ఉష్ణోగ్రతలు పెరుగుతుంటాయి. ఈ సంవత్సరం మాత్రం వారం రోజులు ముందుగానే ఎండలు భగ్గుమంటున్నాయి. గత నాలుగైదు రోజులుగా పగటి ఉష్ణోగ్రతలు పెరుగడంతో పాటు రాత్రి ఉష్ణోగ్రతలు తగ్గుతున్నాయి. వాతావరణంలో చోటుచేసుకుంటున్న అనూహ్యా మార్పులే దీనికి కారణమంటున్నారు. మున్ముందు ఎండలు ఎలా ఉంటాయోనని ఇప్పటి నుండే ఆందోళన చెందుతున్నారు.





## ఆర్భాటం ఎక్కువ.. అవగాహన తక్కువ

కోరుట్లలో కమలం వాడిపోనుందా..?

నియోజకవర్గంలో రెండుగా చీలిన బీజేపీ

ముఖ్య నాయకుల కార్యక్రమాల్లో పోటాపోటీగా ప్లెక్సీలు

అయోమయంలో నియోజకవర్గ ప్రజలు

ప్రజా సమస్యలే తెలియని లీడర్లు..

సమన్వయ లోపంతో సతమతం...

5నెలలు గడుస్తున్నా పట్టణాధ్యక్షుని నియామకం లేదు

2లో..

కోరుట్ల, ప్రభాతవార్త: రాష్ట్రంలో ఓ వైపు ఎన్నికల వేడి మొదలౌతున్న తరుణంలో కోరుట్ల నియోజకవర్గంలో బీజేపీ రెండు వర్గాలుగా చీలి పోవడంతో ఈ సారి నియోజకవర్గంలో ఈ వర్గ పోరుతో కమలం పువ్వు రాలిపోనుండా అన్న చర్చ మొదలైంది. కోరుట్ల నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీలో వర్గపోరు ఉండడం, నాయకుల మధ్య సమన్వయ లోపంతో బీజేపీ చతికిల పడుతుండడంతో ఈ సారి ఎన్నికల్లో సైతం బీఆర్ఎస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గంలో విజయకేతనం ఎగురవేసే దిశలో ముందుకు సాగుతుంది.గత ఎన్నికల్లో మల్లాపూర్ మండలం నుండి ఓ నాయకుడు బీజేపీ నుండి పోటీ చేయడంతో ఆ పార్టీ మూడవ స్థానంలో నిలిచింది. కోరుట్లకు చెందిన ఓ లీడర్ కొడుకు కొత్తగా బీజేపీలో రంగ ప్రవేశం చేసి కోరుట్ల కళాశాల మైదానంలో బీజేపీ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జీ తరుణ్‌చుగ్ సమక్షంలో చేరారు.

## బ్రహ్మోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలి

రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్, జిల్లా కలెక్టర్ యాస్మిన్ బాషా



2వ పేజీలో...

## నాణ్యతతో కూడిన ఇంధనం ప్రజలకు అందించాలి

- పెట్రోల్ బంక్ ప్రారంభోత్సవంలో అడిషనల్ డిజిపి స్వాతిలక్ర



2లో..

సిరిసిల్ల బ్యూరో, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త: నాణ్యత ప్రమాణాలతో కూడిన ఇందనాన్ని ప్రజలకు అందించేందుకు పెట్రోల్ సర్వీస్ స్టేషన్‌లు అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుందని అడిషనల్ డిజిపి స్వాతిలక్ర తెలిపారు.



## బండి సంజయ్ రాజకీయాల్లో విష సంస్కృతి పెంచుతున్నాడు

కొండగుట్టు దేవాలయాన్ని అభివృద్ధి చేస్తామంటే విమర్శలా...

బండి సంజయ్‌కి సవాల్ వేస్తున్న కొండగట్టు అభివృద్ధి మీరు చేస్తారా.. మమ్మల్ని చేయమంటారా...? ఏదో విషయం చెప్పాలి.

రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్

2లో..

# ఆర్భాటం ఎక్కువ.. అవగాహన తక్కువ

మొదటి పేజీ తరువాయి...

బీజేపీకి కొత్త లీడర్ రావడంలో నియోజకవర్గంలో బీజేపీ పరిస్థితి కొంత మార్పు చెందుతుందని అనుకుంటే "ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా" తయారైంది బీజేపీ పరిస్థితి. గతంలో ఈ వర్గపోరుతోనే కా ంగ్రెస్ రెండవ స్థానంలో నిలువగా, బీజేపీలో సైతం వర్గ పోరు ఉండడం బీఆర్ఎస్ పార్టీకి కలిసొచ్చే విషయం. లీడర్లు మారినా కోరుట్ల నియోజకవర్గ బీజేపీ పరిస్థితి మారడం లేదు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ పాదయాత్ర సందర్భంగా కోరుట్ల నియోజకవర్గంలో అడుగు పెట్టగా ఎక్కడా లేని విధంగా ఇద్దరు లీడర్లు పోటాపోటీగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం, ఎవరికీ చెందిన వర్గం వారు ఆ లీడర్ వెంట నడువడంతో కోరుట్ల నియోజకవర్గ ప్రజల్లో ఈ సారి బీజేపీ టిక్కెట్టు ఎవరికీ వస్తుందోనని అయోమయంలో ఉన్నారు. ఇద్దరు లీడరు సైతం పార్టీ బలోపేతానికి కష్టపడకుండా పరామర్శలకు, సమావేశాలకే ప్రాధాన్యత ఇస్తు ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో విఫలమౌతున్నారు. ఇద్దరు లీడర్లలో ఒక లీడర్ సమావేశాలు కాగానే ప్రజలకు అందుబాటులో ఉండకుండా హైదరాబాద్‌లో మకాం వేస్తున్నట్లు నాయకులు, కార్యకర్తలే విమర్శిస్తున్నట్లు సమాచారం. ఎన్నడూ లేని విధంగా ఈ ఇద్దరు లీడర్లు నిర్వహిస్తున్న బీజేపీ సమావేశాల్లో చురుకుగా పాల్గొంటుంటే నాయకులు, కార్యకర్తలు ఎవరి వెంట నిలువాలో అర్థం కాకుండా కార్యక్రమాలకే దుమ్మా కొడుతున్నట్లు తెలుస్తుంది. ఈ ఇద్దరు నాయకుల మధ్య నలుగుతున్న క్షేత్ర స్థాయి నాయకులు, కార్యకర్తలు తలలు పట్టుకుంటుంటే, లీడర్లు మాత్రం కోరుట్ల నియోజకవర్గ ప్రజల సమస్యలే పట్టకుండా ఎవరికీ వారు వారికి నచ్చినట్లు తిరగడం విమర్శలకు తావిస్తుంది. నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలపై స్పందించకుండా ముఖ్యమంత్రి కేసీఆర్ వ్యాఖ్యలపై స్పందించడం.. దిష్టిబొమ్మలను తగలబెట్టడం.. ప్రధాని మోదీపై బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న ప్రచారాలను తిప్పకొట్టే పనులు చేస్తూ చేతులు దులుపుకుంటున్నారు. కోరుట్ల నియోజకవర్గంలో బీజేపీ నాయకులు బీజేపీ అధికారంలోకి తీసుకురావాలని కింది స్థాయి నాయకులు, కార్యకర్తలు పనిచేస్తుంటే అవగాహన లేని లీడర్లతో పార్టీ చతికిల పడుతుందని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. బీజేపీ రాష్ట్ర నాయకులు పిలుపు మేరకు అధికారికంగా కార్యక్రమాలను చేపట్టాలని నాయకులకు తెలుపుతుంటే ఆ కార్యక్రమాలేవో కార్యకర్తలకు తెలియకుండా పోతున్నాయి. కోరుట్లలో నియోజకవర్గంలోనే కాకుండా కోరుట్ల పట్టణంలో సైతం నాయకులు రెండు వర్గాలుగా చీలి పట్టణాధ్యక్ష పదవి తమకంటే తమకే కావాలంటూ అధిష్టానంపై ఒత్తిడి తెస్తున్నట్లు వినికిడి. పార్టీలో చురుకుగా ఉన్న కార్యకర్తలను పట్టించుకోకుండా కొత్తగా పార్టీలో చేరిన వారికి ప్రాధాన్యత ఇవ్వటం ఏమిటని బీజేపీ నాయకులే ప్రశ్నిస్తున్నారు. ఎన్నికలు సమీపిస్తుండం ఓ వైపు.. పార్టీ బలోపేతం చేస్తున్నామని రాష్ట్ర నాయకులు మరో వైపు చెప్తుంటే.. ప్రధాన పట్టణమైన కోరుట్ల పట్టణాధ్యక్ష పదవిని నియమించకపోవడం వెనుక ఆంతర్యమేమిటో ఆ నాయకులకే తెలువాల్సి ఉంది..? ఇప్పటికే నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ పగా వేసి కంచుకోటగా మారగా.. బీఆర్ఎస్ బీటలు తెప్పిస్తామన్న బీజేపీ నాయకులు వారికి వారే నేనంటే నేననడంతో అసలుకే మోసం వస్తుందని కార్యకర్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సోషల్ మీడియాల్లో ప్రచారాలు చేసుకోవడం, ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం ద్వారా పార్టీ బలోపేతం కాదని, ప్రతి గ్రామంలో.. ప్రతి పట్టణంలో శక్తికి మించి శ్రమించడం.. కార్యకర్తలను, ప్రజలను సమన్వయ పరచడంలోనే విజయం ఉంటుందని మేధావ వర్గాల నాయకులు తెలుపుతున్నారు. ఇప్పటికైనా కోరుట్ల నియోజకవర్గ బీజేపీలో నెలకొన్న పరిస్థితిపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కుమార్, నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్‌లు ఆరా తీసి నియోజకవర్గ పరిస్థితిని చక్కదిద్దాలని క్షేత్ర స్థాయి నాయకులు, కార్యకర్తలు కోరుతున్నారు.

# బ్రహ్మోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలి

**ధర్మపురి, ప్రభాతవార్త :** ధర్మపురి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో మార్చి 3 నుండి నిర్వహించనున్న బ్రహ్మోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. బ్రహ్మోత్సవాల ఏర్పాట్ల గురించి ధర్మపురి క్షేత్రంలో గల ఓల్డ్ టిటిడి కళ్యాణ మండపంలో గురువారం జిల్లా కలెక్టర్ యాస్మిన్ బాషా అధ్యక్షతన సమీక్షా సమావేశం నిర్వహించగా, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సమావేశంలో మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ బ్రహ్మోత్సవాలకు వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వివిధ శాఖల అధికారులందరూ సమన్వయంతో విధులు నిర్వహించాలని పేర్కొన్నారు. ముఖ్యంగా మంచినీటి సమస్య లేకుండా చూడాలని, అన్నదాన కార్యక్రమానికి స్వచ్ఛంద సంస్థల సహకారం సైతం తీసుకోవాలని, అలాగే బ్రహ్మోత్సవాల విజయవంతం కోసం స్వచ్ఛంద సంస్థ సభ్యులను ఆహ్వానించి వారి సహకారం తీసుకోవాలని ఆదేశించారు. డ్రైనేజీ సమస్య లేకుండా చూడాలని, అలాగే విద్యుత్ సరఫరాకు ఆటంకం లేకుండా విద్యుత్‌శాఖ అధికారులు ఎప్పటికప్పుడు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. వివిధ ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో రానున్నందున ఏ ప్రాంతాల నుండి ఎక్కువగా వస్తారో ఆయా ప్రాంతాలకు అవసరానికి అనుగుణంగా ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. భక్తులందరూ బ్రహ్మోత్సవాలకు వచ్చి వెళ్లే సమయంలో సంతృప్తి వ్యక్తం చేస్తూ సంతోషంగా వెళ్లేలా ఏర్పాట్లు నిర్వహించాలని, గోదావరివద్ద తగిన విధంగా భక్తులకు వసతి కల్పించాలని, రోడ్లు మరమ్మతులు చేయాల్సి ఉంటే వెంటనే చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజాప్రతినిధులు సైతం బ్రహ్మోత్సవాల



విజయవంతం కోసం కృషిచేయాలని పేర్కొన్నారు. కలెక్టర్ యాస్మిన్ బాషా మాట్లాడుతూ బ్రహ్మోత్సవాల విజయవంతం కోసం మొదటి నుండే ఒక ప్రణాళిక ఏర్పాటు చేసుకొని దానికి అనుగుణంగా పనులు చేపట్టాలని ఆదేశించారు. మార్చి నెలలో ఎండ వేడిమి తీవ్రంగా ఉంటుంది కాబట్టి భక్తులకు మంచినీటి సమస్య లేకుండా చూడాలని, అధికారులతో పాటు స్వచ్ఛంద సంస్థ సభ్యులు బ్రహ్మోత్సవాల్లో భాగస్వాములు అయ్యేలా చూడాలని పేర్కొన్నారు. భక్తులకు ఎలాంటి ఆటంకాలు జరగకుండా విజయవంతంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ భాస్కర్, అడిషనల్ కలెక్టర్ ముకుంద్, డీఎస్పీ ప్రకాష్, డిసిఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్తెమ్మ, ఎంపిపి చిట్టిబాబు, ధర్మపురి, బుగ్గారం జడ్పిటిసి సభ్యులు అరుణ, బాదినేని రాజేందర్, దేవస్థానం అభివృద్ధి కమిటీ చైర్మన్ ఇందారపు రామన్న, ఏఎంసి చైర్మన్ రాజేష్, తహసీల్దార్ వెంకటేష్, సిఐ కోటేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

# మండుతున్న ఎండలు

(మొదటి పేజీ తరువాయి..)

గత మూడేళ్లుగా ఆశించిన వర్షాలు కురిశాయి. భూగర్భ నీటి మట్టం పెరిగింది. చెరువులు, బావులు నిండాయి. పలుచోట్ల వరదలు కూడా వచ్చాయి. ఈ ఏడాది కూడా ఆశించిన దానికంటే ఎక్కువగానే వర్షపాతం నమోదైంది. ఈ నేపథ్యంలో భూమిలోని తేమశాతం పెరిగిన ందున వేసవిలో ఎండలు తక్కువగా ఉంటాయని ఆశించిన ప్రజలకు ప్రస్తుతం మండుతున్న ఎండలు చుక్కలు చూపిస్తున్నాయి. ఫిబ్రవరిలోనే ఎండలు తీవ్రమవుతాయని ఎప్పుడూ అనుకోలేదంటున్నారు. మూడు, నాలుగు రోజులుగా పగటి ఉష్ణోగ్రతలు 32 డిగ్రీల సెల్సియస్ నుండి 35 డిగ్రీ సెల్సియస్ వరకు నమోదవుతున్నట్లు సమాచారం. రాత్రి 9-10 అవగానే చలి ప్రారంభమవుతుంది. తిరిగి ఉదయం మంచు కురుస్తుంది. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఎండ తీవ్రత ఉంటుంది. వాతావరణ పరిస్థితులు గమనిస్తున్న జనం ఆందోళన చెందుతున్నారు. పలువురు జ్వరాల బారిన కూడా పడుతున్నారు. దగ్గు, జలుబు, తలనొప్పితో బాధపడుతున్నారు. ఆ క్రమంలో ప్రజలు మూలనున్న కూలర్లను, ఏసిలను బయటకు తీసి వాడుతున్నారు. ఉదయం, రాత్రి వేళల్లో ఫ్యాన్లను సైతం వినియోగించక తప్పడం లేదు. దీంతో విద్యుత్ వినియోగం కూడా పెరిగింది. కూలర్లు, ఫ్రిజ్‌లు, ఫ్యాన్లు, ఏసిలు విరివిగా వాడుతుండడడంతో ఈ నెల విద్యుత్ బిల్లులు కూడా పెరిగే అవకాశాలు ఉన్నాయి. మధ్యాహ్నం వేళల్లో కాళ్లకు చెప్పులు లేకుండా నడుస్తుంటే కాలుతున్నాయి. ఫిబ్రవరిలోనే ఈ రకమైన పరిస్థితి చూడలేదంటున్నారు. బక్కెట్లు, గిన్నెలు, గాబుల్లో పోసి ఉంచిన నీరు సైతం వేడెక్కుతుంది. ప్రస్తుతం పెరుగుతున్న ఉష్ణోగ్రతలను పరిశీలిస్తే మార్చి, ఏప్రిల్ మాసాల్లో ఎండ తీవ్రత ఉగ్రరూపం దాలుస్తుందని ప్రజలు భావిస్తున్నారు. మే నెలను తల్చుకుని మరింత ఆందోళన చెందుతున్నారు. ఇదిలా ఉండగా జ్యూస్ సెంటర్లను అప్పుడే ప్రారంభించారు. ఎ ండ వేడిమికి తట్టుకోలేక నిమ్మరసాలు, జ్యూస్, తాగుతున్నారు. కొబ్బరిబోండాలు, కూల్‌డ్రింక్స్‌కు గిరాకీ పెరుగుతుంది. జ్యూస్ సెంటర్లను ఒక్కొక్కటిగా ప్రారంభిస్తున్నారు. మినరల్ వాటర్ వినియోగం కూడా పెరిగింది. చలికాలంలో అంతగా బిజినెస్ లేక మినరల్ వాటర్ ప్లాంట్ నిర్వాహకులు నష్టపోయారు. ఎండ తీవ్రతల కారణంగా గిరాకీ పెరిగింది. ఈ ఏడాది వేసవిలో ఎండలు అసాధారణంగా ఉండే అవకాశం లేకపోలేదని భారత వాతావరణ సంస్థ పేర్కొంటుంది. ఎల్‌నినో పరిస్థితులు ఏర్పడితే ఉష్ణోగ్రతలు పెరగడంతో పాటు రుతుపవనాలపై ప్రభావం కూడా చూపవచ్చని అంటున్నారు. వాతావరణంలో అనూహ్య మార్పులతో అకాల వర్షాలతో పాటు అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతాయి. ఈ వేసవిలో వడగాడ్పుల తీవ్రత కూడా పెరిగే అవకాశం లేకపోలేదంటున్నారు. సముద్ర జలాలు సైత ం వెచ్చబడితే అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతాయి. ఏది ఏమైనప్పటికీ రోజు రోజుకు ఉష్ణోగ్రతలు పెరుగుతుండడంతో జరగబోయే పరిస్థితులను ఊహించుకుని జనం ఆందోళన చెందుతున్నారు.

## నిర్దేశించిన ప్రభుత్వ లక్ష్యాలను
# సకాలంలో పూర్తి చేయాలి

మొదటి పేజీ తరువాయి...



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** నిర్దేశించిన ప్రభుత్వ లక్ష్యాలను సకాలంలో పూర్తి చేసే దిశగా అధికారులు కృషి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అన్నారు. గురువారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి రాష్ట్ర స్థాయి ఉన్నత అధికారులతో కలిసి కంటి వెలుగు, పోడు భూములు 58, 59, 76, 118 ప్రభుత్వ జీవోల ప్రకారం చేయాల్సిన క్రమబద్ధీకరణ, తెలంగాణకు హరితహారం, రెండు పడక గదుల నిర్మాణాలపై కలెక్టర్‌లతో వీడియో సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ, అదనపు కలెక్టర్లు వి.లక్ష్మీనారాయణ, కుమార్ దీపక్‌లతో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ వీడియో సమావేశ మందిరం నుంచి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కంటి వెలుగు ప్రిస్క్రిప్షన్ కళ్ల అద్దాల పంపిణీ త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ఫిబ్రవరి 26 నాటికి పట్టణ ప్రాంతాల్లో డబుల్ బెడ్ రూం ఇండ్ల లబ్దిదారుల ఎంపిక పూర్తి చేయాలని అన్నారు. పోడు భూముల పట్టాల పంపిణీ కోసం పాసు పుస్తకాల ముద్రణ ప్రారంభించాలని సూచించారు. జీవో 58 అర్హు లకు భూ క్రమబద్ధీకరణ పత్రాల పంపిణీ ప్రారంభించాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా క లెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ అధికారులకు పలు సూచనలు చేశారు. జీవో 58, 59, 76, 118 సంబంధిత దరఖాస్తులపై తీసుకోవాల్సి న చర్యలపై సూచనలు చేశారు. ఈ వీడియో సమావేశంలో ఆర్డీఓ వీరబ్రహ్మాచారి, డిఎఫ్ఓ శివయ్య, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.ప్రమోద్ కుమార్, డిసిహెచ్ఎస్ డాక్టర్ కె.శ్రీధర్, డిఆర్డిఓ శ్రీధర్ తదితరులున్నారు.

## బండి సంజయ్ రాజకీయాల్లో విష సంస్కృతి పెంచుతున్నాడు

మొదటి పేజీ తరువాయి...

**జగిత్యాల బ్యూరోప్రభాతవార్త :** బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ రాజకీయాలలో విష సంస్కృతిని నింపుతూ నోటికి ఇష్టం వచ్చినట్లు మాట్లాడడం సరికాదని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ మండిపడ్డారు.జగిత్యాల జిల్లా కేంద్రంలోని ధరూర్ క్యాంపులో గల ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో గురువారం విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ బుధవారం కొండగట్టు దేవాలయం పునర్నిర్మాణంలో భాగంగా అభివృద్ధి చేస్తానని మొదట రూ.100 కోట్లు కేటాయించి ప్రపంచంలోనే కొండగట్టు ఆంజనేయ స్వామి దేవాలయం గొప్పగా నిర్మించాలని రూ.500 కోట్ల నుండి రూ.1000 కోట్ల వరకు ఖర్చు పెడతానని తెలపడంతో పాటు 850 ఎకరాలలో గుడి నిర్మాణాలు ఉండాలని తెలిపిన విషయం తెలిసిందే కానీ,బండి సంజయ్ కొండగట్టు అభివృద్ధి కెసిఆర్ బంధువుల భూములు ఉండడం చేతనే దేవాలయాన్ని అభివృద్ధి చేస్తున్నాడని తెలుపడం సిగ్గుచేటని అన్నారు.అనేక సంవత్సరాల నుండి కొండగట్టు దేవాలయం అభివృద్ధి చెందడం లేదని వేలాదిమంది భక్తులు దేవాలయాన్ని దర్శించుకోకుండడంతో పాటు హనుమాన్ జయంతిలో ఘనంగా జరుగుతాయని అందులో భాగంగానే ధర్మపురి యాదాద్రి బాసర తదితర దేవాలయాల వలె కొండగట్టును అభివృద్ధి చేస్తానని సిఎం పేర్కొంటే బండి సంజయ్ మాత్రం ఇష్టం వచ్చినట్లు విమర్శించడం సమంజసం కాదన్నారు.

**బండి సంజయ్‌కు మంత్రి కొప్పుల సవాల్...** నీకు దమ్ము ధైర్యం ఉంటే నీకో సవాలు వేస్తున్నాను కొండగట్టు అభివృద్ధి మీరు చేస్తారా...? మ్యుూలను చేయమంటావా ఏదో ఒకటి చెప్పాలని మంత్రి కొప్పుల ఈశ్వర్ బండి సంజయ్‌కు సవాల్ విసిరారు.కొండగట్టుకు వేలాది మంది భక్తులు వస్తారని అనేక సంవత్సరాల చరిత్ర ఉన్నది కాబట్టే ఈ దేవాలయం అభివృద్ధి చేయాలని సిఎం కెసిఆర్ పేర్కొన్నాడని అన్నారు. బిజెపి పార్టీ దేవుళ్ల పేరు చెప్పుకొని ఓట్లు అడిగి పబ్బం గడుపుతున్నారు తప్ప ఒక్క దేవాలయాన్ని అంటారే తప్ప దాన్ని ఇంతవరకు అభివృద్ధి ఎందుకు చేయలేదని మండిపడ్డారు. జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్,జెడ్పి చైర్మన్ దావ వసంత,డిసిఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి,జిల్లా గ్రంథాలయ చైర్మన్ చంద్రశేఖర్‌గౌడ్,బాదినేని రాజేందర్,మున్సిపల్ ఇంచార్జీ చైర్మన్ గోలి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యతతో కూడిన ఇంధనం ప్రజలకు అందించాలి

మొదటి పేజీ తరువాయి...

సిరిసిల్ల శివారులోని సర్దాపూర్ 17వ బెటాలియన్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన ఇండియన్ పెట్రోల్ బంక్‌ను అడిషనల్ డిజిపి స్వాతిలక్రా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలను నాణ్యమైన ఇంధనం అందించడం కోసమే ఈ బంక్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇండియన్ ఆయిల్, 17వ బెటాలియన్ కో ఆర్డినేషన్‌తో పెట్రోల్ బంక్ నిర్మాణం జరిగిందన్నారు. అనంతరం బెటాలియన్‌లో నిర్మాణం పూర్తయిన బిఓపి దయాస్, రినోవేటెడ్ గెస్ట్‌హౌస్‌లను ప్రారంభించారు. అలాగే నిర్మాణంలో ఉన్న బెల్ ఆఫ్ ఆర్మ్స్, కమాండ్ కంట్రోల్ బిల్డింగ్ పనులను పరిశీలించారు. బెటాలియన్ సిబ్బంది, అధికారులతో సమావేశమై యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కమాండెంట్ సుబ్రమణ్యం, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, అడిషనల్ ఎస్పీ చంద్రయ్య, అసిస్టెంట్ కమాండెంట్ పార్థసారథి, డిఎస్పీ విశ్వప్రసాద్, డివిజనల్ హెడ్ రోషన్ సవాయ్, వరంగల్ డివిజనల్ ఆపీస్ శ్రీనివాసన్, పట్టణ సిఐ అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపితోనే నియోజకవర్గంలో మార్పు సాధ్యం

**- బిజెపి రాష్ట్ర నాయకుడు సునీల్‌రెడ్డి**

మంథని - ప్రభాతవార్త

మంథని నియోజకవర్గం అన్నిరంగాల్లో అభివృద్ధి సాధించి మార్పు రావాలంటే కేవలం భారతీ జనతాపార్టీ ద్వారనే సాధ్యమవుతుందని బిజెపి రాష్ట్ర నాయకుడు చందుపట్ల సునిల్‌రెడ్డి అన్నారు. ప్రజాచైతన్యయాత్రలో భాగంగా 8వ రోజు మంథని నియోజకవర్గంలోని మల్హర్ మండలంలో పాదయాత్రనిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మండలంలోని నాచారం, అన్‌సాన్‌పల్లి, రుద్రారం, శభాష్‌నగర్, ఎడ్లపల్లి, కొండంపేట్, కొయ్యూర్ గ్రామాల్లో ఆయన పాదయాత్ర నిర్వహించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తాడిచెర్లలో ఏర్పాటు చేసిన ఓసి



ప్రాజెక్టులో ఎంతమంది నిరుద్యోగులకు అవకాశం కల్పించారని ఆయన ప్రశ్నించారు. ఓపెన్‌కాస్టు ప్రాజెక్టుల్లో భూములు కోల్పోయిన వారికి న్యాయంగా డబ్బులు చెల్లించలేదన్నారు. వీరికి ఆర్‌అండ్‌ఆర్ పూర్తిస్తాయిలో కల్పించి భూనిర్వాసితులను ఆదుకోవాలన్నారు. పోడుభూముల్లో పట్టాలు ఇస్తామని చెప్పిన కెసిఆర్ ఇంతవరకు వాటి ఊసేలేదన్నారు. పోడు భూముల గురించి ఎంపి సోయం బాపురావు భాదితులతో సభపెడితే ముఖ్య మంత్రికి చలనం వచ్చింద న్నారు. అధికారులతో హడావిడి చేసి మళ్లీ పోడుభూములు పంపిణీ చేస్తామని చెప్పారని ఇది అమలు జరిగేవరకు కెసిఆర్ మాటలు నమ్మ ట్టుట్లు ఉండదన్నారు. ఈ కార్యక్ర మంలో జిల్లా అధ్యక్షుడు కన్నం జగదీశ్వర్, మాజీ ఎమ్మెల్యే చందుపట్ల రాంరెడ్డి, యాత్రప్రముఖ్ వెన్నంపల్లి పాపాన్న, మండల అధ్యక్షుడు మల్క మోహన్‌రావు, నాయకులు బొమ్మన బాపురెడ్డి, పిలమర్రి సంతప్, చిలువేరి సతీష్‌కుమార్, పోతరవేన క్రాంతికుమార్, నాంపల్లి రమేశ్, కోరబోయిన మల్లికార్జున్‌తో పాటు బిజెపి, బిజెవైఎం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## కంటి వెలుగు దేశానికే ఆదర్శం

**- మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ భూంరెడ్డి**

చొప్పదండి ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టి నటువంటి కంటి వెలుగు రెండవ విడత కార్యక్రమంలో భాగంగా చొప్పదండి పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కంటి వెలుగు సరళిని పరిశీలించి కంటి అద్దాలు గుర్రం నీరజ భూంరెడ్డి అందజేశారు. కంటి వెలుగు కేంద్రంలో ప్రజలతో మాట్లాడి ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కేంద్రంలో అన్ని ఔషదాలు అందుబాటులో ఉండే విధంగా చూడాలని వైద్య అధికారిని డా. రమకు తెలిపారు. ముఖ్యమంత్రి కెసిఆర్ చాలా ముందు చూపుతో రాష్ట్రంలో ఏ ఒక్కరూ కూడా కంటి చూపుతో బాధపడకూడదనే ఉద్దేశ్యంతో గ్రామ గ్రామాన కడప కడపన ప్రతి వ్యక్తికి కంటి పరీక్ష చేయించి అవసరమైన వారికి కంటి అద్దాలను అందజేస్తూతప్పనిసరి అయితే ఆపరేషన్లు కూడా ప్రభుత్వ ఖర్చుతో చేయించడం జరుగుతుందని అన్నారు. ఇంత గొప్ప కార్యక్రమం చేపట్టిన ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావుకు ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫార్మసిస్ట్ ఖాన్, మాజీ కో ఆప్షన్ జహీరోద్దీన్, ఆశ వర్కర్లు, అధికారులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ కార్యాలయం త్వరలో ప్రారంభం

చొప్పదండి ప్రభాతవార్త:



వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ చొప్పదండి నియోజక వర్గ ఇంచార్జీ తడగొండ సత్యరాజ్‌వర్మ ఆధ్వర్యంలో నియోజక వర్గ కేంద్రంలోని చొప్పదండి పట్టణంలోని పార్టీ కార్యాలయ ప్రారంభం కోసం పలు చోట్ల ప్రదేశాలను పరిశీలించి అనంతరం పాత్రికేయులతో మాట్లాడుతూ ఈనెల 12న ఉమ్మడివరంగల్ జిల్లా జనగామ నియోజకవర్గంలోని బచ్చన్నపేట మండలంలో జరిగినటువంటి ఉమ్మడి ఖమ్మం, ఉమ్మడి కరీంనగర్ జిల్లల శాసనసభ నియోజక వర్గ ఇంచార్జీ అదినేత్రి షర్మిలారెడ్డి తీసుకున్న అత్యవసర సమావేశంలో నియోజకవర్గంలోని ఆరు మండలాలైన చొప్పదండి, రామడుగు, గంగాధర, మల్యాల, కొడిమ్యాల, బోయినిపల్లి వీటితోపాటు వివిధ విభాగాల అద్యక్షులు ఎంపిక చేసిన వాటిని అదినేత్రి ఆమోదించినందున పాత్రికేయుల సమావేశంలో వారి వారి హోదాలు పూర్తిస్థాయి వివరాలు జరుగుతుందని అన్నారు. ప్రధాన కార్యాలయం తెరవనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ విభాగం అధ్యక్షులు మోదుంపల్లి ప్రశాంత్, బూర్ల చంద్రశేఖర్, గుడిసె చంద్రయ్య, పొన్నం రాములు, ఎలిగేటి మధు, కుమ్మరి మల్లయ్య, ఎలిగేటి మధు, గుడెల్లి మహేష్, తదితరులు ఉన్నారు.

## గుండిలో యువకుడి దారుణ హత్య

రామడుగు ప్రభాతవార్త:



క్షణిక ఆవేశానికి లోనై గొడ్డలితో తోడబుట్టిన అన్ననే తమ్ముడు హత మార్చిన సంఘటన మండలం లోని గుండి గ్రామంలో గురు వారం సంచలనం సృష్టించింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు గుండి గ్రామానికి చెందిన గొల్లె యశోద ఇద్దరు కుమారులతో కలిసి వ్యవసాయం చేసుకుంటుంది. పెద్దకొడుకు గొల్లె వినోద్ (25) నిత్యం తల్లి యశోదతోతమ్ముడు గొల్లె హరీష్ తో కొద్ది రోజులుగా పలు విషయాలపై గొడవ పడుతున్నాడు. దీంతో విసిగి వేజారిన తమ్ముడు గొల్లె హరీష్ గురువారం ఉదయం వినోద్ ఇంట్లో నిద్రిస్తున్న సమయంలో అక్కడే ఉన్న గొడ్డలితో తలపై విచక్షణ రహితంగా నరికి చంపాడు. వెంటనే తాను అన్నను చంపానని తల్లి యశోదకు చెప్పి పారిపోయినట్లు పోలీసులు పేర్కొన్నారు. కాగా సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని ఎస్సై కొంపల్లి అంజయ్య, చొప్పదండి సిఐ గోపతి రవీందర్, కరీంనగర్ రూరల్ ఏసిపి టి కరుణాకర్‌రావు హత్యకు దారి తీసిన విషయాలపై విచారణ చెపట్టారు. శవ పంచనామా అనంతరం వినోద్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడి తల్లి యశోద ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## ఇంటర్ స్టేట్ చాంపియన్‌షిప్ కరాటే పోటీలలో వివేకానందా విద్యార్థుల ప్రతిభ

ప్రభాతవార్త,గంగాధర..



కరీంనగర్‌లోని అంబేద్కర్ స్టేడియంలో నిర్వహించిన ఇంటర్ స్టేట్ చాంపియన్‌షిప్ హవా ఒకినోవా మార్షల్ ఆర్ట్స్ కరాటే పోటీలలో గంగాధర మండల కేంద్రానికి ,చెందిన వివేకానందా విద్యా ర్థులు అత్యంత ప్రతిభ కనబ రిచినట్లు పాఠశాల కరస్పాండెంట్ లక్ష్మారెడ్డి గురువారం తెలిపారు. పతకాలు సాధించడంపై హర్షం వ్యక్తం చేశారు.కరాటే పోటీలలో గోల్డు మెడల్‌ను ఎ.అక్షిత,సిల్వర్‌మెడల్‌ను కె.సరూన్ ప్రజల్, ఎస్.అక్షిత్, డి.అక్షర,పి. నిఖిల్ సాధించగా, బ్రోంజ్ మెడల్‌ను ఎ.అక్షిత శ్రీహాసిని, జి.సృజన, ఎం.అక్షిత,ఎం.సాహితిక,జె.వరూధిని,ఎం.భగీరథ ,ఎం.శ్రీహాసిని,బి.పవన్‌క మార్, పి.హర్షవర్ధన్,కె. అభినయ్‌లు సాధించినట్లు తెలిపారు. ప్రతిభ కనబరిచి పతకాలు సాధించిన విద్యార్థులను డైరెక్టర్ జి అనంతరెడ్డి, ప్రధానోపా ధ్యాయులు నర్సింగరావు. ఉషారాణి,కరాటే మాస్టర్, అద్యాపక బృందం ప్రత్యేకంగా అభినందించారు.

## తాటి చెట్టు పై నుండి జారీపడి గీత కార్మికుడికి గాయాలు

మల్యాల, ప్రభాత వార్త:

మల్యాల మండల కేంద్రంలో గోనేపల్లి కిషన్ అనే గీత కార్మికుడు గురువారం మధ్యాహ్నం తాటి చెట్టుపై నుండి జారి పడి తీవ్రంగా గాయపడ్డాడు. తన దిన చర్య వృత్తిలో భాగంగా తాటిచెట్టు ఎక్కిన క్రమంలో అదుపు తప్పి జారిపడడంతో కిషన్ కు తీవ్ర గాయాల పాలయ్యాడు. ఈ మేరకు మల్యాల మండలం గీత కార్మిక సంఘం అధ్యక్షులు యాగండ్ల సుమన్ గౌడ్ వెంటనే గాయపడ్డ కిషన్‌ను జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఆసుపత్రికి తరలించారు. కాగా ఉపాధి నిమిత్తం చెట్టు పై నుండి జారిపడి ప్రమాదానికి గురైన కిషన్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించి ప్రభుత్వం ఆదుకోవాలని సంఘం అధ్యక్షులు సుమన్ గౌడ్ ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.

## హైటెన్సన్ విద్యుత్ లైన్లకింది మంటలు పెట్టవద్దు

రామగిరి,ఫిబ్రవరి16,ప్రభాతవార్త




మండలంలోని రత్నాపూర్ గ్రామ పరిధిలోని వివిధ ప్రాంతాల్లోంచి వెళ్ళిన రామగుండం 400కెవి విద్యుత్ హైటెన్సన్ లైన్ల కింది మంటలను ప్రజలు పెట్టకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని చీఫ్ మేనేజర్ పవన్ కోరారు. వివరాల్లోకి వెళ్ళితే గురువారం రామగిరి మండలంలోని రత్నాపూర్ గ్రామా పంచాయితీ కార్యయలం ఆవరణలో సర్పంచ్ ప్రతిమతో కలిసి మాట్లాడారు. రత్నాపూర్ గ్రామ పరిధిలోని వివిధ ప్రాంతాల్లోంచి వెళ్ళిన రామగుండం 400కెవి విద్యుత్ హైటెన్సన్ లైన్లకింది కంది, మిరప, జొన్న, తదితర పంటల సాగు అనంతరం వాటిని కాల్చడంలో భాగంగా మంటలను ప్రజలు పెట్టకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. దీని వల్ల రామగుండం 400కెవి విద్యుత్ హైటెన్సన్ లైన్‌కి విద్యుత్ అంతరాయంతో మిగితా ప్రాతాలకు విద్యుత్ సరఫరా కాకుండా అంతరాయం కలుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో కార్యదర్శి రమ్య, రైతులు,నాయకులు తదితరులున్నారు.

## ఐమాక్స్ లైట్లను ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్

జమ్మికుంట, ప్రభాత వార్త:



జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని అబాది జమ్మికుంట శ్రీ మహాదేవ లింగేశ్వర స్వామి దేవాలయం వద్ద హైమాక్స్ లైట్లను మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళ పల్లి రాజేశ్వర్ రావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్లు దయ్యాల శ్రీనివాస్, భోగం సుగుణ, భోగం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా వ్యాప్తంగా సిఎం కెసిఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకోవాలి

**-బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు**

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు పుట్టిన రోజును పురస్కరించుకుని నేడు జగిత్యాల జిల్లా వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో, గ్రామాల్లో జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకోవాలని జిల్లాల్లో వివిధ హోదాలలో ఉనన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసా గర్‌రావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు ఎమ్మెల్యే మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో రోగులకు, సహాయ కార్యక్రమం, హరితహారం, ఇతర వితరణ కార్యక్రమాలు వంటి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించాలని సూచించారు.

# రైతు సంక్షేమానికి కృషి చేస్తున్న మోడి ప్రభుత్వం

**- ఒక ఎకరాకు 12 వేలబారాన్ని కేంద్రం భరించి రైతాంగానికి ఉపశమనం**

**-బిజేపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి వ్యాఖ్యలు**



చొప్పదండి ప్రభాతవార్త: కేంద్రంలోని బిజేపి మోడి ప్రభుత్వం రైతంగ సంక్షేమంఅభివృద్ధి కోసం కట్టుబడి పనిచేస్తుందని పంటలకు అసరమయ్యే వివిధ ఎరువుల కోసం ప్రతి ఎకరాకుదాదాపు 12 వేల రూపాయల బారాన్ని సబ్సిడి రూపంలో అందిస్తుందని రైతులకు భారం తెలియకుండా రైతాంగ శ్రేయస్సు కోసం కేంద్రమే భారం మోస్తుందని రాష్ట్రంలోని కెసిఆర్ ప్రభుత్వానికి రైతుబందు ఒక్కటే సర్వరోగ నివారిణిలా మారిందని అన్నారు. తెలంగాణ రైతు సంక్షేమం అభివృద్ధిని కెసిఆర్ బిఆర్ఎస్ ప్రభుత్వం విస్మరించిందని బిజేపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి విమర్శించారు. గురువారం చొప్పదండి మండలం కాట్నపల్లి బిజేపి శక్తి కేంద్ర స్ట్రీర్ కార్నర్ సమావేశం మండల అధ్యక్షులు మావురం సుదర్శన్‌రెడ్డి ఆద్వర్యంలో అక్కడి శక్తి కేంద్ర అధ్యక్షులు గన్ను నర్సింహారెడ్డి ఆద్వర్యంలో నిర్వహించారు. క్షేత్రస్థాయిలో బూత్ కమిటీలను బలోపేత చేయ దానికి తగిన కార్య చరణతో ముందు కొనసాగాలని పిలుపు నిచ్చారు. ముఖ్యంగా కేంద్రంలోని మోడి ప్రభుత్వం రైతాంగం కోసం తీసుకున్న అభివృద్ధి చర్యలనువిషయలను ప్రతి రైతుకు తెలియజేసేలా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బొడిగే శోభ గాలన్న, బూత్ అద్యక్షులు గుర్రాల రాజేశ్వర్‌రెడ్డి, పెద్దిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి, చీకట్ల సాగర్, గన్ను నరేందర్ రెడ్డి, వేల్పుల వెంకటేష్, చీకటి రాములు, కనకట్ల శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి మండల వెంకటరమణరెడ్డి, మండల ఒబిసి మోర్చా అద్యక్షులు పెద్ది వీరేశం, అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గోన్నారు.

## ప్రభుత్వ విప్ ను కలిసిన వీణవంక ఉప సర్పంచ్, వార్డు సభ్యులు

వీణవంక, ప్రభాత వార్త:



సిఎం కేసీఆర్ వీణవంక మండల కేంద్ర వాసి యువ నేత ప్రభుత్వ విప్ పాడి కౌశిక్ రెడ్డిని వీణవంక ఉప సర్పంచ్ ఒరెం భానుచందర్, వార్డు సభ్యులు తాళ్ళపల్లి మహేష్, రాయిశెట్టి సంపత్, బిక్షపతి, ఒరెం మధు, బాబా, యాసిన్, రెడ్డి రాజుల రవి, సదయ్యతో పాటు తదితరులు ఎమ్మెల్సీ గృహంలో కలిసి ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## ఛలో వర్షకొండ పోస్టర్ల ఆవిష్కరణ

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :



మండలంలోని వర్షకొండ గ్రామంలో ఈనెల 19న బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డా.ఆర్ఎస్.ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో బహుజన చక్రవర్తి రిజర్వేషన్ల పితామహుడు ఛత్రపతి సాహు మహారాజు విగ్రహావిష్కరణ తెలిపే పోస్టర్లను అంబేద్కర్ విగ్రహం ముందు గురువారం మహిళలు ఆవిష్కరించారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ ఈనెల 19న డా.ఆర్ఎస్.ప్రవీణ్‌కుమార్ చేతుల మీదుగా విగ్రహావిష్కరణ అనంతరం సాయంత్రం బహిరంగ సభ ఉంటుందని తెలిపారు. జూలై 26న 1902సం.లో భారతీయ చరిత్రలో సాహు మహారాజ్ ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగులన్నింటిలో వెనుకబడిన వర్గాల వారికి 50శాతం రిజర్వేషను ల్ల కల్పిస్తూ సంచాలనాత్మక ఉత్తర్వులను జారీ చేసిందన్నారు. టీచర్ ట్రైనింగ్ స్కూల్‌లను పెట్టించాడాని బహిరంగ సభకు బిసి ఎస్సి మత మైనార్టీ వర్గాలతో పాటు అగ్రవర్ణాలలో పేద, మధ్య తరగతి ప్రజలు, రైతులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అప్సర బేగం, రుక్సానా బేగం, లక్ష్మి, సల్వాల నాగమణి, బండారి రాజమణి, గొర్రె వనిత, వసంత, మహిళల సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## వేములవాడకు బయల్దేరిన మున్సిపల్ కార్మికులు

మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని మెట్‌పల్లి మున్సిపల్ కమీషనర్ రాజ్‌కుమార్ ఆదేశాల మేరకు మెట్‌పల్లి మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు 15మంది వేములవాడలోని శ్రీరాజరాజేశ్వర ఆలయానికి పారిశుద్ధ్య పనుల నిమిత్తం గురువారం మెట్‌పల్లి నుండి వాహనంలో బయల్దేరి వెళ్ళారు. ఈ కార్యక్రమంలో ముజిబ్, ధర్మేంధర్, నిజాం, పారిశుధ్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో ఆయుష్మాన్ భారత్ ఎందుకు అమలు చేయడం లేదు

మల్యాల, ప్రభాత వార్త:

తెలంగాణలో సిఎం కేసీఆర్ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆయుష్మాన్ పథకం ఎందుకు అమలు చేయడం లేదని బిజెపి చొప్పదండి నియోజకవర్గం పాలక్ డాక్టర్ వెంకట్ ప్రశ్నించారు. గురువారం మల్యాల మండల కేంద్రంలో జరిగిన ప్రజాగోస - బిజెపి భరోసా కార్యక్రమంలో ఆలయ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... పేద, మధ్య తరగతి ప్రజలకు 5 లక్షల వైద్య సదుపాయాలు కల్పించాలన్న సంకల్పంతో ప్రవేశపెట్టిన ఈ పథకం తీసుకువస్తే కేసీఆర్‌కి వచ్చిన నష్టం ఏంటో చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి సుద్దాల దేవయ్య మాట్లాడుతూ..... రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వ కోట్ల రూపాయలు నిధులు ఇస్తున్నప్పటికి ఏమి ఇవ్వడం లేదని బిఆర్ఎస్ నాయకులు చెప్పుకుంటూ తిరగడం సిగ్గుచేటని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఇంచార్జ్ దశరథ్ రెడ్డి, బిజెపి మల్యాల మండల అధ్యక్షులు నేరెళ్ళ శ్రవణ్ కుమార్, మండల ప్రధాన కార్యదర్శి గాజుల మల్లేశం, శక్తి కేంద్ర ఇంచార్జీలు బొబ్బిలి వెంకటస్వామి యాదవ్, రాచర్ల రమేష్, ఎంపిటిసి సంఘని రవి, బూత్ కమిటి అధ్యక్షులు కరబూజ చక్రం గౌడ్, పోరండ్ల మహేష్, ఆగంతపు నరేష్, యాగండ్ల సాయి తేజ, నక్క ఆనందం, బిజెవైఎం మండల అధ్యక్షులు పిల్లి రాజశేఖర్, ఓబిసి మోర్చా అధ్యక్షులు కొక్కెర శ్రీనివాస్ యాదవ్, ఎస్సి మోర్చా అధ్యక్షులు కొత్తూరు సందీప్, భూసారపు మౌనిక, కందుల వినోద్, గవాస్కర్, జనగాం రాములు, గాండ్ల శ్రీనివాస్, నవీన్, గుగ్గిళ్ళ గంగారం, మారుతి, బాల గంగ స్వామి, బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## మెట్లచిట్టాపూర్‌లో ఇథైనల్ ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా మెట్‌పల్లిలో భారీ ర్యాలీ

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



మెట్ల చిట్టాపూర్ గ్రామంలో సర్వే నెంబర్లు 498, 506లలో ఇండస్ట్రియల్ పార్క్, ఇతైనాల్ పార్క్ ఏర్పాటుకి ప్రభుత్వ ప్రయత్నాలకు వ్యతిరేకంగా గ్రామస్థులు మెట్‌పల్లి పట్టణంలో భారీ ర్యాలీ గురువారం చేపట్టారు. గురువారం మధ్యాహ్నం 12గం.లకు మార్కెట్ యార్డు నుంచి ఆర్డీఒ ఆఫీస్ వరకు జరిగిన ర్యాలీలో గ్రామస్థులతో పాటు అఖిల పక్షానికి చెందిన నాయకులు కంతి మోహన్‌రెడ్డి, జగిలి సునీత, సురభి నవీన్‌రావు, కొమొరెడ్డి కరం, పుప్పాల లింబాద్రిలు పాల్గొన్నారు. కంతి మోహన్‌రెడ్డి మాట్లాడుతూ పూర్తిగా వ్యవసాయంపై ఆధారపడ్డ బడుగు, బలహీన వర్గాలకి చెందిన రైతులకు ప్రభుత్వం పట్టాలు ఇచ్చినట్టే ఇచ్చి, నకిలీ ఫ్యాక్టరీల ఏర్పాటు పేరిట తిరిగి లాక్కోవడం దారుణమన్నారు. పట్టదారులకు కనీసం ఎలాంటి నోటీసులు, సమాచారం లేకుండానే వారి భూముల్లోకి అక్రమంగా ప్రవేశించి భూమిని చదును చేస్తూ స్వాధీనం పరుచుకోవడం పేదల పొట్టకొట్టడమేనన్నారు. అనంతరం ఆర్డీఒ వినోద్‌కుమార్‌కి రైతులు, పట్టాదారులతో కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ జెఎసి నాయకులు పులి సంజీవ్, చింతకుంట దేవేంధర్, గొర్రె భీమన్న, రాధారపు హరికృష్ణ, అఖిలపక్షం నాయకులు అల్లూరి మహేంధర్‌రెడ్డి, చెట్లపల్లి సుఖేందర్‌గౌడ్, పసునూరి శ్రీనివాస్, చింతకుంట శంకర్, బొడ్ల రమేష్, ఎలుక కమలాకర్, రైసోద్ద్, కంతి రమేష్, పాల్గొన్నారు.

# కోరుట్ల వార్త

## సాయిబాబా ఆలయానికి విరాళం

చొప్పదండి ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని నూతనంగా నిర్మిస్తున్న సాయిబాబా ప్రధాన ఆలయానికి పట్టణమునకు చెందిన కనకదుర్గ జువెల్లర్స్ తాడూరి రత్నాచారి లక్ష్మి దంపతులు ఆలయ చైర్మెన్ గుర్రం హన్మంతరెడ్డికి 51116 రూపాయలను విరాళంగా అందజేశారు. ఈసందర్భంగా ఆలయ చైర్మెన్ మాట్లాడుతూ సాయిబాబా విగ్రహ ప్రతిష్టాపన మార్చి నెల 9న గురువారం రోజున నిర్ణయించమని తెలిపారు. మార్చి 6,7,8,9 సోమ, మంగళ, బుధ, గురువారం రోజులలో శోభయాత్ర , హోమ యజ్ఞం, చండీయాగం, ప్రతిష్టాపన కార్యక్రమాలు జరుగుతాయని ఆలయన నిర్మాణానికి దాతలు స్వచ్ఛందంగా ముందుకువచ్చి విరాళాలు ఇస్తుండడం అభినందనియమని దాతలను కొనియాడారు. దాతల సహాకారంతో ఆలయ నిర్మాణపనులు శరవేగంగా జరుగుతున్నాయని ట్రస్టు సభ్యులు ఆలయ నిర్మాణ పనులు పర్యవేక్షించి తమవంతుగా మీ తరుపున స్నేహితులుగాని, బందువులుద్వారా గాని ట్రస్టు సభ్యులను చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహక ట్రస్టు సభ్యులు దండె లింగన్న, దూస రాము, గుర్రం ఇంద్రసేనారెడ్డి, తదితరులు పాల్గోన్నారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం

చొప్పదండి ప్రభాతవార్త:



మండల పరిధిలోని మంగళపల్లి గ్రామానికి చెందిన పెద్దెల్లి లచ్చయ్య అనే వ్యక్తి అనారోగ్యంతో ఇటీవల మరణించగా అదే గ్రామానికి చెందిన దళిత నాయకులు బడుగులనరేష్ ఈ విషయాన్ని కంసాల శ్రీనివాస్ కు తెలుపడంతో ఆదార్ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకుడు కార్పోరేటర్ కంసాలశ్రీనివాస్ గ్రామానికి వచ్చి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహయం అందించారు. మృతుడు లచ్చయ్య పేద కుటుంబం కావడంతో ఐదువేల రూపాయల ఆర్థిక సహాయాన్ని మృతుడి కుటుంబ సభ్యులకు అందించి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు దళిత సంఘాల నాయకులు గసికంటి అరుణ్, బాలవద్ది అజయ్, జల్లి కోటేశ్వర్, మారముల్ల సాంబయ్య, సంపతి, అశోక్, దరిపెల్లి క్రాంతి, పెద్దెల్లి పృథ్వి, పెద్దెల్లి ప్రభాకర్, గ్రామస్తులు పాల్గోన్నారు.

## పలు అభివృద్ధి పనులకు భూమిపూజ

కథలాపూర్, ప్రభాతవార్త



మండలంలోని పలు గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు ఎమెమ్మెల్యే చెన్నమనేని రమేష్‌బాబు భూమి పూజ చేశారు. మండలంలోని పోసానిపేట్ గ్రామంలో రూ. 20లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణం, పోతారం గ్రామంలో రూ. 20 లక్షలతో గ్రామ పంచాయితీ నిర్మాణం, అంబారిపేట్ గ్రామంలో రూ. కోటి 30లక్షలతో హెల్త్ సబ్ నెంబర్ నిర్మాణం కొరకు శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటికీ అన్ని గ్రామాల, అన్ని కుల సంఘాల, అన్ని వర్గాల సంక్షేమానికి కేసీఆర్ కృషి చేస్తున్నారన్నారు. అనంతరం రూ. 51లక్షల విలువైన 51మంది లబ్దిదారులకు కళ్యాణలక్ష్మీ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మార్క్‌ఫెడ్ మాజీ చైర్మెన్ లోక బాపురెడ్డి, జడ్పీ చైర్మెన్ దావ వసంత, జడ్పీటీసీ నాగం భూమయ్య, ఎంపీపీ రేవతిగణేష్, మంలాధ్యక్షుడు గడీల గంగాప్రసాద్, మార్కెట్ కమిటీ చైర్మెన్ నాగేశ్వర్‌రావు, వైస్ చైర్మెన్ నాంపెల్లి లింబాద్రి, సర్పంచ్ ఎంజి.రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, టీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త

## మృతుని కుంటుబానికి బియ్యం పంపణీ

*మంథని రూరల్ - ప్రభాతవార్త*



మంథని మండలం బిట్టుపల్లి గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన నాంపల్లి వెంకటేశ్ కుటుంబానికి ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు యూత్‌కాంగ్రెస్ నాయకులు గురువారం బియ్యం పంపిణీ చేశారు. మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎరుకల ప్రవీణ్ ఆధ్వర్యంలో యూత్ కాంగ్రెస్ నాయకులు మృతునికుటుంబ సభ్యులను పరామార్శించి 50కిలోల బియ్యం అందజేశారు. ఈకార్యక్రమంలో జిల్లా యూత్ కాం గ్రెస్ ప్రధానకార్యదర్శి ఆర్ల నాగరాజు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బూడిద శంకర్, దొరగోర్ల శ్రీనివాస్‌యాదవ్, జిల్లా సోషల్‌మీడియా ఇంఛార్జీ ఆరెల్లి కిరణ్‌గౌడ్, గ్రామశాఖ అధ్యక్షుడు పోగుల మహేందర్, వేల్పుల శ్రీనివాస్,గువ్వల రాజమల్లు, పోగుల సాగర్, గొల్లపల్లి శ్రీనివాస్, చల్ల సమ్మయ్య, సంజీవ్, నరేశ్, మాధవరావు, ఆశోక్ తదితరులు పాల్గొన్నారు.

## 18న బుగ్గారంకు ప్రొ.కోదండరాం రాక

### మహాశివరాత్రిన శ్రీ సాంబశివ నాగేశ్వరాలయ దర్శనం

*బుగ్గారం,ప్రభాతవార్త :*



మహాశివరాత్రి జాతర ఉత్సవాలకు ముఖ్య అతిథిగా,తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమాల రథసారథి, తెలంగాణ జనసమితి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ప్రొ.యం. కోదండరాం ఈనెల 18 శనివారం బుగ్గారం రానున్నారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని బుగ్గారం పరిసరాలలోని సాంబుని గుట్ట వద్ద కొలువై ఉన్న సంతానాయుక్త శ్రీ సాంబశివ నాగేశ్వరాలయాన్ని ఆయన దర్శించుకోనున్నారు.అనంతరం మహాశివరాత్రి జాతర ఉత్సవాలలో భాగంగా ప్రముఖ కళాకారులు నక్క రాజు బృందంతో ప్రముఖ కళాకారులు నక్క రాజు బృందంతో నిర్వహిస్తున్న 24 గంటల నిర్విరామ గాన స్వరాభిషేకాన్ని కోదండరాంం తిలకించ నున్నారు. టిజెఎస్ రాష్ట్ర రైతు విభాగం అధ్యక్షులు కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జీ కంతి మోహన్‌రెడ్డి, తెలంగాణ జనసమితి జిల్లా అధ్యక్షులు చుక్క గంగారెడ్డి, ధర్మపురి నియోజకవర్గ ఇంచార్జీ రామగిరి సంతోష్,జగిత్యాల పట్టణ శాఖ అధ్యక్షులు అల్లెంకి శ్రీనివాస్,జిల్లా ప్రధాన కార్యదర్శి ఎలుక కమలాకర్ తదితర నేతలు ప్రొ.కోదండరాం వెంట స్వామివారిని దర్శించుకోనున్నారు.

## డిస్మిస్ చర్యలు ఉపసంహరించుకోవాలని జీయంకి విన్నపం

*రామగిరి,ఫిబ్రవరి16,ప్రభాతవార్త*

మండలంలోని సింగరేణి సంస్థ ఆర్జీ3,ఏపిఏలోని ఏరియాల్లోని మైనింగ్ ఉద్యోగులు గురువారం సాయంత్రం జీయం కార్యలయం ముందు ధర్నా నిర్వహించి మైనింగ్ ఉద్యోగిపై డిస్మిస్ చర్యలు ఉపసంహరించుకోవాలని ఏఎల్‌ప, ఆర్జీ3 జీయంలకి విన్నవించారు. వివరాల్లోకి వేళ్ళితే భూపాలపల్లి ఓసిపి3లో జరిగిన ప్రమాదంకు ముందుగా విచారణ వ్యక్తం చేశారు. అదే విధంగా ఈప్రమాదంకు ఎస్. ప్రకాశ్ మైనింగ్ సూపర్‌వైజర్ (సర్దార్‌ని)ను బాధ్యన్ని చేస్తూ ఉద్యోగిపై డిస్మిస్ చర్యలు తీసుకోవడంను వ్యతిరేకించి ఆర్జీ3 జీయం కార్యయలం ముందు ధర్నా నిర్వహించి డిస్మిస్ చర్యలు ఉపసంహ రించుకోవాలని ఏఎల్‌పి, ఆర్జీ3 జీయంలకి విన్నవించారు. ఈకార్యక్రమంలో నాగేల్లి సాంబయ్య, బత్తుల రమేష్, వెంకటస్వామి, తదితరులున్నారు.

# సెర్ప్ అండ్ స్త్రీనిధి ద్వారా సౌర విధ్యుత్ యూనిట్ల ఏర్పాటు

*జగిత్యాల,ప్రభాతవార్త :*

జగిత్యాల రూరల్ మండలం కల్లెడ గ్రామంలో జిల్లాలోనే మొదటి సారి సెర్ప్ అండ్ స్త్రీనిధి ద్వారా స్వశక్తి సంఘ సభ్యులరాళ్లకు (ఇంటిపైన) సోలార్ ఎనర్జీ ప్లేట్స్ (5 గురు సభ్యులకు సోలార్ యూనిట్లు) ఏర్పాటు చేయడం జరిగింది. శ్రీనిధి, రాష్ట్ర ప్రభుత్వ సంస్థ ట్రెడ్కో సంయుక్తంగా అమలు చేస్తున్న ఈ కార్యక్రమం ద్వారా స్వశక్తి సంఘ సభ్యురాళ్లకు స్వతంగా సౌర విద్యుత్‌ను ఉత్పత్తి చేసుకొని విద్యుత్‌ను గణనీయంగా తగ్గించు కోవడం, పర్యావరణ పరిరక్షణకి తోడ్పాటు ను అందించే ఉద్దేశ్యంతో సౌర విద్యుత్ యూనిట్లను ఏర్పాటు చేయడం జరుగు తుందని,అందులో భాగంగా జిల్లాలోనే మొదటి సారిగా కల్లెడ గ్రామంలో ఐదుగురు సభ్యురాళ్లకు



5 సౌర విద్యుత్తు యూనిట్లను ఏర్పాటు చేశారు. ఇందులో 2కెవికి రూ.142200/- యూనిట్‌కి అయ్యే ఖర్చులో రూ.39200/-సబ్సీడీ ఉంటుందని, ఇందుకుగాను మహిళ సంఘ సభ్యురాళ్లకు ఒక లక్ష రూపాయల స్త్రీనిధిలోను అందిం చడం జరుగు తుంది. అలాగే 3కెవి యూనిట్ ధర రూ.192360/-లో రూ. 57360/- సబ్సిడీ ఇందులో రూ.125000/- స్త్రీనిధి రుణం ఇవ్వడం జరుగు తుంది. రీజినల్ మేనేజర్ ఆనంద్‌రావు,గ్రామ సర్పంచ్ జోగినిపెల్లి మహేశ్వరరావు,ఎంపిటిసి చెపురి పరుశరాం గౌడ్, ప్యాక్స్ చైర్మన్ జోగినిపెల్లి సందీప్‌రావు, ఎపియం వోదెల గంగాధర్,సిసి సిహెచ్ సంతోష్, సిఎస్ మేనేజర్ రాణి,వివోఏలు మిరబాయి, రమ,వివో అధ్యక్షురాలు అంకం హేమ లత, సభ్యురాళ్ల కెల్లెం హేమలత, ఆనంద్‌రావు,అరుణ,రవీంధర్‌రావు,లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ న్యాయవాది రాజిరెడ్డి మృతి

### ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, న్యాయవాదులు, ఉపాధ్యాయుల నివాళి

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

సీనియర్ న్యాయవాది యాళ్ల రాజిరెడ్డి(76) అనారోగ్యంతో గురువారం మృతి చెందారు. జగిత్యాల మండలం లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన రాజిరెడ్డి రైతు కుటుంబంలో పుట్టి లా పట్టా పుచ్చుకొని జగిత్యాలలో లాయర్‌గా ప్రాక్టీస్ చేస్తూ ఇక్కడే స్థిరపడ్డారు.రాజిరెడ్డి తన వద్దకు వచ్చిన కక్షిదారుల పక్షాన పోరాడి ఎన్నో కేసుల్లో న్యాయాన్ని గెలిపించారు.గతంలో రాజిరెడ్డి పబ్లిక్ ప్రాసిక్యూటర్ పనిచేశారు.జగిత్యాల కోర్టులో సుమారు 30 ఏళ్ల పాటు న్యాయవాదిగా కొనసాగిన రాజిరెడ్డి అనారోగ్యం కారణంగా ఇంటికే పరిమితమయ్యారు.రాజకీయాల పట్ల ఆసక్తి కనబర్చిన రాజిరెడ్డి మండల వ్యవస్థ ఏర్పడిన సమయంలోనే 1985లో జగిత్యాల ఎంపిపిగా కాంగ్రెస్ పార్టీనుండి పోటీచేసి పరాజయం చెందారు. మృతుడు రాజిరెడ్డి కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి ఇద్దరు లా బ్యాచ్ మేట్లు కాగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డితో పాటు జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మరణ వార్త తెలియగానే భౌతిక కాయాన్ని సందర్శించి నివాళుల



ర్పించారు. అనంతరం రాజిరెడ్డి అంత్యక్రియల్లో జీవన్‌రెడ్డి పాల్గొన్నారు.రాజిరెడ్డికి బార్య, ఇద్దరు కుమా రులు భరత్ రెడ్డి, అమర్నాథ్‌రెడ్డి, కుమార్తె ఉన్నారు. పెద్ద కుమారుడు వ్యాపారం చేస్తుండగా, చిన్న కుమారుడు ప్రభుత్వ ఉపాధ్యా యుడు కాగా పిఆర్టీయు జగిత్యాల జిల్లా అధ్యక్షులుగా కొనసాగు తున్నారు. మాజీ మున్సిపల్ చైర్మన్లు విజయ లక్ష్మిదేవేంధర్‌రెడ్డి, గిరి నాగభూషణం, కౌన్సిలర్ ముస్కు నారాయణ రెడ్డి, బతికెపల్లి సర్పంచ్ తాటిపర్తి శోభా రాణి, నాయకులు బండ శంకర్, కొప్పెర వెంకట్‌రెడ్డి,చిట్ల అంజన్న, ప్రభాకర్‌రెడ్డిలు నివాళు ర్పించి సంతాపం ప్రకటించారు. జగిత్యాల బార్ అసోసియేషన్ అధ్యక్షులు ముద్దం ప్రభాకర్, సీనియర్ న్యాయవాదులు ముదు గంటి జనార్ధ న్‌రెడ్డి, రాజన్న, డబ్బు లక్ష్మారెడ్డి,పుప్పాల అశోక్, మల్లేషంగౌడ్, బెత్తెపు లక్ష్మణ్,ఎర్ర నర్సయ్య, బూసారపు శ్రీనివాస్‌గౌడ్,చంద్ర శేఖర్ రెడ్డి,శంకర్‌రెడ్డి, జగిత్యాల ఎంఈవో గాయత్రి, ఉపాధ్యాయ సంఘం నేతలు దేవయ్య, ఆనంద రావు, రాజశేఖర్, కొమురయ్య, రాంచంద్రం, జమున, తదితరులు భౌతిక కాయానికి నివాళుల ర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు.

## లాలపల్లి శ్రీ మల్లికార్జునస్వామి దేవాలయంలో మహా శివరాత్రి ఉత్సవాలు

*ఎలిగేడు,ప్రభాతవార్త :*



ఎలిగేడు మండలం లాలపల్లె గ్రామంలోని శ్రీ మల్లికార్జున స్వామి దేవా యలం ఆవరణంలో శనివారం మహా శివరాత్రి పండుగను పురస్క రించుకొని ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్మస్మామని ఆలయ కమిటీ చైర్మన్ గుర్రం మల్లారెడ్డి తెలిపారు. ఉదయం 8 గంటలకు మహా రుద్రాభిషేకం సాయంత్రం 6 గంటలకు ఆకాశ దీపారాధన కార్యక్రమాలను నిర్వహిస్తామని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## కంటి వెలుగు శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

### - ఎలిగేడు సర్పంచి బూర్ల సింధుజ

*ఎలిగేడు,ప్రభాతవార్త :*



తెలంగాణ ప్రభుత్వం కంటి సమస్యలతో బాధపడుతూ వారి కోసం గ్రామాల్లో కంటి వెలుగు శిబిరాలను నిర్వహిస్తుందని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎలిగేడు సర్పంచ్ బూర్ల సింధుజ అన్నారు. గురువారం కంటి వ్యాధిలతో బాధ పడుతున్న వారికోసం ఆర్డర్ చేసిన 24 అద్దాలను అందజేశారు. లాలపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న కంటి శిబిరంలో 135 మంది కంటి పరీక్షలు నిర్వహించి 29 మందికి రీడింగ్ అద్దాలను అందజేసినట్లు ఎలిగేడు వైద్యాధికారి నిస్సికృష్టినా తెలిపారు.ఈ కార్యక్ర మంలో ఎంపీవో అనిల్‌రెడ్డి,క్యాంపు వైద్యాధికారి డాక్టర్ స్వప్న, అఖిలతోపాటు ఏఎన్ఎంలు ఆశాలు పాల్గొన్నారు.

## మృతురాలు కుటుంబానికి బియ్యం వితరణ

*ఎలిగేడు,ప్రభాతవార్త :*




జూలపల్లి మండలం వడ్కాపూర్ గ్రామానికి చెందిన జూ పార్కి నర్సమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో నిరుపేద కుటుంబం కావడంతో సహాచారుల ద్వారా సమాచారం తెలుసుకున్న కేసీఆర్ సేవాదళం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జూలపల్లి జడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్ 50 కిలోల బియ్యం అందించి తన దాతృత్వాన్ని చాటుకున్నాడు. ఈ కార్యక్రమంలో కెసీఆర్ సేవాదళం జిల్లా యువజన ప్రధాన కార్యదర్శి బొద్దుల సాయినాథ్,టిఆర్ఎస్ యూత్ జూలపల్లి మండల అధ్యక్షుడు జెట్టి సతీష్,ఎక్స్ ఎంపిటిసి ఎర్రోళ్ల రాములు,గుమ్మడి స్వామిలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్నాక్స్ పంపిణీ

*కొడిమ్యాల,ప్రభాతవార్త :*



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం తిప్పయ్య పల్లి గ్రామ సర్పంచ్ లత మల్లేషం చేతుల మీదుగా గ్రామంలోని ప్రాథమిక ఉన్నత పాఠశా లలో 10వ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు స్నాక్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మెటుపల్లి వార్త

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పసుపుకు మద్దతు ధర పెంచాలి

**-పసుపుబోర్డు ఏర్పాటులో ఎంపి అర్వింద్ విఫలం**
**-రైతులను నమ్మి మోసం చేసిన ఎంపి**
**-బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లూరి మహేందర్‌రెడ్డి**

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పసుపుకు మద్దతు ధర పెంచి రైతులను అండగా నిలవాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లూరి మహేందర్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో పసుపు కొనుగోలు కేంద్రంను బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు



పరిశీలించి వ్యవసాయ మార్కెట్ కమిటి రమణను పసుపు ధరలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ మేరకు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ పసుపు క్వింటాల్‌కు రూ.4వేల నుండి 5 వేల వరకు మాత్రమే మద్దతు ధర పలకడం వల్ల రైతులు చాలా నష్టపోతున్నారాని పెట్టిన పెట్టుబడి కూడా రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు ఎంపి అర్వింద్‌ని నమ్మి మోసపోయారాని పసుపుకు మద్దతు ధరతో కూడిన పసుపు బోర్డు ఇంతవరకు మంజూరు చేయించలేదని దీంతో రైతులు చాలా బాధతోటి ఆత్మహత్య చేసుకుంటున్నారాని పేర్కొన్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం కూడా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇచ్చిన విధంగా పసుపుక మద్దతు ధర ప్రకటించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. లేనిచో రాబోయే ఎన్నికల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు రైతులు తగిన గుణపాఠం చెబుతారాని ఒదోళన కార్యక్రమాలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అంజిరెడ్డి, కిషన్ సెల్ పట్టణ, మండలాధ్యక్షుడు తిరుపతిరెడ్డి, సంతోష్‌రెడ్డి, జెట్టి లక్ష్మణ్, ఉప్పల గంగాధర్, దబ్బా రాజరెడ్డి, పిడుగు రాజరెడ్డి, బండి ప్రశాంత్, జెడి రవి, తదితరులు పాల్గొన్నారు.

## ధూళికట్టలో గౌడకులస్థుల ఆరాధ్య దైవమైన శ్రీ రేణుక ఎల్లమ్మ

ఎలిగేడు,ప్రభాతవార్త :



ఎలిగేడు మండలంలోని ధూళికట్టలో గౌడకులస్థుల ఆరాధ్య దైవమైన శ్రీ రేణుక - ఎల్లమ్మ పట్నాల ఉత్సవాల్లో భాగంగా గురువారం ఎల్లమ్మతల్లి నాగవెల్లి పట్నంను అత్యంత వైభవంగా నిర్వహించారు. నాగవెల్లి పట్నం పై ఎల్లమ్మతల్లి విగ్రహాన్ని ఉంచి,బోనాలను ఉంచి మొక్కుబడులు చెల్లించుకున్నారు. బైండ్లపూజారులు ఎల్లమ్మ కథను భక్తులకు వినిపించారు. గౌడసంఘం నాయకులు దాదాపు 20 మంది మోకు,ముత్తాదులో తాటి చెట్టును ఎక్కిచేతుల మీదుగా తాటికల్లును తీసుకవచ్చి అమ్మవారికి నైవేద్యంగా సమర్పించారు. గత వారం రోజులుగా నడుస్తున్న పట్నాల ఉత్సవాల గురువారంతో ముగిసాయి. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు భూసారపు నర్సయ్యగౌడ్,ఉపాధ్యక్షుడు పూదరి వెంకటేశంగౌడ్, రంగు కొమురయ్య గౌడ్, కొయ్యెడ నర్సయ్యగౌడ్,భూసారపు రమేష్‌గౌడ్, బాలుసాని భూమయ్యగౌడ్,పడాల నరేష్‌గౌడ్,లస్మయ్య, గౌడ సంఘం నాయకులు,యువకులు,మహిళలు పాల్గొన్నారు.

## జాతీయ సేవా రత్న అవార్డుకు ఎంపికైన జీడి మల్లేష్

**-- మంథని ఎమ్మెల్యే శ్రీధర్ బాబు చేతుల మీదుగా అవార్డు ప్రధానం**

జమ్మికుంట, ప్రభాత వార్త:



జమ్మికుంట పట్టణానికి చెందిన బిజెపి జమ్మికుంట పట్టణ శాఖ అధ్యక్షులు జీడి మల్లేష్ జాతీయ సేవా రత్న అవార్డుకు ఎంపికయ్యారు. కరోనా కష్టకాలంలో ప్రజలకు కనీస అవసరాలు ఇబ్బందికరంగా ఉన్న సమయంలో బిజెపి పట్టణ అధ్యక్షులు జీడి మల్లేష్ ఆధ్వర్యంలో 100 రోజుల పాటు అన్నదానం, కూరగాయాల పంపిణీ చేసిన సేవా కార్యక్రమానికి గాను జాతీయ సేవా రత్న అవార్డుకు ఎంపిక చేశారు. మాజీ మంత్రి, మంథని ఎమ్మెల్యే శ్రీధర్ బాబు చేతుల మీదుగా అవార్డు గ్రహీత జీడి మల్లేష్ అవార్డు అందుకున్నారు. బిజెపి పట్టణ శాఖ అధ్యక్షులు జీడి మల్లేష్ ను ప్రజా ప్రతినిధులు, నాయకులు, అధికారులు, మిత్రులు, శ్రేయాభిలాషులు, అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు.

## పత్తి కృష్ణారెడ్డి జన్మదినం సందర్భంగా మహా అన్నదానం

జమ్మికుంట, ప్రభాత వార్త:

కరీంనగర్ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు పత్తి కృష్ణారెడ్డి జన్మదినం సందర్భంగా జమ్మికుంట పట్టణంలోని శివాలయంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు పత్తి కృష్ణారెడ్డి ఆయురారోగ్యాలతో అష్టఐశ్వర్యాలతో ఎల్లవేళలా సుఖ సంతోషాలతో ఉండాలని, ఆ భగవంతుడు ఎల్లవేళలా తోడుగా ఉండాలని అలాగే జిల్లా స్థాయి నుండి రాష్ట్ర స్థాయి పదవులలో ఎదగాలని కాంగ్రెస్ కుటుంబ సభ్యులు ఆ భగవంతుని ప్రార్థించారు. కాంగ్రెస్ కుటుంబ సభ్యులు జమ్మికుంట టౌన్ మహిళ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు పూదరి రేణుక శివ కుమార్ గౌడ్, చింతల హరీష్ రెడ్డి, కసుమల్ల రామకృష్ణ, చిట్యాల శంకర్, మంద అశోక్ గౌడ్, గంగారం మహేష్, సురేష్ పాల్గొన్నారు.

## కిసాన్ మోర్చా విధాన విభాగం జిల్లా కన్వీనర్‌గా కరుణాకర్‌రెడ్డి నియామకం

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



భారతీయ జనతా పార్టీ జగిత్యాల కిసాన్ మోర్చా నూతన పరిశోధన,విధాన విభాగం జిల్లా కన్వీనర్‌గా వేముల కర్ణాకర్‌రెడ్డిని నియమిస్తూ జిల్లా కిసాన్ మోర్చ అధ్యక్షులు కొడిపెల్లి గోపాల్‌రెడ్డి ఉత్వర్వులు జారీ చేశారు.ఇట్టి నియామకానికి సహకరించిన జాతీయ కార్యవర్గ సభ్యులు గడ్డం వివేక్ వెంకటస్వామిని,నిజామాబాద్ ఎంపి అరవింద్‌కు,జిల్లా అధ్యక్షులు మోరపల్లి సత్యనారాయణరావు,బిజెపి,రైతు ఉద్యమ నాయకుడు పన్నాల తిరుపతిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ కృతం దశరథ్‌రెడ్డి,కిసాన్ మోర్చ జగిత్యాల రూరల్ అధ్యక్షుడు కర్నె నరసింహారెడ్డి,కొట్టల మోహన్‌రెడ్డి,బందేల మల్లన్న,మ్యాకల మల్లేష్,కొల నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## సిఎం కెసిఆర్, ఎమ్మెల్సీ కవితల చిత్రపటానికి పాలాభిషేకం

మల్లాపూర్ - ప్రభాతవార్త :



ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు అంజనేయస్వామి ఆలయాభివృద్ధికి ఇదివరకే విడుదల చేసిన రూ.100కోట్లతో పాటు మరో 500కోట్లు ప్రకటించిన సిఎం కెసిఆర్, నిధుల మంజూరికి కృషి చేసిన ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితల చిత్రపటాలతో కూడిన ఫ్లెక్సీకి మండలంలోని రేగుంట గ్రామంలో హనుమాన్ ఆలయం వద్ద గురువారం హనుమాన్ భక్తులు పాలాభిషేకం చేశారు. ఈ మేరకు హనుమాన్ దీక్ష గురుస్వామి గణవేని మల్లేష్‌యాదవ్ మాట్లాడుతూ సిఎం కెసిఆర్ స్వయంగా కొండగట్టుకు వచ్చి రూ.600కోట్లు ప్రకటించి దేశంలోనే హనుమాన్ జయంతి ఎక్కడ గొప్పగా జరుగుతుందంటే కొండగట్టులో జరుగుతుంది అనే విధంగా ఆలయ పరిసరాలు పునర్నిర్మించడం జగిత్యాల జిల్లా హనుమాన్ భక్తుల, ప్రజల అదృష్టంగడా భావిస్తున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వాలు కొండగట్టు ఆలయాన్ని పట్టించుకున్న పరిస్థితి లేదన్నారు. యాదాద్రి తరహాలో కొండగట్టు అభివృద్ధి చేయడం ఆధ్యాత్మిక వేత్త కెసిఆర్‌కే సాధ్యమని, బిజెపి నాయకులు హిందువులమని చెప్పి హిందువుల ఓట్లు రాబోట్టుకోవడం కోసం మాత్రమే దేవుళ్లను వాడుకుంటున్నారాని కాని కెసిఆర్ అన్ని ఆలయాలను అభివృద్ధి చేసి నిజమైన హిందువుగా నిలిచారాని కొనియాడారు. ఈ కార్యక్రమంలో భక్తులు చిలివేరి రాము, సామ లక్ష్మరెడ్డి, సార్ల జితేందర్‌రెడ్డి, రాయికంటి నర్సయ్య, తీట్ల రాజేష్, బొల్లారపు మధు, కంటే అన్వేష్, ఖాసీం, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో శివరాత్రి కార్యక్రమాలు

జగిత్యాల,ప్రభాతవార్త :

జగిత్యాల అరవిందనగర్‌లో గల శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో మహాశివరాత్రి ఉత్సవాలు జరుగునని ఆలయ కమిటీ సభ్యులు తెలిజేశారు.తేది 2023 ఫిబ్రవరి 17 శుక్రవారం రోజున ఉదయం 11.05 నిమిషాలకు శ్రీ శివపార్వతుల కళ్యాణోత్సవం అనంతరం ఒడి బియ్యం కార్యక్రమం,మధ్యాహ్నం 1.00 గంటలకు అన్నదానం,సాయంత్రం 6.30 నిమిషాలకు కళ్యాణమూర్తుల ఊరేగింపు సేవ కార్యక్రమం నిర్వహించబడునని తెలిపారు..తేది 2023 ఫిబ్రవరి 18న శనివారం మహాశివరాత్రి రోజున ఉదయం 7.00 గంటల నుండి స్వామివారికి అభిషేకం,రాత్రి భక్తుల నిశిపూజ సమయం ఈశ్వరునికి జగదీశ్వరునికి స్వరాభిషేకం కార్యక్రమం నిర్వహించనున్నామని తెలిపారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన గెల్లు శ్రీనివాస్ యాదవ్

జమ్మికుంట, ప్రభాత వార్త:




జమ్మికుంట పట్టణానికి చెందిన షేక్ ఖాజా పాషా కుమారుడు యూసఫ్ వివాహం సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జీ, బిఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్ యాదవ్ వారి స్వగృహంలో నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ తుమ్మేటి సమ్మిరెడ్డి, జమ్మికుంట మున్సిపల్ కౌన్సిలర్ శ్రీపతి నరేష్, బిఆర్ఎస్వీ నాయకులు చిన్నాల శ్రీకాంత్, ఆవుల తిరుపతి, గంధం తిరుపతి, భూపతి రాజు తదితరులు పాల్గొన్నారు.

## కమనీయం, రమణీయం శివపార్వతుల కళ్యాణం

**-- శివపార్వతుల కళ్యాణంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ దంపతులు**

జమ్మికుంట, ప్రభాత వార్త:



జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని అబాది జమ్మికుంట శ్రీ మహాదేవ లింగేశ్వర స్వామి వారి దేవాలయంలో మహా శివరాత్రి పురస్కరించుకుని శివపార్వతుల కళ్యాణం కమనీయం రమణీయంగా కన్నుల పండుగగా నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య శివపార్వతుల కళ్యాణం వైభవంగా కన్నుల పండుగగా నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు రాధిక దంపతులు శివపార్వతుల కళ్యాణంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్లు దయ్యాల శ్రీనివాస్, భోగం సుగుణ, భోగం వెంకటేష్, భక్తులు పాల్గొన్నారు.

# విద్య, వైద్య రంగానికి ప్రభుత్వం పెద్ద పీట

## జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ

*సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :*

విద్యపై పెట్టేది ఖర్చు కాదు భవిష్యత్తుపై పెట్టుబడి ని జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ ఆరుణ అన్నారు.గురువారం గీతనగర్ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు అల్పాహారం అందిచే కార్యక్రమం జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ ప్రారంభించారు.ఈ సందర్భంగా జడ్పీ చైర్‌పర్సన్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వ విద్య రంగానికి పెద్ద పీట వేయడం జరిగిందన్నారు.మన ఊరు మనబడి కార్యక్రమం ద్వారా బడులలో మౌళిక



వసతుల కల్పన నిర్వహించుకోవడం జరుగుతుందని అన్నారు.కార్పోరేటర్ విద్యా వ్యవస్థ దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్య అందించడం జరుగుతుందని అన్నారు.పదవ తరగతి విద్యార్థులకు రాష్ట్ర వ్యాప్తంగా అల్పహారం అందించడం జరుగుతుందని తెలిపారు.దేశానికే తెలంగాణ ప్రభుత్వం అదర్శంగా నిలవడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో



మున్సిపల్ వైస్ చైర్మన్ మంచె శ్రీనివాస్, ఉపాధ్యాయిరాలు భాగ్య రేఖ ఎస్ఎంసి చైర్మన్ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎంపిఎఫ్ చిట్టీలు ఇవ్వకుంటే ఆందోళన తప్పదు ఐఎఫ్‌టియూ

*రామగిరి,ఫిబ్రవరి16,ప్రభాతవార్త*



సింగరేణిలో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు సంబంధించి సీఎంపిఎఫ్ చీట్టిలు ఇవ్వకుంటే, అదే విధంగా లెక్కలు చూపకుంటే యాజమాన్యం చేస్తున్న మొండివైఖరిని నిరసిస్తూ ఐఎఫ్‌టియూ ఆధ్వర్యంలో జీయం కార్యలయాల ముట్టడి, ఆందోళనలు చేయడం జరుగుతుందని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకన్న హెచ్చారించారు. వివరాల్లోకి వేళ్ళితే రామగిరి మండలంలోని సింగరేణి సంస్థ ఆర్జీ3 ఏరియాలో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికులతో గురువారం ఆయన సమావేశమై మాట్లాడారు. గత నాలుగు సంవత్సరాలుగా సింగరేణిలో పని చేస్తున్న కంట్రాక్టు కార్మికులకు సంబంధించి సీఎంపిఎఫ్ చిట్టిలు ఇవ్వకుండా, అదే విధంగా లెక్కలు చూపకుండా యాజమాన్యం చేస్తున్న మొండివైఖరిగా వ్యవహరిస్తోందన్నారు. అయితే ఇటీవలే సీఎం పిఎఫ్ అధికారులు జీయం కార్యలయంలో నిర్వహించిన సమావేశంను దృష్టిలోకి తీసుకున్నామని అన్నారు. ఈసందర్బంగా కాంట్రాక్టు కార్మికులకు సంబంధించి సీఎంపిఎఫ్ చీట్టిలు ఇవ్వాలని, అదే విధంగా లెక్కలు చూపించాలన్నారు. లేకుంటే ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో ఆందోళన తప్పదని ఆయన హెచ్చారించారు. ఈకార్యక్రమంలో మల్లేష్, రమేష్, సురేష్, సదయ్య తదితరులున్నారు.

## శ్రీఉమామహేశ్వర స్వామికళ్యాణ మహోత్సవంకు ఏర్పాట్లు

*రామగిరి,ఫిబ్రవరి16,ప్రభాతవార్త*



రేపు శనివారం మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని మండలం లోని కల్వచర్ల గ్రామంలోని పురాతన శివాలయం శ్రీఉమామహేశ్వర స్వామికళ్యాణ మహోత్సవంను అంగరంగ వైభవంగా నిర్వహించడంకు ఆలయంను గురువారం సాయంత్రం వరకు ముస్తాబు చేశారు నిర్వహుకులు. వివరాల్లోకి వేళ్ళితే నేడు శుక్రవారం ఉదయం నుంచి శ్రీఉమామహేశ్వర స్వామికళ్యాణ మహోత్సవంల్లో భాగంగా వేడుకలు నేటి ఉదయం నుంచి ప్రారంభంమైతవి. ఈ స్వామికళ్యాణ మహోత్సవంలో భాగంగా ఉదయం స్వామి వారి జోడుసేవ, తదితర కార్యక్రమాలు నిర్వహిస్తారు. అదే విధంగా శనివారం మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని ఉదయం స్వామి వారికి అభిషేకంతో అనంతరం మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు స్వామికళ్యాణ మహోత్సవం నిర్వహించడంకు అన్ని ఏర్పాట్లను చేశారు. అనంతరం తదితర కార్యక్రమాలను అంగరంగ వైభవంగా జరుపనున్నారు. ఈసందర్బంగా ఈవేడుకల్లో పాల్గోనే భక్తులకు ఏలాంటి ఇబ్బందుల కలగకుండా అన్ని ఏర్పాట్లను భక్తజనబృదం వారు చేశారు.

# విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు ప్రభుత్వం కృషి

## -ఎంపీపీ చంద్రయ్యగౌడ్

*కోనరావుపేట,ప్రభాతవార్త*

విద్యార్థులు బంగారు భవిష్యత్తు కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందనీ ఎంపీపీ చంద్రయ్యగౌడ్ అన్నారు.గురువారం కోనరావుపేట మండలం ధర్మారం గ్రామంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన పదో తరగతి విద్యార్థులకు ఆల్పహారం కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా చంద్రయ్యగౌడ్ మాట్లాడుతూ గత పాలకుల పాలనలో విద్యార్థులు భవిష్యత్తు అంధకారం అయిందనీ, తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత విద్యారంగం ఎంతో అభివృద్ధి చెందిందనీ



అన్నారు. అదేవిధంగా గురుకులాలు, కేజీ టూ పీజీ వరకు విద్యాలయాల ఏర్పాటుతో పాటు విదేశీ చదువుల కోసం విద్యార్థులకు రుణాలను అందజేయడం లాంటి ఎన్నో అద్భుత పథకాలను సీఎస్ కేసీఆర్ తీసుకవచ్చారని అన్నారు. పదో తరగతి విద్యార్థులకు అర్థఆకలితో చదువుకోవద్దనీ ఉదయం, సాయంత్రం పూట ఆల్పహారం ప్రవేశపెట్టిందన్నారు. అదే విధంగా పదో తరగతిలో మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు రూ. 2 వేల అందజేస్తామన్నారు. కోనరావుపేట, నిజామాబాద్, నిమ్మపల్లి గ్రామాల్లో కూడ ఆల్పహారం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ వంగపల్లి సుమలత, సర్పంచ్ కేతిరెడ్డి అరుణ, ఎంఈవో రఘుపతి, హెచ్ఎంలు స్వప్న, పద్మ, శారద, ఎస్ఎంసీ చైర్మన్‌లు, నాయకులు పొట్లపల్లి గోపాల్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## పల్లెలకు ప్రతిమ సేవలు

### -కొలనూర్‌లో వాటర్ ప్లాంట్ ప్రారంభం

### -డాక్టర్ చెన్నమనేని వికాస్‌రావు

*కోనరావుపేట,ప్రభాతవార్త*

పల్లెలకు ప్రతిమ సేవలను మరింతా చేరువచేయడం, గ్రామాలాభివృద్ధికి తోడ్పాటు అందించడమే ప్రతిమ ఫౌండేషన్ లక్ష్యమని ప్రతిమ హాస్పిటల్ రేడియాలజిస్ట్ డాక్టర్ చెన్నమనేని వికాస్‌రావు అన్నారు. గురువారం కోనరావుపేట మండలం కొలనూర్‌లో ప్రతిమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్‌ను డాక్టర్ వికాస్‌రావు-దీప దంపతులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి పల్లెలకు ప్రతిమ సేవలు ప్రజలు పొందాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామన్నారు. ప్రతిమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇప్పటికే మండలంలోని పలు గ్రామాల్లో ఉచిత వైద్య శిబిరాలు, మరిమడ్ల, కోనరావుపేట గ్రామాలకు ఉచితంగా అంబులెన్స్‌లను అందించామన్నారు. యువత, వృత్తి నైపుణ్యాలను పెంపొందించుకోవాలని, అప్పుడే అన్ని రంగాల్లో రాణిస్తారని అన్నారు.యువత చేతిలోనే దేశ భవిష్యత్తు ఉందన్నారు. మహిళలు సైతం ఆర్థికంగా, రాజకీయంగా ఎదుగాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తుమ్మల యమున, ఎంపీటీసీ ప్రవీన్, బీజేపీ జిల్లా కార్యదర్శి గోపాడి సురేందర్‌రావు, మాజీ జడ్పీటీసీ అన్నపూర్ణ, మాజీ ఎంపీపీ సంకినేని లక్ష్మి, వార్డు సభ్యులు పవన్, లక్ష్మణ్, బీజేపీ నాయకులు తిరుపతి, రవి, దేవరాజులు పాల్గొన్నారు.




## అభయ అంజనేయ స్వామి దేవాలయంలో ధ్వజ స్తంభ ప్రతిష్ట మహోత్సవం

*సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :*



పట్టణంలోని విద్యానగర్ శ్రీ అభయ అంజనేయ స్వామి దేవాలయంలో ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. ఉదయం అలయంలో ప్రత్యేక పూజలు,హోమంలు నిర్వహించారు.ఉష్ట వాహన, బలీ పీఠం కార్యక్రమాలను నిర్వహించారు.ముఖ్య అతిథిలుగా నాస్కాబ్ చైర్మన్ కొండురి రవీందర్,టిఎస్‌టిడిసి చైర్మన్ గూడురి ప్రవిణ్, జడ్పి చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ, మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ, మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య హాజరయ్యారు.అలయ కమటి అధ్వర్యంలో ఘనంగా శాలువతో సత్కరించారు.అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట అగయ్య, పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి,జిల్లా రైతుబందు సమితి అధ్యక్షుడు గడ్డం నర్సయ్య,బోల్లి రాంమోహన్ వివిధ నాయకులు పాల్గొన్నారు.

## పెద్దమ్మ తల్లి బోనాల ఉత్సవాల్లో పుట్ట శైలజా

*రామగిరి,ఫిబ్రవరి16,ప్రభాతవార్త*



మండలంలోని బేగంపేట్ గ్రామంలో బుధవారం జరిగిన పెద్దమ్మ తల్లి బోనాల ఉత్సవాల్లో పుట్ట శైలజా మంథని మునిపాల్ చైర్మెన్ రాత్రి పాల్గోన్ని మొక్కులు చెల్లించు కున్నారు. వివరాల్లోకి వేళ్ళితే రామగిరి మండలంలోని బేగంపేట్ గ్రామంలో బుధవారం పెద్దమ్మ తల్లి బోనాల ఉత్సవాలు అంగరంగా వైభవంగా గ్రామా ప్రజల ఆనందోత్సవాల మధ్య జరిగాయి. కాగా ఈ వేడుకల్లో మంథని మునిపాల్ చైర్మెన్ పుట్ట శైలజా పాల్గోన్ని బోనం ఎత్తుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ఈసందర్బంగా మంథని నియోకవర్గ ప్రజలందరూ చల్లాగా ఉండాలని వేడుకున్నారు. ఈ పెద్దమ్మ తల్లి బోనాల ఉత్సవాల్లో సర్పంచ్ బుర్ర పద్మ, తదితర నాయకులు పాల్గోన్నారు.

## మృతుడి కుటుంబానికి బియ్యం పంపిణీ

*మనాకొండూర్, ప్రభాతవార్త :*



మానకొండూర్ మండల కేంద్రానికి చెందిన నూనె లింగయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. గురువారం బీజేపీ నియోజకవర్గ ఇంచార్జ్ గడ్డం నాగరాజు ఆదేశాలమేరకు మండల బీజేపీ నాయకులు మృతుడి కుటుంబాన్ని పరామర్శించి 50కిలోల బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం మండల అధ్యక్షుడు భాసబోయిన ప్రదీప్‌యాదవ్, దళితమోర్చా మండల ప్రధాన కార్యదర్శి కొండ్ర సురేష్, బూత్ అధ్యక్షుడు పిల్లి స్వామి, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలను కాపాడేది గ్రామ దేవతలే

**- భూ లక్ష్మి - మహా లక్ష్మి అమ్మవార్ల ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలి**

**- కోరపల్లి బొడ్రాయి ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న గెల్లు శ్రీనివాస్ యాదవ్, బల్మూరి వెంకట్**

**జమ్మికుంట, ప్రభాత వార్త:** గ్రామాలను రక్షించేది గ్రామ దేవతలే అని అలాంటి గ్రామ దేవతలను భక్తిశ్రద్ధలతో ప్రతిష్ట చేయడం చాలా గొప్ప విషయమని టిఆర్ఎస్, కాంగ్రెస్ హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జీలు గెల్లు శ్రీనివాస్ యాదవ్, బల్మూరి వెంకట్ అన్నారు. గురువారం జమ్మికుంట మండలంలోని కోరపల్లి గ్రామంలో ప్రతిష్టించిన భూ లక్ష్మి - మహా లక్ష్మి సమేత బొడ్రాయి ప్రతిష్ట కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా పాల్గొన్న టిఆర్ఎస్, కాంగ్రెస్ నేతలు గెల్లు శ్రీనివాస్ యాదవ్, బల్మూరి వెంకట్ లు ముఖ్య అతిధులుగా హాజరైన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ..... ఎంతో భక్తిశ్రద్ధలతో కోరపల్లి గ్రామస్థులు, గ్రామస్థుల దాతల సహాయ సహకారంతో భూ లక్ష్మి - మహా లక్ష్మి సమేత బొడ్రాయి ప్రతిష్ట కార్యక్రమాన్ని భారీ ఏర్పాట్లు మధ్య గ్రామస్థులంతా ఐకమత్యంతో నిర్వహించుకోవడం చాలా సంతోషంగా ఉందని వారిద్ధరూ అన్నారు. ఈ కార్యక్రమానికి వేర్వేరుగా హాజరైనా నేతలు మాట్లాడుతూ.... గ్రామాలను కాపాడేది గ్రామ దేవతలే అని అలాంటి గ్రామ దేవతలను భక్తిశ్రద్ధలతో ప్రతిష్టించుకోవడం అభినందించదగ్గ విషయమని వారన్నారు. గ్రామ దేవతల ఆశీస్సులు కోరపల్లి గ్రామంపై ఎప్పుడు ఉండాలని గ్రామంలో పాడి పంటలు సమృద్ధిగా పండి గ్రామస్థులంతా ఆరోగ్యంతో అష్ట ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా ఆ దేవత మూర్తులను ప్రార్థించినట్లు వారు ఈ సందర్భంగా తెలిపారు. పార్టీలకు అతీతంగా గ్రామస్థులంతా ఏకతాటిపై నిలబడి వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు గ్రామస్థులను అభినందిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బొడ్రాయి ప్రతిష్ట కమిటి సభ్యులతో పాటు గ్రామ పెద్దలు, గ్రామస్థులు, నాయకుల వెంట పలువురు టిఆర్ఎస్, కాంగ్రెస్ నేతలు తదితరులు పాల్గొన్నారు.







# నంది అవార్డుకు ఎంపికైన ప్రముఖ చిత్రకారుడు ప్రభాకరుడు

**- మాజీ మంత్రి శ్రీధర్ బాబు చేతుల మీదుగా నంది అవార్డును అందుకున్న అంబాల ప్రభు**

**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:** కరీంనగర్ ప్రెస్ భవన్‌లో అంజలి మీడియా అండ్ అంజలి ఓటిటి ఆధ్వర్యంలో నిర్వహించిన అవార్డుల ప్రధానంలో వివిధ రంగాలలో అత్యంత ప్రతిభ కనబరిచి నైపుణ్యం కలిగినటువంటి కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామానికి చెందిన అంబాల ప్రభాకర్ (ప్రభు) కు బుధవారం మాజీ మంత్రి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, అంజలి మీడియా, అంజలి ఓటిటి వ్యవస్థాపక అధ్యక్షులు కామిశెట్టి రాజు చేతుల మీదుగా నంది అవార్డు ను అందజేసి అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. ఈ అవార్డు అందుకోవడం చాలా సంతోషంగా ఉందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా అంజలి మీడియా, అంజలి ఓటిటి కామిశెట్టి రాజు మాట్లాడుతూ.... అంబాల ప్రభాకర్ సమాజంలో కష్టాల్లో, కన్నీళ్ళతో, ఆకలితో అలమటిస్తున్న వందలాది మందికి సహాయ సహకారాలు అందజేస్తూ నిరుపేద బిడ్డలను వేలాది మందిని తెలంగాణ గురుకులలాలో చేర్పించడానికి అహర్నిశలు కష్టపడుతున్నారని, విద్యార్థిని, విద్యార్థులు సత్‌ప్రవర్తన కలిగి ఉంటూ సమాజంలో తల ఎత్తుకుని గౌరవంగా బ్రతకాలంటే చదువు ఒక్కటే మార్గం అని, ఆ చదవును విద్యార్థులు నిర్లక్ష్యం చేయకుండా భవిష్యత్ కి బంగారు బాటలు వేస్తున్నారని, గురుకులాల్లో అవగాహన కార్యక్రమాలు వేలాదిగా చేశాడని అన్నారు. డప్పు వాయిద్యంలో వందలాది కార్యక్రమాలు చేస్తూ అందరి మన్ననలు పొందుతూ ప్రజలలో సామాజిక చైతన్యం ఆయన ఆట, పాట, మాటలతో అనేక కార్యక్రమాలు చేశాడని, 56 కళలలో అన్ని రంగాలలో ముందుంటూ నేటికి యువతకు దీటుగా ఆటలు, పాటలు, ఆయన గీస్తున్న అద్భుతమైన చిత్రాలు వేస్తూ ఆదర్శనంగా నిలుస్తున్నారని, గల్లీలో ఉన్న డప్పు వాయిదాన్ని 1200 మంది డప్పు కళాకారులను ఒకే వేదికకు తెచ్చి ప్రపంచ గిన్నిస్ బుక్ రికార్డ్‌ను సృష్టించారని, ప్రభాకర్ గురించి ఎన్ని చెప్పిన తక్కువనేనని మా అంజలి సంస్థ ద్వారా నంది అవార్డు ఇవ్వడం సంతోషంగా ఉందని అన్నారు. ఇలాంటి గొప్ప గొప్ప నైపుణ్యం కలిగిన వారిని గురించి సమాజానికి పరిచయం చేయడమే మా సంస్థ కర్తవ్యం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో డియుడబ్ల్యూజె (ఐజెయు) కరీంనగర్ జిల్లా అధ్యక్షులు కరుణాకర్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, అంజలి సంస్థ సభ్యులు రఘువీర్, శంకర్, కుమార్, గంగా భవానీ తదితరులు పాల్గొన్నారు.



# మోసపూరిత టిబిజికెఎస్ సంఘాన్ని కార్మికులు నిలదీయండి

**- ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ బి.జనక్ ప్రసాద్**

**గోదావరిఖని, ప్రభాతవార్త:** అనేక వాగ్ధానాలు చేసి నెరవేర్చని మోసపూరిత సింగరేణి గుర్తింపు సంఘం టిబిజికెఎస్‌ను కార్మికులు నిలదీయాలని ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ బి.జనక్ ప్రసాద్ చెప్పారు. గురువారం సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని జిడికె 11వ గనిపై జరిగిన గేట్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కుట్ర పూరితంగా లాభాలలో నడిచే సింగరేణి సంస్థను ప్రైవేట్ పరం చేస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వానికి ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్న సింగరేణిని ప్రైవేటీకరణ చేయబోమని అసెంబ్లీలో తీర్మాణం చేయాలని, కొత్త బొగ్గు గనులు తెస్తా అని మోస పూరిత వాగ్ధానాలు చేసిన కెసిఆర్ కొత్తవి తెరవ పోగా ఉన్న వాటిని ప్రైవేట్ వ్యక్తులకు అమ్ముతున్నారని అన్నారు. భూపాలపల్లిలో 46 మంది కార్మికులను నిర్ధాక్షణ్యంగా డిస్మిస్ చేస్తే గుర్తింపు సంఘం ఇంత వరకు దాని గురించి ఒక మాట కూడా మాట్లాడటలేదని అన్నారు. సింగరేణిలో రాజకీయ జోక ం పెరిగిపోతుందని, దాన్ని అరికట్టాలని అన్నారు. తలాపున గోదావరి ఉన్న కార్మిక కుటుంబాలకు కనీసం మంచినీరు అందించలేని దుర్భర పరిస్థితి ఉందని, సింగరేణి సంస్థకు అనుబంధంగా సిమెంట్ ఫ్యాక్టరీ పెట్టాలని, దాని వల్ల ఇక్కడ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించవచ్చని అన్నారు. పారిశ్రామిక ప్రాంతంలో ఫ్లైఓవర్ లేక పదుల సంఖ్యలో కార్మికులు రోడ్డు ప్రమాదంలో మరణిస్తున్నారని అన్నారు. గుర్తింపు సంఘం నాయకులు కేవలం పైరవీలకే పరిమితం అయ్యారని అన్నారు. కార్మికుల కోసం నిత్యం వెన్నంటే ఉండే ఏకైక సంఘం ఐఎన్‌టియుసి అని అన్నారు. గని ఫిట్ కార్యదర్శి సంపత్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్‌లు నర్సింహ రెడ్డి, ధర్మపురి, గుమ్మడి కుమారస్వామి, సెంట్రల్ జాయింట్‌సెక్రటరీ లక్ష్మిపతి గౌడ్, క్యాంపెనింగ్ ఇన్‌ఛార్జి వికాస్ కుమార్, ఆర్జీ 1 కో ఆర్డినేటర్ సదానందం, ఆర్జీ 3 వైస్ ప్రెసిడెంట్ రవీందర్, ఆర్జీ 2 కో ఆర్డినేటర్ మార్కండేయ, నాయకులు పాల్గొన్నారు.



# సిఎం కేసీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని కన్నుల పండుగగా శ్రీనివాసుని కల్యాణ మహోత్సవం

**- ఘనంగా సామూహిక వివాహ వేడుకలు**

**- సిఎం కెసిఆర్‌కు దేశానికి సేవలందించే అవకాశం కల్పించాలి**

**- రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్**






**గోదావరిఖని, ప్రభాతవార్త:** సిఎం కేసీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని గోదావరిఖని కోదండ రామాయలం విజయమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ శ్రీ శ్రీనివాసుని కల్యాణాన్ని జరిపించారు. సిఎం కెసిఆర్ ఆయురారోగ్యాలతో జీవించాలని, మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షిస్తూ గురువారం వేద పండితుల మంత్రోచ్చరణల నడుమ శ్రీనివాసునికి కల్యాణం చేయించారు. ముందుగా ఆయన స్వామివారి కల్యాణానికై పట్టు వస్త్రాలు, తలంబ్రాలు సమర్పించారు. వేద మండితుల మంత్రోచ్ఛరణలు, డప్పు చప్పుల్లు నడుమ స్వామివారికి కల్యాణం నిర్వహించారు. అదే స్వామివారి సన్నిధానంలో ఆరుగురు పేద జంటలకు విజయమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సామూహిక వివాహం జరిపించారు. విజయమ్మ ఫౌండేషన్ ద్వారా ఆ పేద జంటలకు పెళ్లి బట్టలు, పుస్తె మట్టెలు, వివాహ సామాగ్రిని అందించారు. కాగా ఈ వేడుకల్లో రామగుండం పోలీస్ కమీషనర్ రెమా రాజేశ్వరీ పాల్గొని ముందుగా స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ మాట్లాడుతూ తెలంగాణ అభివృద్ధి పథంలో సిఎం కెసిఆర్ పరుగులు పెట్టిస్తున్నారని అన్నారు. దేశానికే ఆదర్శంగా తెలంగాణను నిలుపుతున్న సిఎం కెసిఆర్‌కు దేశానికి సేవలందించే అవకాశాన్ని ఆ భగవంతుడు ప్రసాదించాలని ఈ సందర్భంగా ఆయన వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, నాయకురాలు మూల విజయారెడ్డి, డిప్యూటీ మేయర్ నడిపల్లి అభిషేక్ రావు, జడ్పిటిసి ఆముల నారాయణ, మాజీ మేయర్ కొంకటి లక్ష్మినారాయణ, కార్పొరేటర్లు అడ్డాల స్వరూప రామస్వామి, దొంత శ్రీనివాస్, పెంట రాజేష్, సాగంటి శంకర్, ఇంజపురి పులేందర్, దాతు శ్రీనివాస్, అడ్డాల గట్టయ్య, కల్వచర్ల క్రిష్ణవేణి భూమయ్య, బాదె అంజలి, పాముకుంట్ల భాస్కర్, కవిత సరోజిని, నాయకులు పాల్గొన్నారు.

# బొడ్రాయి ప్రతిష్టాపనకు హాజరై ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే ఈటల రాజేందర్



**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:** జమ్మికుంట మండలంలోని కోరపల్లి గ్రామంలో భూ లక్ష్మి - మహాలక్ష్మి సమేత బొడ్రాయి ప్రతిష్ట కార్యక్రమానికి హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ ప్రత్యేక పూజలు చేసి అమ్మవార్ల ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే ఈటల రాజేందర్ మాట్లాడుతూ.... గ్రామాల సంక్షేమానికి అభివృద్ధికి గ్రామ దేవతల ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని అలాగే కోరపల్లి గ్రామస్థులు ఏకతాటిపై నిలబడి భక్తులు దాతల సహకారంతో భూ లక్ష్మి మహా లక్ష్మి సమేత బొడ్రాయి ప్రతిష్టాపతన కార్యక్రమాన్ని వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య ఘనంగా నిర్వహించుకోవడం శుభప్రదమని అన్నారు. ఆ అమ్మవార్ల దీనెనలతో గ్రామంలో పాడిపంటలు సమృద్ధిగా పండి ప్రజలందరూ కూడా సుఖ సంతోషాలతో ఉండాలని ఆ అమ్మవారిని కోరుకున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం ఆలయ అర్చకులు ఎమ్మెల్యే ఈటల కు అమ్మవార్ల తీర్ధ ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు పలువురు బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలు పరిష్కారం కావడం లేదు

**- బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి కళ్యెం వాసుదేవ రెడ్డి**




**తిమ్మాపూర్, ప్రభాత వార్త:** గ్రామాల్లోని ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ రకాల సమస్యలు పరిష్కారం కావడం లేదని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి కళ్యెం వాసుదేవ రెడ్డి ఆరోపించారు. ప్రజల సమస్యలపై బిజెపి చేస్తున్నటువంటి పోరాటాలను ప్రజల్లోకి తీసుకెళ్ళే కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న ప్రజా గోస - బిజెపి భరోసా కార్యక్రమం ద్వారా స్ట్రీట్ కార్నర్ సమావేశాలను నిర్వహిస్తున్నది. ఈ క్రమంలో గురువారం మండలంలోని నుస్తులాపూర్, కొత్తపల్లి గ్రామాల్లోని శక్తి కేంద్రాల్లో మండల శాఖ ఆధ్వర్యంలో కార్నర్ మీటింగ్ లను జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... ధరణి పోర్టల్ వల్ల వస్తున్న సమస్యలను ప్రభుత్వం పరిష్కరించటం లేదని అన్నారు. నియంతృత్వ ధోరణితో వ్యవహరిస్తూ బిఆర్ఎస్ పార్టీ చేస్తున్న అరాచకాలను ఎండగట్టాలని అన్నారు. లిక్కర్ వ్యాపారం ద్వారా ఎమ్మెల్సీ కవిత చేస్తున్న స్కామ్ వల్ల మహిళా లోకానికి తీరని అవమానమని విమర్శించారు. గ్రామాల్లోని పేద, మధ్య తరగతి ప్రజల కోసం కేంద్రంలోని ప్రధాని మోడీ ప్రభుత్వం ఎన్నో రకాల సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని వాటన్నింటిని బూత్‌ల వారీగా వివరించాలని కోరారు. గ్రామ గ్రామాన సంస్థాగతంగా పార్టీని బలోపేతం చేసి ప్రజా ప్రతినిధిగా ఎదగాలని కార్యకర్తలకు సూచించారు. ప్రజల సంక్షేమం కోసం బిజెపి పనిచేస్తుందని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో బిజెపి అధికారంలోకి రాబోతుందని, కార్యకర్తలు ఉత్సాహంతో పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు, మండల ఇంచార్జీ సాయిని మల్లేశం, బిజెపి మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి, శక్తి కేంద్ర ఇంచార్జీలు తాళ్ళపల్లి రాజు గౌడ్, బండి సాగర్, జిల్లా కార్యవర్గ సభ్యులు తమ్మిశెట్టి మల్లయ్య, బూట్ల శ్రీనివాస్, మావురపు సంపత్, ఓబిసి మోర్చా జిల్లా కార్యదర్శి ఎర్రోజు లక్ష్మణ్, బిజెవైఎం అధ్యక్షులు గడ్డం అరుణ్, ఓబిసి మోర్చా అధ్యక్షులు దుర్సెట్టి రమేష్, ఆయా గ్రామాలకు చెందిన బూత్ కమిటి అధ్యక్షులు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య లో జిల్లా స్థాయి నైబర్ హుడ్ యూత్ పార్లమెంట్






**తిమ్మాపూర్, ప్రభాత వార్త:** తిమ్మాపూర్ మండలం మహాత్మనగర్ పంచాయతీ పరిధిలోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో నెహ్రూ యువ కేంద్రీయ సంఘటన కరీంనగర్, ఎన్ఎస్ఎస్ సహకారంతో నైబర్ హుడ్ యూత్ పార్లమెంట్ అనే అంశంపై జిల్లా స్థాయి కార్యక్రమం గురువారం నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన విద్యార్థులకు అవగాహన కల్పించారు. మొదటగా నెహ్రూ యువ కేంద్రీయ ప్రోగ్రాం కో ఆర్డినేటర్ ముద్దసాని రమేష్ రెడ్డి మాట్లాడుతూ.... జిల్లా స్థాయి నైబర్ హుడ్ యూత్ పార్లమెంట్‌కి సంబంధించిన అంశాలను క్లుప్తంగా వివరించేందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఇండియాలో జరిగే జీ - 20 సమ్మిట్ ప్రాధన్యతను వివరించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ జి. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.... ప్రపంచంలో వస్తున్నటువంటి సాంకేతిక మార్పుల గురించి అడ్వాన్స్ టెక్నాలజీ కి సంబంధించిన ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్, మెషీన్ లర్నింగ్, డేటా సైన్స్ మొదలగు నూతన విజ్ఞానం పట్ల విద్యార్థులు సమగ్ర విజ్ఞానం కలిగి ఉండాలని విద్యార్థులను కోరారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎస్‌సి కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నాగార్జున ఇండియా జీ - 20 ప్రెసిడెన్సీ, భారతదేశం సింధు నాగరికత కాలంలోనే భూగర్భ డ్రైనేజీ నలంద, నాగర్జున యూనివర్సిటీలు ఉండేవని, వాటిని ఆధారం చేసుకుని నేటి కాలంలో ఉన్న ప్రభుత్వం వారు ఇంకా మెరుగైనటువంటి అభివృద్ధి సాధిస్తుందని భారతదేశం యొక్క గొప్పతనాన్ని తెలిపారు. సైకాలజిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఎంఏ. కరీం మాట్లాడుతూ.... మనస్సుకు సంబంధించిన కొన్ని చిట్కాలను, విద్యార్థులు చిన్న చిన్న సంఘటన పట్ల ఆత్మహత్యలకు పాల్పడవద్దని తెలిపారు. న్యాయవాది, డాక్టర్ జి. కొమురయ్య వాతావరణ మార్పు, విపత్తు ప్రమాదాల తగ్గింపుల గురించి వివరించారు. అసిస్టెంట్ ప్రొఫెసర్, నేషనల్ యూత్ అవార్డు గ్రహీత ఎండి. ఆజాం ప్రపంచ శాంతిని నెలకొల్పడంలో సయోధ్య, యుద్ధం నివారణ ప్రజాస్వామ్య పాలనలో భవిష్యత్తులో యువత యొక్క భాగస్వామ్యం గురించి సవిరంగా తెలిపారు. ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పాటలు పాడుతూ ఎన్ఎస్ఎస్‌పై ఆసక్తిని కల్పించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ మధు, డాక్టర్ డి. సతీష్ కుమార్, ఈ ప్రోగ్రాం విచ్చేసిన అతిథులందరికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 200 మంది విద్యార్థులు, అధ్యాపకులు, పాలనాధికారి పారుపెల్ల రామారావు, మీడియా ఇంచార్జీ గొంటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రజలు మాయ మాటల కేసీఆర్‌కు తగిన బుద్ధి చెప్పాలి

**- కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్**

**- 32, 44వ డివిజన్లలో హాత్ సే హాత్ జోడో యాత్ర**



**గోదావరిఖని, ప్రభాతవార్త** ఎన్నికల సమయంలో ఎన్నో హామీలను ఇచ్చి మోసం చేసిన మాయ మాటల కెసిఆర్‌కు తెలంగాణ ప్రజలు ఈసారి తగిన బుద్ధి చెప్పాలని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ చెప్పారు. హాత్ సే హాత్ జోడో యాత్ర కార్పొరేటర్ ఎండి.ముస్తాఫా ఆధ్వర్యంలో గురువారం 32, 44వ డివిజన్‌లలో జరిగింది. కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ ఇంటింటికి తిరుగుతూ ప్రజల నుంచి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే కాంగ్రెస్ ప్రభుత్వంలో స్థలం ఉన్న ప్రతీ పేదవాడికి ఇళ్లు కట్టుకోవడానికి 5లక్షల రూపాయలు సహాయం అందిస్తామని, వరంగల్ డిక్లరేషన్ ప్రకారం ప్రతీ రైతుకు రూ.2లక్షల రుణ మాఫీ చేస్తామని, కౌలు రైతులకు, రైతు కూలీలకు, భూమి లేని వారికి రూ.15వేల సాయం అందిస్తామని, పేదలకు వైద్యం అందించేందుకు 2లక్షలు ఉన్న ఆరోగ్య శ్రీ మార్జిన్‌ను 5లక్షలకు పెంచుతామని, పేదల కోసం రూ.500లకే సిలిండర్ అందిస్తామని, పోడు భూములకు పట్టాలు ఇచ్చే బాధ్యత కాంగ్రెస్ తీసుకుంటుందని తెలిపారు. గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలు చేయడంలో కెసిఆర్ ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యిందని ఆరోపించారు. ప్రతీ పేద కుటుంబానికి డబుల్ బెడ్ రూం, దళితులకు మూడు ఎకరాల భూమి, ఇంటికో ఉద్యోగం, ఫీజు రియంబర్స్‌మెంట్, ఇంటికో ఉద్యోగం ఇలా అనేక హామీలు ఇచ్చి గెలిచి గద్దెనెక్కినాక హామీలు తుంగలో తొక్కి ప్రజలను మోసం చేస్తున్నారని అన్నారు. ఉద్యోగాలు లేక నిరుద్యోగ యువకులు ఆత్మహత్య చేసుకుంటున్నారని వారు అన్నారు. ప్రతీ పేద కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు కాల్వ లింగస్వామి, మాదరబోయిన రవి కుమార్, నగర కాంగ్రెస్ అధ్యక్షులు బొంతల రాజేష్, కార్పొరేటర్ మహంకాళి స్వామి, సీనియర్ నాయకులు బొంతల లచ్చన్న, నాయిని ఓదెలు, పిసిసి సెక్రటరీ పెద్దెల్లి ప్రకాష్, మాజీ కార్పొరేటర్ చుక్కల శ్రీనివాస్, పూసాల శ్రీనివాస్, పెండ్యాల మహేష్, గట్ల రమేష్, తాళ్లపల్లి యుగేంధర్, పంజా శ్రీనివాస్, నజీమోద్దీన్, తిప్పారపు శ్రీనివాస్, పీక అరుణ్, రాపెల్లి కార్తీక్, మిడిదొడ్డి ప్రవీణ్, మెంటం ఉదయ్ రాజ్, మారుపాక శంకర్, రత్న కొమురయ్య, దూళికట్ట సతీష్, కౌటం సతీష్, సిరిశెట్టి సతీష్, ఆసిఫ్ పాషా, యాధ వెంకట రమణ, కల్వల రంజిత్, దాసరి విజయ్, కిరణ్, కొత్తపల్లి రాజు, కొక్కిరాల శ్రీనివాస్ రావు, గాదం శాంతి తదితరులున్నారు.

# తొలిపొద్దు పల్లెబాట పట్టిన ఎమ్మెల్యే రసమయి



**తిమ్మాపూర్, ప్రభాత వార్త:** తొలిపొద్దు కార్యక్రమం ద్వారా తన నియోజకవర్గ ప్రజలను తరచూ కలుస్తున్న రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్మన్, మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ గురువారం తిమ్మాపూర్ మండలంలో పల్లెబాట పట్టారు. మండలంలోని అల్గునూర్, మహాత్మనగర్, తిమ్మాపూర్, రామకృష్ణ కాలనీ, ఇందిరానగర్, నుస్తులాపూర్, మక్తపల్లి, నల్లగొండ, పొలంపల్లి, మల్లాపూర్, మన్నెంపల్లి, పోరండ్ల గ్రామాలలో పర్యటించారు. ఆయా గ్రామాల్లో పాదయాత్ర చేస్తూ గ్రామస్థులను పలకరించారు. వృద్ధులతో అప్యాయంగా మాట్లాడుతూ రైతుల సమస్యలను తెలుసుకున్నారు. రోడ్లు, కాలువలు, పారిశుద్ధ్య నిర్వహణ తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల ప్రజలు కూడా రసమయికి సాదర స్వాగతం పలికారు. ఎమ్మెల్యే ఆయా గ్రామాల్లో లబ్ధిదారుల ఇళ్ళకు నేరుగా వెళ్లి కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేశారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటానని, ఏ సమస్యఉన్నా తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, ప్రజా సమసప్యలు పరిష్కరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కనుకయ్య, సర్పంచులు మీసాల అంజయ్య, కాటిక వినోద, రెడ్డి త్రివేణి, తిరుపతి రెడ్డి, మేడి అంజయ్య, ఉప సర్పంచ్ పొన్నం అనిల్ గౌడ్, నాయకులు మాతంగి లక్ష్మణ్, కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక ట్రాక్టర్లకు జారిమాన

**రామగిరి,ఫిబ్రవరి16,ప్రభాతవార్త:** మండలంలోని వివిధ గ్రామాల్లోకి వివిధ ప్రాంతాల్లోంచి అక్రమ ఇసుక దందా పదుల సంఖ్యాల ట్రాక్టర్ల కొద్ది కొనసాగుతుందని దీనిపై గత మంగళ వారం "వార్త దినపత్రిక"లో ప్రచురించిన కథనంకు ఎఫెక్టు పడిందని, దానికి నిదర్శనంగా మంగళవారం ఉదయం అక్రమంగా ఇసుక తరలించకుండా కాపాడటంకు నియమించిన ప్రత్యేక (స్కాడ్) సిబ్బంది ఐదు ట్రాక్టర్లో అనుమతులు లేకుండా తరలిస్తున్న ట్రాక్టర్లును పట్టుకున్నారని మరుసటి రోజు "వార్త దినపత్రిక"లో ప్రచురించింది. అంతేకాకుండా మరీ వీటికి ఎంతఫైన్ వేస్తారో.? చూడాలి అని ప్రజల్లోంచి వెలువడిన ప్రశ్నకు జవాబు వచ్చింది. పట్టుకున్న అనుమతులు లేని ఇసుక ట్రాక్టర్లుకు ఒక్కొక దానికి రూ.5వేల చొప్పన జరిమాను మైనింగ్ శాఖ అధికారులు విధించినట్టు విశ్వసనీయ సమాచారం. దీంతో స్థానిక పోలీస్‌స్టేషన్ నుంచి ఐదు ట్రాక్టర్ల యాజమానులు ట్రాక్టర్లును తీసుకెళ్లారని సమాచారం.

**జిల్లా మైనింగ్ శాఖ నుంచి వివరణ...** అదే విధంగా అక్రమ ఇసుక తరలింపుపై జిల్లా మైనింగ్ శాఖనుంచి అక్రమ ఇసుక తరలి వివరణ ప్రకటన వెలువడింది. ఈవివరణలో జిల్లాలో అక్రమ ఇసుక తరలింపుపై ప్రత్యేకంగా రెవెన్యూ, పోలీస్‌శాఖలతో కలిసి సయుక్తంగా చర్యలు తీసుకుంటున్నామని మైనింగ్‌శాఖ నుంచి వివరణ వెలువడింది. అదే విధంగా 2015నిబంధనల ప్రకారం 23-24 సంవత్సరం 14ఫిబ్రవరి వరకు 344కేసుల నమోదు చేసి రూ.5.9లక్షల జరిమాన వేసినట్టు, తదితర వివరాలను పొందుపర్చిన నివేధికలో మైనింగ్‌శాఖ పేర్కొంది.

# జిల్లా స్థాయి చదరంగంలో గెలుపొందిన క్రీడాకారిణులు రాష్ట్ర స్థాయిలో రాణించాలి

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** జిల్లా స్థాయి చదరంగంలో గెలుపొందిన క్రీడాకారిణులు రాష్ట్ర స్థాయిలో రాణించాలని జిల్లా యువజన క్రీడల అధికారి వై.తిరుపతి రావు అన్నారు. జిల్లా యువజన క్రీడల అధికారి వై.తిరుపతి రావు ఆధ్వర్యంలో గురువారం స్థానిక అమర్ చంద్ కల్యాణ మండపంలో రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని ఎస్ఎటిఎస్ తెలంగాణ క్రీడప్రాధికార సంస్థ ఆదేశానుసారం నిర్వహించిన జిల్లా స్థాయి మహిళా చదరంగపు క్రీడా పోటీలలో మొత్తం 23 మంది పాల్గొనగా, మూడు రౌండ్‌లు చదరంగం పోటీలు నిర్వహించి విజేతలను నిర్ణయించడం జరిగిందని తెలిపారు. జిల్లా స్థాయిలో నిర్వహించిన చదరంగం పోటీలలో ప్రథమ స్థానంలో ఎం.విజేత, ద్వితీయ స్థానంలో టి.వినీల నిలిచారని, వీరిద్దరిని ఎల్‌బి స్టేడియంలో ఈ నెల 17న నిర్వహించే రాష్ట్ర స్థాయి పోటీల కోసం పంపడం జరుగుతుందని, రాష్ట్ర స్థాయిలో కూడా రాణించాలని ఆకాంక్షించారు.



# పోతుగల్ ప్రజాగోస బీజేపీ భరోసా కార్యక్రమం

**ముస్తాబాద్, ప్రభాతవార్త :** పోతుగల్ గ్రామంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ప్రజాగోస-బిజెపి భరోసా యాత్ర కార్యక్రమంలో భాగంగా పోతుగల్ బస్టాండ్ ఆవరణలో బుధవారం సాయంత్రం సమావేశం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో బిజెపి శక్తి కేంద్రం ఇంచార్జి వరి వెంకటేష్ మాట్లాడుతూ బిజెపి సంక్షేమ పథకాలను నరేంద్ర మోడీ నాయకత్వంలో జరుగుతున్న అభివృద్ధి పనులను వివరించారు. అలాగే ఈ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలం అయిందని భవిష్యత్తులో భారతీయ జనతా పార్టీకి వెన్నంటి ఉండి అధికారంలోకి వచ్చే విధంగా ఇప్పటినుంచే సమాయత్తం కావాలని కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డబోయిన గోపి మాట్లాడుతూ కేంద్రంలో రాష్ట్రంలో బిజెపికి అవకాశం ఇచ్చి డబుల్ ఇంజన్ సర్కార్ వచ్చే విధంగా ప్రతిఒక్కరూ కృషిచేయాలని కోరారు. భారతీయ జనతా పార్టీ మహిళలకు, కార్మికులకు, బడుగు, బలహీన వర్గాలకు రైతులకు పెద్దపీట వేస్తూ ముందుకు వెళ్తున్న విషయాన్ని ప్రజలకు వివరించామన్నారు. ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు కొడిముంజ శ్రీనివాస్, వంగపెల్లి కనకయ్య, కంచం శ్రీశైలం, కేసుగాని శంకర్,



బిజెపి మండల అధ్యక్షులు కస్తూరి కార్తీక్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి కోల కృష్ణగౌడ్, బీజేవైఎం మండల అధ్యక్షులు జనార్ధన్, టౌన్ ప్రెసిడెంట్ మహేందర్, సీనియర్ నాయకులు హరిబాబు, గూడ బాల్‌రెడ్డి, కంచెం ప్రసాద్, కనకయ్య, భిక్షపతి, అజయ్, వేణు, కళ్యాణ్, బాలాజీ, అజయ్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కంటి వెలుగు నిరుపేదలకు వరం

**- సర్పంచ్ జలపతి**

**చందుర్తి, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కంటి వెలుగు నిరుపేదలకు వరంలాంటిదని, నిరుపేదల జీవితాల్లో కంటి వెలుగులు నింపుతుందని మర్రిగడ్డ సర్పంచ్ నేతికుంట జలపతి అన్నారు. చందుర్తి మండలం మర్రిగడ్డ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదల కోసం ప్రవేశపెట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కంటి వెలుగు కార్యక్రమంలో ఉచిత కంటి పరీక్షలతో పాటు ఉచిత కంటి అద్దాలు, ఉచిత కంటి ఆపరేషన్లు చేయడం



జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ దారం కావ్యశ్రీ బాల్‌రెడ్డి, ఉపసర్పంచ్ రాంరెడి వెంకట్‌రెడ్డి, నాయకులు సంతపురి బాలు, ఏరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# తెరమీదకి జిల్లా ఉద్యమ కేసులు

**- కేసులు ఎత్తివేయాలని మంత్రి కేటీఆర్‌ను కోరిన అప్పటి జిల్లా ఉద్యమకారులు**

**తంగళపల్లి, ప్రభాతవార్త :** రాజన్న సిరిసిల్ల జిల్లా ఉద్యమం 2018వ సంవత్సరంలో జరుగగా, రాష్ట్ర ప్రభుత్వం సిరిసిల్ల జిల్లా ఏర్పాటు చేయాలని కోరుతూ జిల్లా ఉద్యమ సాధన కమిటీ ఆధ్వర్యంలో దశలవారీగా జిల్లా కేంద్రంలో ఉద్యమాలు చేశారు. ఇందులో న్యాయవాదులు బిజెపి, కాంగ్రెస్ నాయకులు ఆందోళనలో పాల్గొన్నారు. అప్పుడే జిల్లా కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో ఆందోళన చేసిన వారిపై కేసులు నమోదు అయ్యాయి. కేసులు లేవని భావించిన అప్పటి జిల్లా ఉద్యమకారులకు గురువారం ఒక్కసారిగా సిరిసిల్ల కోర్టుకు హాజరు



కావాలని పిలుపురావడంతో కోర్టుకు హాజరైనట్లు అప్పటి జిల్లా ఉద్యమకారులు వీరవేణి మల్లేషం యాదవ్ తెలిపారు. ఇప్పటికైనా మంత్రి కేటీఆర్ స్పందించి కేసులు ఎత్తివేయాలని వారు కోరుతున్నారు.

# వేములవాడ రాజన్న క్షేత్రానికి శివస్వాముల పాదయాత్ర

**చందుర్తి, ప్రభాతవార్త :** చందుర్తి మండలం మర్రిగడ్డ గ్రామానికి చెందిన శివస్వాములు వేములవాడ రాజన్న క్షేత్రానికి గురువారం పాదయాత్ర చేపట్టారు. ఏకాదశిని పురస్కరించుకొని మర్రిగడ్డ శివాలయం నుండి



వేములవాడకు 15 కిలోమీటర్లు పాదయాత్ర చేపట్టారు. నియమ నిష్ట, ఉపవాస దీక్షతో పాదయాత్ర చేపట్టారు. గ్రామానికి చెందిన శివస్వాములు సంతపురి బాలకృష్ణరెడ్డి(బాలు), రాంరెడ్డి వెంకట్‌రెడ్డి, నాయిని బాపురెడ్డి, నాయి ని ప్రశాంత్‌రెడ్డి, రాంరెడ్డి అజయ్‌రెడ్డి, మద్దిరాల ప్రవీణ్, హర్షిత్‌రెడ్డి, ప్రణయ్‌రెడ్డి, మధురెడ్డి, నందురెడ్డి, ఈగ రమేష్, తిరుపతి తదితర శివస్వాములు పాదయాత్రలో పాల్గొని సాయంత్రం స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు.

# విద్యార్థులు బాగా చదవాలి

**- సెస్ చైర్మన్ చిక్కాల రామారావు**



**తంగళపల్లి, ప్రభాతవార్త :** తంగళపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు స్నాక్స్ పంపిణీ కార్యక్రమాన్ని సెస్ చైర్మన్ చిక్కాల రామారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని పిలుపునిచ్చారు. ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అంకారపు అనిత రవీందర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు దూస గోవర్ధన్, ఎంపిటిసి కోడి అంతయ్య, ఫ్యాక్స్ వైస్ చైర్మన్ ఎగుమామిడి వెంకటరమణారెడ్డి, ఎస్ఎంసి చైర్మన్ కందుకూరి రామాగౌడ్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు గజభీంకార్ రాజన్న, పడిగెల రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సేవాలాల్ జయంతి వేడుకలు

**చందుర్తి, ప్రభాతవార్త :** గిరిజనుల ఆరాధ్యుడైన శ్రీ సేవాలాల్ జయంతి వేడుకలను చందుర్తి మండలం సనుగుల దేవుని తండాలో గురువారం గిరిజన సేవా సంఘం



ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భోగ్ బండార్, సేవాలాల్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గిరిజనుల అభ్యున్నతికి సేవాలాల్ చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో నీటిపారుదల శాఖ రిటైర్డ్ ఈఈ గోవిందరావు, జడ్పిటిసి నాగం కుమార్, సర్పంచి లింగంపల్లి కరుణాకర్, నాయకులు రామిడి సాయి, గబ్బర్‌సింగ్, తిరుపతి, పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో ముఖ్యమంత్రి బర్త్ డే వేడుకలు

**- విద్యార్థులకు బుక్కులు, పెన్నులను అందజేసిన బిఆర్ఎస్ నాయకులు**



**తంగళపల్లి, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను ముందస్తుగా తంగళపల్లి మండలంలోని బద్దెనపల్లి మండల పరిషత్ స్కూల్లో గురువారం బిఆర్ఎస్ పార్టీ యూత్ జిల్లా నాయకుడు సిలివేరి చిరంజీవి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా చిరంజీవి మాట్లాడుతూ బీడు భూములను కాళేశ్వరం జలాలతో జీవం పోసిన అపర భగీరథుడు ముఖ్యమంత్రి కేసీఆర్ అని పేర్కొన్నారు. నిరంతరం తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం పరితపించే నాయకుడు, బిఆర ఎస్ పార్టీ అధ్యక్షుడు ముఖ్యమంత్రి కేసీఆర్ ముందస్తు జన్మదిన వేడుకలను మండల పరిషత్ స్కూల్లో విద్యార్థులు మధ్య నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. ఈ దేశానికి కేసీఆర్ ప్రధాని కావాలని, నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం 70 మంది విద్యార్థులకు బుక్కులు, పెన్నులు, పెన్సిల్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కొక్కిరాల ఆగంరావు, నక్క ప్రేమ్, పన్యాల శ్రీనివాస్‌రెడ్డి, కొల్లపూరి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# రైతుకు చెక్కును అందజేసిన సెస్ చైర్మన్ చిక్కాల రామారావు

**తంగళపల్లి, ప్రభాతవార్త :** తంగళపల్లి మండలంలోని మండేపల్లి గ్రామ పంచాయతీ ఆవరణలో పెద్ది పుష్ప- మల్లయ్యలకు సెస్ తరపున మంజూరైన నలభై వేల రూపాయల చెక్కును సెస్ చైర్మన్ చిక్కాల రామారావు గురువారం అందజేశారు. ఈ మేరకు గతంలో మల్లయ్యకు చెందిన బర్రె ప్రమాదవశాత్తూ విద్యుత్ షాక్‌తో మృతిచెందగా ఆ బర్రెకు చెందిన నష్టపరిహారం 40 వేల రూపాయలను అందించడం జరుగుతుందని సెస్ చైర్మన్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, ఎంపీపీ పడిగెల మానస రాజు, సర్పంచ్ గణప శివజ్యోతి, ఎంపిటిసి బుస్స స్వప్న లింగం, ఫ్యాక్స్ చైర్మన్ బండి దేవదాస్, ఉపసర్పంచ్ ధర్మారెడ్డి నాగరాజు, గ్రామశాఖ అధ్యక్షులు నక్క ఫ్యాక్స్ డైరెక్టర్లు మిరాల భాస్కర్ యాదవ్, బండి దేవేందర్ యాదవ్, వైస్ ఎంపీపీ జంగిటి అంజయ్య, గజభీంకార్ రాజన్న, గనుప మదన్‌రెడ్డి, బుస్స లింగం, మిట్టపెల్లి జవహర్‌రెడ్డి, రాగిపెల్లి కిష్టారెడ్డి, కొత్తపెల్లి శ్రీనివాస్, గనప రాము తదితరులు పాల్గొన్నారు.



# డబుల్ బెడ్‌రూంలకు భూమిపూజ చేసిన ప్రజాప్రతినిధులు

**తంగళపల్లి, ప్రభాతవార్త :** తంగళపల్లి మండలంలోని బాలుమల్లుపల్లె గ్రామ పంచాయతీ అనుబంధ గ్రామమైన ఎడ్లవానికుంటలో దొరగొల్ల లాస్య రాజు, కవాటి మమత పర్శ రాములు, రాజరపు సౌమ్య శ్రీనివాస్‌లకు డబుల్ బెడ్‌రూంలు మంజూరు కాగా గురువారం సర్పంచ్ కస్తూరి లత తిరుపతిరెడ్డి, ఎంపిటిసి బైరినేని రాములు భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కస్తూరి లత తిరుపతిరెడ్డి, ఎంపిటిసి బైరినేని రాము వార్డు సభ్యులు మనీషా, ఎల్లయ్య, వాసాల వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# కొండగట్టు గ్రీన్ ఇండియా ఛాలెంజ్...!

## -- దత్తత తీసుకున్న జోగినిపల్లి సంతోష్ కుమార్

మల్యాల, ప్రభాత వార్త:

తెలంగాణ రాష్ట్రంలోనే ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయానికి సిఎం కేసీఆర్ నిధుల వర్షం కురిపించిన నేపథ్యంలో, ఆలయ ప్రాంత అభివృద్ధికి ఎంపి జోగినపల్లి సంతోష్ కుమార్ సైతం ఆలయ నిర్మాణంలో భాగంగా గ్రీన్ ఇండియా ఛాలెంజ్ లో పాల్గొంటున్నారు. ఈ మేరకు సిఎం కొండగట్టు పర్యటనలో ఆలయ అభివృద్ధికి ఎన్ని వేల కోట్లయినా ఖర్చు పెట్టడానికి సిద్ధంగా ఉన్నానని ప్రకటించడంతో పాటు కేసీఆర్ జన్మదిన పురస్కరించుకుని, కొండగట్టు ఆలయ అభివృద్ధి



అటవీ ప్రాంత అభివృద్ధికి గ్రీన్ ఛాలెంజ్ స్వీకరిస్తున్నట్లు ఎంపి సంతోష్ కుమార్ వెల్లడించారు. ఈ మేరకు కొండగట్టు, కొడిమ్యాల అటవీ ప్రాంతాన్ని కూడా ఎంపి సంతోష్ కుమార్ తీసుకుంటు న్నారని చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవి శంకర్ ఒక ప్రకటనలో తెలిపారు. గ్రీన్ ఇండియా ఛాలెంజ్ వ్యవస్థాపకులు రాజ్యసభ ఎంపి సంతోష్ కుమార్ తీసుకున్న నిర్ణయాన్ని చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ తెలిపారు.

## ఇసుక డంప్‌లను సీజ్ చేయాలని అర్ధనగ్న ప్రదర్శన

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలం చల్లూరు, ఇప్పలపల్లి గ్రామాల సరిహద్దున గల మానేరు వాగు నుండి రీచ్ కాంట్రాక్టర్ ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక క్వారీ పనులను చేపట్టి మూడు రోజుల క్రితం డంపింగ్ చేసిన ఇసుక సీజ్ చేయాలని తహశీల్దార్, రక్షక భటాదికారికి ఫిర్యాదు చేశారు. ఎలాంటి చర్యలు చేపట్టక పోవడాన్ని నిరసిస్తూ గురువారం రైతు పరిరక్షణ సమితి అధ్యక్షులు ముదిగంటి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో అర్ధనగ్న ప్రదర్శనకు దిగారు. ఈ కార్యక్రమంలో వినోద్, కోమల్ రెడ్డి, రవీందర్, తిరుపతి రెడ్డితో పాటు తదితరులు పాల్గొన్నారు.

## యైటింక్లయిన్‌కాలనీ పద్మశాలీ సేవా సంఘాల నూతన కార్యవర్గాల ఎన్నిక

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

ఈ నెల 25న యైటింక్లయిన్‌కాలనీ పద్మశాలీ సేవా సంఘాల నూతన కార్యవర్గాలను ఎన్నుకోనున్నట్లు సంఘం నాయకులు సాంబారి రాజేష్ ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం యైటింక్లయిన్‌కాలనీలోని హనుమాన్ దేవాలయం ఆవరనలో పద్మశాలీ సేవా సంఘం సర్వసభ్య సమావేశం జరిగింది. యైటింక్లయిన్‌కాలనీ, పరిసర ప్రాంతాల పద్మశాలి కులబాంధవులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. 5మెన్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పద్మశాలి కుల సంఘాల నూతన కార్యవర్గాల ఎన్నిక కోసం హాజరైన కుల బాంధవులతో చర్చించి వారి అభిప్రాయాల మేరకు ఈ నెల 25వ తేదీని శనివారం సాయంత్రం 3గంటలకు నూతన కమిటీలు పద్మశాలీ సేవా సంఘం, యువజన సేవా సంఘం, మహిళా సంఘాలను ఎన్నుకోవడం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో 5మెన్ కమిటీ నాయకులు బండారి రాజమల్లు, ఆడేపు వెంకటేశ్వర్లు, పసునూటి సాంబశివ రావు, అడిచర్ల వెంకట నర్సయ్య, నెల్లి కనకయ్యతోపాటు పద్మశాలి నాయకులు గుండేటి ప్రభాకర్, సాంబారి రాజేష్, దేవనపల్లి చక్రపాణి, నూతి కనకరాజు, జల్లి శంకర్, కూరపాటి ఓదెలు, కందిగల్ల సమ్మయ్య, నాగరాజు, విఠల్ తదితరులున్నారు.

## నాణ్యత ప్రమాణాలు పాటించి పత్తిని మార్కెట్ యార్డ్‌కు తీసుకొని రావాలి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

మార్కెట్ యార్డ్‌కు అమ్మకం నిమిత్తం తీసుకొని వచ్చే పత్తి నాణ్యత ప్రమాణాలు పాటించి 8శాతం తేమ కలిగి ఉన్న పత్తిని మార్కెట్ యార్డ్‌కు తీసుకు రావాలని పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉన్న శ్రేణి కార్యదర్శి ఒక ప్రకటనలో తెలిపారు. గోన సంచిలో పత్తిని నింపేటప్పుడు ఒక క్వింటాల్ లోపు మాత్రమే ఉండాలని, అంతేగాకుండా పత్తి యందు నీళ్లతో తడిపిన పత్తి మార్కెట్ యార్డ్ కొనుగోలుదారులు ఖరీదు చేయరని, తడిపిన పత్తిని మార్కెట్ యార్డ్‌కు తీసుకొని వస్తే ఎలాంటి కమిటీ ఎలాంటి బాధ్యత వహించదని తెలిపారు. నాణ్యమైన పత్తిని తెచ్చుకొని అధిక ధర పొందాలని, ఈ విషయంలో సహకరించాలని తెలిపారు. మహాశివరాత్రిని పురస్కరించుకొని మార్కెట్ యార్డ్‌కు శని, ఆది, సోమ వారాల్లో సెలవు ఉన్నందున తిరిగి మంగళవారం రోజు కొనుగోలు ప్రారంభం అవుతుందని తెలిపారు.

## ప్రిస్క్రిప్షన్ గ్లాసెస్ పంపిణీ

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తా రంలో కంటి వెలుగు శిబిరం ద్వారా కంటి పరీక్షలు చేయించు కొని అద్దాలు అవస రమున్న 31 మంది లబ్ధిదారులకు ముత్తారం మండల వైద్యాధికారి డాక్టర్ అమరేందర్ ప్రిస్క్రిప్షన్ గ్లాసెస్‌ను గురువారం పంపిణీ చేశారు. దూరం, దగ్గర చూపుకు సంబంధించి ఆర్డర్ పెట్టిన గ్లాసెస్ రాగా వాటిని ఆయన అందజేశారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, పబ్లిక్ హెల్త్ నర్స్ లలిత, ఎఎన్ఎంలు స్రవంతి, రమాదేవి తదితరులున్నారు.

## మంథని బ్లాక్‌కాంగ్రెస్ అధికార ప్రతినిధిగా వేల్పుల రాజు

మంథని - ప్రభాతవార్త



మంథని బ్లాక్‌కాంగ్రెస్ అధికార ప్రతినిధిగా వేల్పుల రాజును నియమిస్తూ ఏఐసిసి కార్యదర్శి ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు గురువారం నియామాక పత్రాన్ని అందించారు. మండలంలోని గుమ్నూర్ గ్రామానికి చెందిన వేల్పుల రాజును బ్లాక్ కాంగ్రెస్ అధికార ప్రతినిధిగా నియమిస్తూ బ్లాక్‌అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్ ఉత్తర్వులు ఇవ వ్వగా ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు చేతుల మీదుగా నియామాకపత్రాన్ని అందుకున్నారు. శ్రీధర్‌బాబు మాట్లాడుతూ రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీని మండలంలో మరింత బలోపేతం చేయటానికి కృషిచేయాలని ఆయన అన్నారు. అదేవిధంగా తనకు బ్లాక్ కాంగ్రెస్ అధికార ప్రతినిధిగా నియామాకానికి కృషిచేసిన ఎమ్మెల్యే శ్రీధర్‌బాబుకు, శ్రీపాద ట్రస్టు చైర్మన్ శ్రీనుబాబుకు రాజు కృతజ్ఞతలు తెలిపారు. సింగిల్‌విండో డైరక్టర రావికంటి సతీష్, లైశెట్టి రాజు, మంథని రాకేశ్ , ఇందారపు నవీన్, ఇందారపు అనిల్ పాల్గొన్నారు.

## నిరుద్యోగులు మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోండి

ముత్తారం, ప్రభాతవార్త.



మండలంలోని నిరుద్యోగులు మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని ముత్తారం ఎంపిపి జక్కుల ముత్తయ్య పటేల్ పిలుపునిచ్చారు. పెద్దపల్లి జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ మంథని నియోజక వర్గంలో నిరుద్యోగ యువతీ, యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఫిబ్రవరి 20న పుట్టి లింగమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించే మేగా జాబ్ మేళాకు సంబంధించిన కరప్రతాలను ఎంపిడిఓ కార్యాలయం వద్ద ఎంపిపి జక్కుల ముత్తయ్య పటేల్ గురువారం ఆవిష్కరించారు. రమంథనిలోని లక్ష్మి భార్గవి ఫంక్షన్ హాల్‌లో ఈ జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని, నిరుద్యోగులు బయోడేటా, సర్టిఫికేట్లు, ఆధార్ కార్డు జిరాక్స్‌లతో పాల్గొనాలని సూచించారు. మరిన్ని వివరాలకు 8184982616, 9494991439కు సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో ముత్తారం మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు నూనె కుమార్, బిఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు రాగుల సతీష్ పటేల్, పోతారం సర్పంచ్ నెత్తెట్ల మహేందర్, మచ్చుపేట సర్పంచ్ మేడగోని సతీష్, దరియాపూర్ సర్పంచ్ గాదం స్రవంతి శ్రీనివాస్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు రామగండ్ల మధూకర్ తదితరులున్నారు.




## రెండవ విడత ఉచిత వైద్య శిబిరం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

సింగరేణి ఆర్జీ 2 పరిధిలోకి వకీలుపల్లి గనికి సంబంధించి జరిగిన ప్రజాభిప్రాయ సేకరణలో వచ్చిన అభిప్రాయాలను పరిగణలోకి తీసుకొని



రేమేడియేషన్ మేజర్స్ కింద వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడంలో భాగంగా గురువారం వీర్లపల్లి గ్రామంలో రెండవ విడత ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఏరియా ఎస్ఓటూజిఎం అబ్దుల్ సలీం ముఖ్య అతిథిగా హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. పరిసర ప్రభావిత గ్రామాలకు మెడికల్ క్యాంప్ ద్వారా వైద్య పరీక్షలు నిర్వహించి, మందులను ఇవ్వడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. ఈ వైద్య శిబిరంలో 103 మంది గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులను అందజేశారు. కార్యక్రమంలో టిబిజికెఎస్ ఉపాధ్యక్షులు అయిలి శ్రీనివాస్, గ్రామ పరిరక్షణ కమిటీ అధ్యక్షులు వేణుగోపాల్ రావు, డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి రాజేంద్ర ప్రసాద్, పర్యావరణ అధికారి రాజారెడ్డి, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ మహిపాల్, డాక్టర్ పి.ఆదినారాయణ, సంక్షేమాధికారి ఓంకారి బాబు తదితరులున్నారు.

## అల్పాహారం పంపిణీ

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగుల సహాయకులకు యైటింక్లయిన్‌కాలనీ శ్రీ సత్యసాయి సేవా సమితి సభ్యులచే ప్రతీ నెలా మహిళా డే సందర్భంగా నిర్వహించే కార్యక్రమంలో భాగంగా గురువారం 120 మందికి అల్పాహారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి సేవా దళ్ సభ్యులు పాల్గొన్నారు.

## తాడికల్ గ్రామంలో కంటి వెలుగు ప్రారంభం

శంకరపట్నం, ప్రభాత వార్త:



శంకరపట్నం మండలం తాడికల్ గ్రామంలో గురువారం తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ కీసర సుజాత సంపత్, ఎంపిటిసి బుద్ధార్తి వరలక్ష్మి సంపత్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... కంటి వెలుగు కార్యక్రమాన్ని గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఈనెల 16 నుండి మార్చి 6వ తారీకు వరకు స్థానిక రైతు వేదికలో శిబిరాన్ని నిర్వహించబడునని గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కీసర సుజాత సంపత్, ఎంపిటిసి బుద్ధార్తి వరలక్ష్మి సంపత్, ఎంపిడివో కాజా బషీరుద్దీన్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సుమన్, ఉప సర్పంచ్ ఏఎన్ఎం సరస్వతి, కార్యదర్శి రాజేశ్వర్, కారోబారో, ఓదెలు గ్రామ పాలకవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## శబరిమాత ఆలయ వార్షికోత్సవంలో పాల్గొన్న బలరాం

బోథ్, ప్రభాతవార్త:



మండలంలోని కుచ్లాపూర్ గ్రామంలో నిర్వహించిన శబరిమాత వార్షికోత్సవానికి తెలంగాణ రాష్ట్ర అధ్యాపక సంఘం ప్రధాన కార్యదర్శి బలరాం జాదవ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ప్రత్యేక పూజలు చేపట్టారు.అనంతరం ఆయన మాట్లాడుతూ శబరిమాత భక్తులకు ఎలాంటి సహాయ సహకారాలైన అందించడానికి ముందుంటానని, రామ భక్తురాలిగా శబరిమాత నడిచిన మార్గంలోనే మనమందరం నడిచి రామజన్మభూమిని కాపాడుకుందామన్నారు.ఈకార్యక్రమంలో గోవర్ధన్, శ్యామ్‌సుందర్, శ్రీకాంత్, మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

## రెండవ రోజు మహిళ అభ్యర్థులకు పరీక్షలు

### -జిల్లా ఎస్పీ డి ఉదయ్‌కుమార్‌రెడ్డి

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



రెండవ విడత పోలీసు కానిస్టేబుల్, ఎస్సై శారీరక దేహ దారుఢ్య పరీక్షలలో ఆదిలాబాద్ జిల్లా ఏఆర్ హెడ్ క్వార్టర్స్‌లో రెండవ రోజు మహిళ అభ్యర్థులతో పరీక్షలు నిర్వ హించినట్లు జిల్లా ఎస్పీ డి ఉదయ్ కుమార్‌రెడ్డి తెలిపారు.మహిళా అభ్యర్థుల ఉదయం నుంచే పరీక్షా కేంద్రానికి హాజరై సర్టిఫికెట్ వెరిఫికేషన్, బయోమెట్రిక్, రెస్ట్ బ్యాండ్, ఆర్ఎఫ్ఐడీలను పూర్తి చేసుకొని 800 మీటర్ల పరుగులో పాల్గొన్నారు. పరుగులో ఉత్తీర్ణత పొందిన మహిళ అభ్యర్థులకు ఎత్తు 4 మీటర్ల షాట్‌పుట్ 2.5 మీటర్ల లాంగ్ జంప్ అంశాలలో తదుపరి పరీక్షలను నిర్వహించినట్లు తెలిపారు. సీసీటీవీ కెమెరాల నిఘాలో ఈ పరీక్షలు నిర్వహించినట్లు , రాష్ట్ర పోలీసు నియామక మండలికి ఎప్పటికప్పుడు ఆన్‌లైన్ వివరాలను నవీకరిస్తున్నట్లు తెలియజేశారు. ఈకార్యక్రమంలో జిల్లాలోని మహిళ అధికారినితో పాటుగా అదనపు ఎస్పీలు ఎస్ శ్రీనివాస్‌రావు,బి.రాములు నాయక్, సి.సమయ్ జాన్‌రావు, ఆర్ వెంకటేశ్వర్లు, పోలీసు కార్యాలయం పరిపాలన అధికారి యునుస్ అలీ, డీఎస్పీలు ఉమేందర్, సీహెచ్ నాగేందర్, ఉమా మహేశ్వరరావు, పోతారం శ్రీనివాస్ పాల్గొన్నారు.

## బీజేపీ నాయకులు అభివృద్ధి పనులు చేయరు

### - ఎమ్మెల్యే జోగురామన్న

జైనథ్, ప్రభాతార్త:

బీజేపీ నాయకులు అభివృద్ధి పనులు చేయరు.. ఆలయాలు నిర్మించరు అని ఎమ్మెల్యే జోగురామన్న అన్నారు. గురువారం జైనథ్ మండలంలోని గిమ్మ, కేదార్పూర్ గ్రామాలలో పలు భూమి పూజ కార్యక్రమాలోలన ఎమ్మెల్యే జోగురామన్న పాల్గొన్నారు. మొదట కేదార్పూర్‌గ్రామంలో హనుమాన్ ఆలయ నిర్మాణానికి భూమి పూజ చేశారు. అనంతరం గిమ్మ గ్రామంలో సూర్యనారాయణ మండప ఫంక్షన్ హాల్‌కు రూ.40లక్షలతో ఆలయ నిర్మాణం ప్రారంభించారు. అలాగే జై గిరిదారి ఆలయానికి రూ.5లక్షలు,రిటైర్డ్ ఉద్యోగుల భవనానికి రూ. 5లక్షలు, ఎస్సీ కమిటీ హాల్‌కు రూ.5లక్షలతో పనులకు భూమి పూజ చేసి ప్రారంభించారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ మార్సెట్టి గోవర్ధన్, జడ్పీటీసీ తుమ్మల అరుంధతి వెంకట్‌రెడ్డి, వైస్ ఎంపీపీ విజయ్‌కుమార్, డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, రైతుబంధు మండల అధ్యక్షుడు లింగారెడ్డి, జైనథ్ మార్కెట్ వైస్ చైర్మన్ వేణు యాదవ్, గ్రామ సర్పంచ్ కోలా సుమ పరమేశ్వర్, ఎంపీటీసీ భోజన్న, మాజీ ఎంపీపీ తల్లెల చంద్రయ్య, సర్పంచుల అధ్యక్షుడు ఊశన్న, పలు గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.



## గ్రామాలకు మంజూరైన రోడ్లను వెంటనే పూర్తి చేయాలి

### -టీఏజీఎస్ మండల ప్రధాన కార్యదర్శి

ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:



ఏజెన్సీ ప్రాంతాల్లో ఆదివాసీ గిరిజన గ్రామాలకు మంజూరైన రోడ్లను వెంటనే పూర్తి చేయాలని టీఏజీఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఉయిక విష్ణు డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ బడ్జెట్ సమావేశాలలో ఆదివాసీలకు అభివృద్ధికి తక్కువ నిధులు మంజూరు చేసి తీవ్ర అన్యాయం చేశారన్నారు. ఏళ్ల గడుస్తున్నా ఆదివాసీ గ్రామాలలో రోడ్లు, కరెంట్ వంటి మౌలిక సౌకర్యాలు అందుబాటులో లేవని పేర్కొన్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాలలో ఖానాపూర్ ఎమ్మెల్యే68 గ్రామాలక 52 కోట్లు రోడ్ల కోసం కేటాయించామని ప్రకటించారని, ఈ మంజూరైన రోడ్లను వెంటనే పూర్తి చేయాలని కోరారు. లేని పక్షంలో తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఆదివాసులను సమీకరించి పోరాటాలు చేస్తామన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడంలో భాగస్వాములు కావాలి

తాంసి, ప్రభాతవార్త:




ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడంలో భాగస్వాములు కావాలని మండల విద్యాధికారి శ్రీకాంత్ కోరారు. గురువారం తాంసి మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో మహిత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మండలంలోని వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు, ఎస్ఎంసీ చైర్మన్లకు, అంగన్‌వాడీ టీచర్లకు అవగాహన కల్పించారు.ఈసందర్భంగా పాఠశాల నిర్వహణ కమిటీని బలోపేతం చేయడానికి కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో మహిత స్వచ్ఛంద సంస్థ జిల్లా మేనేజర్ శ్రీకాంత్‌రావు, సర్పంచులు రత్న ప్రకాష్ సదానందం, మహిత స్వచ్ఛంద సంస్థ మండల కో ఆర్డినేటర్ ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులపై దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

బోథ్, ప్రభాతవార్త:



ఇటీవల ఇచ్చోడ మండల కేంద్రంలో అక్రమ వెంచర్లపైన కథనాలు రాసిన ఇద్దరు జర్నలిస్టులైన ఖమర్, కొత్తూర్ లక్ష్మణ్‌లను దాడి చేసి కులంపేరుతో దూషించిన ఇచ్చోడ ఎంపీపీ ప్రీతంరెడ్డి, హోంగార్డు విజయపై కఠిన చర్యలు తీసుకోవాలని బోథ్ మండలంలోని ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా తరపున గురువారం స్థానిక తహసీల్దార్, ఎస్సైలకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా జర్నలిస్టు యూనియన్ నాయకులు మాట్లాడుతూ వాస్తవా కథనాలు రాసిన జర్నలిస్టులపై దాడికి దిగి విచక్షణ రహితంగా కొట్టడం సభ్య సమాజం తలదించుకునే సంఘటనన అని అన్నారు. జర్నలిస్టులకు తగిన న్యాయం జరగకుంటే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సభ్యులు అంజనా రాము, సాయిని గంగాధర్, దాసరి పురుషోత్తం, మంచికుంట సతీష్, బీమా ప్రవీణ్, కలిగేటి నవీన్, బద్దం దినేష్‌రెడ్డి, మానం అనిల్ పాల్గొన్నారు.

# ఆదిలాబాద్ వార్త

## ఒక్కసారిగా పడిపోయిన చికెన్ ధర

### -కిలోకి రూ.70 నుంచి తగ్గిన వైనం

### -కోడిగుడ్డుదీ అదేదారి

జైనథ్, ప్రభాతవార్త:

కొన్ని రోజుల క్రితం వరకు కోడి మాంసం ధర వరుసగా పెరిగిపోతూ వచ్చింది. కిలో చికెన్ ధర రూ.250 కంటే ఎక్కువగా ఉండడంతో దాన్ని కొనాలంటేనే సామాన్యుడు భయపడిపోయేవాడు. అయితే ప్రస్తుత పరిస్థితులు అందుకున్న భిన్నంగా ఉన్నాయి. చికెన్ ధర భారీగా పడిపోయింది.వారం రోజుల క్రితం బ్రాయిలర్ చికెన్ కిలో రూ.230 ఉండగా, ఇప్పుడు రూ.150 పడిపోవడం గమనార్హం. అంటే కిలోకి రూ. 70 నుంచి రూ.80 వరకు తగ్గింది. వాతావరణ పరిస్థితుల కారణంగా 30శాతం వరకు చికెన్ వినియోగం తగ్గిపోయిందని వ్యాపారులు అంటున్నారు. ఆదివారం రోజులను మినహాయిస్తే మిగతా రోజుల్లో చికెన్ కొనుగోళ్లు అంతగా జరగట్లేదు. చికెన్ మాత్రమే కాదు కోడి గుడ్ల ధరలు కూడా తగ్గాయి. హోల్‌సేల్‌గా 100 గుడ్ల ధర రూ. 55 నుంచి రూ.65 మధ్య ఉంది. ప్రస్తుతం రిటైల్‌గా ఒక గుడ్డు రూ.4 నుంచి రూ.5కి లభిస్తోంది. వాతావరణం మార్పులతో 30శాతం అమ్మకాలు తగ్గినట్లు వ్యాపారులు చెబుతున్నారు. మరో వైపు శివరాత్రి పండుగ రావడంతో మటన్, చికెన్‌తో అమ్మకాలు తగ్గుముఖం పడుతున్నాయి.

## రక్తదాన శిబిరంతో పాటు ప్రశంసా పత్రాలు అందజేత

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



ఓ వ్యక్తి మరణించాక కూడా ఆయన గురించి ఆలోచిస్తున్నామంటే ఆయన చేసిన మంచి కార్యక్రమాలే దానికి నిదర్శనమని ఆదిలాబాద్ మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ అన్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయుడు, గణిత మేధావి సర్దార్ ధర్మేందర్ సింగ్ జయంతి సందర్భంగా ఆదిలాబాద్‌లోని ధర్మ పాఠశాలలో కాల్సా ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో గురువారం చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ముందుగా సర్దార్ ధర్మేందర్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి, జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా ధర్మేందర్ సింగ్ జయంతి సందర్భంగా నిర్వహించిన రక్తదాన శిబిరంలో పలువురు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. అదేవిధంగా విద్యార్థులకు గణితం, సైన్స్ పైన నిర్వహించిన ఒలంపియాడ్‌లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలను చైర్మన్ అందజేశారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ వెనగంటి ప్రకాష్, ధర్మేందర్‌సింగ్, రాఘవేంద్ర, కుటుంబ సభ్యులు సోహన్‌సింగ్, బల్బీర్‌సింగ్, సత్నం కౌర్, ప్రణీత్, కౌర్, సొసైటీ సభ్యులు సత్యనారాయణరెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, జీవన్‌రెడ్డి, పసుల ప్రతాప్, సట్ల అరుణ్, ప్రశాంత్, శివరాజ్‌సింగ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## పేదింటి బిడ్డకు అండగా తెలంగాణ ప్రభుత్వం

### - ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు

బోథ్, ప్రభాతవార్త:

పేదింటి బిడ్డకు తెలంగాణ ప్రభుత్వం అండగా ఉంటుందని ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు అన్నారు. మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన 11 మంది లబ్దిదారులకు కళ్యాణలక్ష్మీ చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిరుపేద ఆడ బిడ్డలకు సీఎం కేసీఆర్ అండగా నిలుస్తున్నారన్నారు. చెక్కులు అందుకున్న మహిళలు ముఖ్యమంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో బోథ్ మండల నాయకులు పాల్గొన్నారు.

# భక్తుల కొంగుబంగారంగా బ్రహ్మేశ్వరుడు

## - సత్యదేవుడుగా నిలుస్తున్న బ్రహ్మేశ్వరాలయం

## - ఉత్తరవాహినిగా ప్రసిద్ధి చెందిన శివుడు



*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*

నిర్మల్ జిల్లా లోకేశ్వరం మండలంలోని అతిపురాతనమైన, ప్రసిద్ధి చెందిన బ్రహ్మేశ్వరాలయంలో కొలువుదీరిన శివుడు భక్తులకు కొంగు బంగారంగా, సత్యదేవుడిగా వెలుగొందుతున్నాడు. భక్తిశ్రద్ధలతో, శివనామస్మరణతో ఇక్కడి బ్రహ్మేశ్వరున్ని కొలిస్తే కోరిన కోరికలు నెరవేరుతాయని భక్తుల నమ్మకం. కొన్నేళ్ల క్రితం లోకేశ్వరం మండలంలోని కనకాపూర్ గోదావరి నది ఒడ్డున వెలిసిన బ్రహ్మేశ్వరాలయం కనకాపూర్ గ్రామ అభివృద్ధి కమిటి ఆధ్వర్యంలో దినదినాభివృద్ధి చెందుతుంది. ఇక్కడి ఆలయంలో ప్రతీనిత్యం పూజలు నిర్వహించబడుతాయి. ఈ ఆలయానికి జిల్లాలోని పలు గ్రామాలు, మండలాలు, మహారాష్ట్ర, నిజామాబాద్ , కరీంనగర్ తదితర ప్రాంతాల నుంచి సైతం భక్తులు వస్తుంటారు. శివరాత్రి రోజున భక్తులు గోదావరి నదిలో స్నానమాచరించి ప్రత్యేక పూజలు చేయడంతో కోరిన కోర్కెలు తీరుతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం. కాకతీయుల కాలంలో గణపతి దేవుడు పాలనలో ఏళ్ల కిందట బ్రహ్మేశ్వరాలయాన్ని రాతితో నిర్మించారు. ఇక్కడి ప్రత్యేకత ఆలయ సమీపంలో ఉత్తరం దిక్కుగా గోదావరి నది ప్రవహిస్తూ ఉత్తర వాహినిగా పిలువబడుతుంది. అలాగే సూర్యోదయం వేళ కాంతి కిరణాలు గోదావరిలోని నీటిపై పడి నేరుగా ఆలయంలోని శివలింగంపై పడతాయి. మండలంలోని కనకాపూర్ గ్రామ శివారులోని గోదావరి నది ఒడ్డున ఈ ఆలయం నిర్మించడంతో వర్షాకాలంలో గోదావరి ప్రవాహానికి ఈ ఆలయం ముంపునకు గురవుతుందని, ఏళ్ల తరబడి నీటిలోనే ఉండేది. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు బ్యాక్ వాటర్‌తో మరింత ముంపుకు గురవుతుంది. కొన్నేళ్ల కింద నేపాల్ నుంచి సత్యానంద స్వామీజి ఇక్కడికి వచ్చారు. మూడు రోజులపాటు జాతర ఉత్సవాలు...



ప్రతీ శివరాత్రిన బ్రహ్మేశ్వరాలయంలో మూడు రోజులపాటు జాతర ఉత్సవాలు జరుగుతుంటాయి. మండలం నుండే కాకుండా ముధోల్, దిలావర్‌పూర్, నిర్మల్‌తోపాటు వమారాష్ట్ర తదితర ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి శివున్ని దర్శించుకుంటారు. చివరి రోజు కనకాపూర్ గ్రామఅభివృద్ధి కమిటి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తారు. కనకాపూర్ సర్పంచ్ సాలయి నరేష్ రావడంతో బ్రహ్మేశ్వరాలయం బయటి ప్రపంచానికి వెలిసిందని, దక్షిణ భారతదేశంలో శివాలయం పరిరక్షణ కోసం నేపాల్ నుంచి కొందరు స్వాములు వచ్చారు. ఇందులో సత్యానంద స్వామిజి వచ్చి ముంపునకు గురవుతున్న బ్రహ్మేశ్వరాలయాన్ని పునరుద్ధరించారు. ఆలయాన్ని తెరిచి దూపదీప నైవేద్యాలు సమర్పిస్తుంటారు. భక్తులు బ్రహ్మేశ్వరున్ని నమ్ముకుని కోరుకున్న కోరికలు ఫలిస్తుండడంతో భక్తుల తాకిడి మరింత పెరిగింది.

# ఘనంగా కూచాడి శ్రీహరిరావు జన్మదిన వేడుకలు

*సారంగాపూర్, ప్రభాతవార్త :*



సారంగాపూర్ మండలంలోని ఇప్పచెల్మ, లింగాపూర్,పెండల్‌దారి, తాండాలలో గురువారం కూచాడి శ్రీహరిరావు జన్మదిన వేడుకలను స్వర్ణ సర్పంచ్ ఆయేషా సిద్ధిక, అబ్దుల్ అది ఉప సర్పంచ్ మజార్‌లు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్‌చేశారు. అనంతరం 300 మంది మహిళలకు చీరలను పంపిణీ చేసి, అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజల కోసం ప్రతీనిత్యం ఎనలేని కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో గాజుల రవికుమార్, పూదరి అరవింద్, రొడ్డ మారుతి, వెంకట్‌రెడ్డి, బొల్లోజి నర్సయ్య, గ్రామ యువకులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కొండగట్టుకు వెళ్లొస్తానని చెప్పి అదృశ్యమైన వ్యక్తి

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*



కొండగట్టు అంజన్న స్వామిని దర్శించుకోవడానికి వెళ్లి వస్తానని చెప్పిన ఓ వ్యక్తి వారం రోజులైనా ఇంటికి తిరిగి రాలేదు. కుటుంబ సభ్యులు తెలిసిన వారి ఇళ్లతోపాటు బంధువుల ఇళ్లలో సైతం వెతికిని ఫలితం లేకపోవడంతో చివరకు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన ఘటన లోకేశ్వరం మండలంలో జరిగింది. ఎస్సై సాయికుమార్ తెలిపిన వివరాల ప్రకారం పిప్రి గ్రామానికి చెందిన అనుగంటి నర్సయ్య అనే వ్యక్తి కొండగట్టు అంజనేయస్వామి దేవాలయానికి వెళ్తున్నానని చెప్పి ఈనెల 9వ తేదిన ఇంటి నుంచి బయలుదేరి వెళ్లాడు. కాగా వారం రోజులైనా నర్సయ్య ఇంటికి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు కొండగట్టుకు వెళ్లి వెతికారు. కానీ ఆచూకీ లభించకపోవడంతో గురువారం నర్సయ్య భార్య రాధ లోకేశ్వరం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. మిస్సింగ్ కేసుగా నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# పిఎస్బి వాడడంతో ఎరువులను ఆదా చేయవచ్చు

## - జిల్లా వ్యవసాయ అధికారి అంజి ప్రసాద్

*ముధోల్, ప్రభాతవార్త :*

పాస్ఫరస్ సెల్లో బ్లింగ్ బ్యాక్టీరియా(పిఎస్బి)ను వాడడం వలన డిఎపి ఎరువు ఆదా చేయవచ్చని జిల్లా వ్యవసాయ అధికారి అంజి ప్రసాద్ సూచించారు. గురువారం మండలంలోని ఎడ్‌బిడ్ గ్రామంలో జైపాల్‌రెడ్డి అనే రైతు పొలాన్ని మండల అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిఎస్బీ వాడడం వల్ల రైతులు ఎకరానికి 1450 రూపాయల ఖర్చు తగ్గించవచ్చని తెలిపారు. రైతులు నాటే ముందు ఖచ్చితంగా ఒక లీటరు పిఎస్బిని ఇసుక లేదా పేడలో కలిపి వాడితే భూమిలో కుప్పలుగా ఉన్న కరగని భాస్వరం కరిగే రూపంలోకి తీసుకువస్తుందని వివరించారు. దీంతో మొక్కలు ఉపయోగించుకునే విధంగా మారుస్తుందన్నారు. రైతులు ఖర్చు తగ్గించి ఆదాయాన్ని రెట్టింపు చేసుకోవచ్చన్నారు. అదేవిధంగా భూమి సైతం సారవంతంగా ఉంటుదని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఆజ్మీర భాస్కర్, ఏఈవో శ్రీనివాస్, రైతులు, తదితరులు పాల్గొన్నారు.



# కార్యక్రమాల లక్ష్యాలను త్వరగా పూర్తిచేయాలి

## - రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*

ఫిబ్రవరి 26లోగా పట్టణ ప్రాంతాల్లో డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక పూర్తి చేయాలని, పోడు పట్టాల పంపిణీ కొరకు పాస్‌పుస్తకాల ముద్రణ ప్రారంభించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అన్నారు. గురువారం రోజు హైదరాబాద్ నుంచి రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులతో కలిసి కంటివెలుగు, పోడు భూములు, 58,59,76,118 ప్రభుత్వజీవోల చేయాల్సిన క్రమబద్ధీకరణ, తెలంగాణకు హరితహారం, రెండు పడకగదుల నిర్మాణాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చీఫ్ సెక్రటరీ మాట్లాడుతూ కంటి వెలుగు శిభిరాల నిర్వహణలో ఎలాంటి అశ్రద్ధ వహించరాదని, రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకుని శిభిరాల వద్ద అవసరమైన చల్లనీరు, ఓఆర్ఎస్‌ను అందుబాటులో ఉంచాలని, ముందు జాగ్రత్త చర్యలు చేయాలని అన్నారు. జిల్లాలో కంటివెలుగు ప్రిస్క్రిప్షన్ కళ్లద్దాల పంపిణీ జరుగుతుందని, లబ్ధిదారులకు అందించిన తర్వాత వారి ఫోటోను వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలని సూచించారకు. రాష్ట్రంలో జిహెచ్ఎంసి మినహాయించి పట్టణ ప్రాంతాల్లో నిర్మించిన 42 వేలకు పైగా రెండు పడక గదుల ఇండ్ల నిర్మాణాల లబ్ధిదారుల కేటాయింపు చేయాల్సి ఉండగా, ఇప్పటి వరకు 6,620 మాత్రమే జరిగిందని, ఫిబ్రవరి 26 నాటికి పెండింగ్‌లో ఉన్న ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక పూర్తిచేసి వివరాలు ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని అన్నారు. తెలంగాణకు హరితహారంలో భాగంగా అవసరమైన మొక్కల పెంపకం నర్సరీలలో పూర్తి చేయాలన్నారు. వేసవిని దృష్టిలో పెట్టుకుని మొక్కల సంరక్షణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా జీవో 58 ప్రకారం ఆమోదించిన దరఖాస్తుదారుల పట్టాలను స్థానిక మంత్రి ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో పంపిణీ, దృవీకరణ పూర్తి చేయాలని, ఫీల్డ్ వెరిఫికేషన్ వందశాతం పూర్తి చేయాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో మాట్లాడుతూ జీవో 58,59,76 సంబంధిత దరఖాస్తులపై తీసుకోవాల్సిన చర్యలపై పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రాంబాబు, డిఎఫ్‌వో అనీల్, ఆర్డీవో స్రవంతి, రవికుమార్, జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ధన్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.



## హోటల్ యజమాని కుటుంబాన్ని పరిమార్శించిన జడ్పివైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు

సిర్పూర్(టి),ప్రభాతవార్త :



సిర్పూర్ (టి) మండల కేంద్రానికి చెందిని హోటల్ యజమానికి నియామ్ అహ్మద్‌ఖాన్ తమ్ముడు రైస్ అహ్మద్ ఖాన్ మృతి చెందగా వారి కుటుంబాన్ని జడ్పివైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట మండల కోఆప్షన్ సభ్యుడు కిజర్‌హుస్సేన్, వార్డు సభ్యుడు ఇష్పాత్ హుస్సేన్, నాయకులు కట్ట ప్రసాద్, అఖిల్, తదితరులు ఉన్నారు.

## జిల్లా స్థాయి చెస్‌పోటీలు ప్రారంభం

ఆసిఫాబాద్‌రూరల్,ప్రభాతవార్త :



జిల్లాస్థాయి చెస్ పోటీలను జడ్పీ చైర్మన్ కోవలక్ష్మి ప్రారంభించారు. గురువారం జిల్లా కేంద్రంలోని ట్రైబల్ వెల్ఫేర్ గర్ల్స్ డిగ్రీ కళాశాలలో సీఎం కేసీఆర్ పుట్టిన రోజు పురస్కరించుకొని ఈ పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్మన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారులను దృష్టిలో ఉంచుకొని వారికి క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. అనంతరం సీఎం కేసీఆర్ జన్మదినం సందర్భంగా కేక్‌కట్ చేసి విద్యార్థులకు తినిపించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి జడ్పిటిసి ఫోరం జిల్లా అధ్యక్షుడు అరిగెల నాగేశ్వరరావు, ఎంపిపి మల్లికార్జున్ యాదవ్, డీడీ మణెమ్మ, శకుంతల, క్షేత్రయ్య, ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ జిల్లా సభ్యులు గోపాల్ నాయక్, నిసార్, ఇమ్రాన్, పీటీలు మధుసూదన్, సాగర్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆయిల్‌పామ్ పంటసాగు విధానంపై అవగాహన

దహెగాం,ప్రభాతవార్త :



దహెగాం మండలంలోని హత్తిని గ్రామంలో మండల వ్యవసాయాధికారి వంశీకృష్ణ క్షేత్రస్థాయిలో పర్యటించి గురువారం రైతులకు ఆయిల్‌పామ్ పంటసాగు విధానంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయిల్‌పామ్ పంట సాగు విధానం, పంటకు లభించే సబ్సిడీ వివరాలు మొక్కల గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఈఓ ఆనంద్, రైతుబంధు సమితి అధ్యక్షుడు ప్రకాష్, రైతులు పాల్గొన్నారు.

## ప్రవక్త మహ్మద్ ముస్తఫా(సల్లల్లాహు అలైహివసల్లం) మొక్క సూత్రాలను పాటించాలి

### మౌలానా మొహమ్మద్ అబ్దుల్ ఖవీ

కాగజ్‌నగర్,ప్రభాతవార్త :

కాగజ్‌నగర్ పట్టణంలోని స్థానిక మైనార్టీ ఫంక్షన్‌హాల్‌లో మదర్సా జామియా మహబూబియా కాగజ్‌నగర్ మౌలానా ముబిన్ ఖాస్మీ ఆధ్వర్యంలో జల్సా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మౌలానా మొహమ్మద్ అబ్దుల్ ఖవీ, మౌలానా అజాద్ ఉద్దీన్ సిద్దికి హైదరాబాద్ నుండి పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రవక్త మహ్మద్ ముస్తఫా(సల్లల్లాహు అలైహివసల్లం) యొక్క సూత్రాలను అనుసరించి, అతను ప్రతీరోజు హదీస్ మరియు బుఖారి షరీఫ్ పఠించాలని సలహా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ ముబీన్, కవి సాబీర్ కాగజ్‌నగరి, ముష్తి అమానుల్లా, షేక్ అన్సర్, అబ్దుల్ అజీజ్, అహమద్ అమీన్, తదితరులు పాల్గొన్నారు.

## పంటలను పరిశీలించిన జిల్లా వ్యవసాయధికారి

పెంచికల్‌పేట్,ప్రభాతవార్త :



క్రాప్ బుకింగ్ ఏంహాన్స్‌మెంట్ కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యవసాయ అధికారి ఆర్. శ్రీనివాస్‌రావు గురువారం పెంచికల్‌పేట్ మండలంలోని లోడ్పల్లి గ్రామ శివారులో గల పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా వివరాలను ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో నమోదు చేసి అలాగే గ్రామంలో సాగుచేసిన కంది (స్వీట్‌పొటాటో) పంటను పరిశీలించి పంట యాజమాన్య పద్ధతుల గురించి వివరించారు. వరి పంటను పరిశీలించి గతు జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా రైతులకు సూచించారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ సహాయ సంచాలకులు (ఏడీఏ) రాజుల నాయుడు, వ్యవసాయ విస్తరణ అధికారి డి. లావణ్య, గ్రామ రైతులు శంకర్, అలిశెట్టి ప్రసాద్ పాల్గొన్నారు.

## నేడు మెగా రక్తదాన శిబిరం

కాగజ్‌నగర్‌టౌన్,ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు జన్మదినం సందర్భంగా నేడు ఉదయం 9 గంటల నుండి మెగా రక్తదాన వైద్య శిబిరాన్ని స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే కోనేరు కోనప్ప ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ రక్తదాన శిబిరంలో నియోజకవర్గంలోని ప్రజలు పాల్గొని రక్తదానం చేసి ఆపదలో ఉన్నవారికి తోడ్పడే విధంగా ఉండాలని తెలిపారు.

కుమ్రంభీం ఆసిఫాబాద్ వార్త



## జర్నలిస్టులకు కంటి వెలుగు నిర్వహించాలి

ఆసిఫాబాద్‌రూరల్,ప్రభాతవార్త :



జిల్లాలోని జర్నలిస్టులకు ప్రత్యేకంగా కంటి వెలుగు కార్యక్రమం నిర్వహించాలని టీడబ్ల్యూజేఎఫ్ (తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్) నాయకులు కోరారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో గురువారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టుగా నిత్య విధి నవర్వహణలో తీరిక లేక పనులతో ఉండే విలేఖరులు అనేక కంటి సమస్యలతో బాధపడుతున్నారని అన్నారు. దీంతో ప్రభుత్వం నిర్వహించే కంటి వెలుగును సద్వినియోగం చేసుకోలేక పోతున్నారని తెలిపారు. ఆసిఫాబాద్ నియోజకవర్గ జర్నలిస్టుల కోసం ఆసిఫాబాద్‌లో, సిర్పూర్ టి జర్నలిస్టుల కోసం కాగజ్‌నగర్‌లో ఒక రోజు ప్రత్యేకంగా కంటి వెలుగును నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షులు జి.మహేష్, ప్రధాన కార్యదర్శి పి. రాజశేఖర్, జాతీయ కౌన్సిల్ సభ్యులు టి.సురేష్‌రావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎస్. సతీష్, కోశాధికారి కృష్ణమోహన్ గౌడ్, రవి, జలీల్ బేగ్ పాల్గొన్నారు.

## మహాశివరాత్రి జాతర ప్రశాంతంగా నిర్వహించుకోవాలి

బెజ్జూర్,ప్రభాతవార్త :



బెజ్జూర్ మండల కేంద్రంలో ఈనెల 18వ తేదీ శనివారం నుండి నిర్వహించ నున్న మహాశివరాత్రి జాతర ఏర్పాట్లను గురువారం బెజ్జూర్ ఎస్ఐ వెంకటేష్ పరిశీలించారు. ఈ సందర్భంగా భక్తులకు సౌకర్యార్థం తీసుకోవాల్సిన చర్యలు, దర్శనం నిమిత్తం ఏర్పాటు చేసే బారికేడ్లు, ఇతర ఏర్పాట్లపై కమిటీ సభ్యులతో చర్చించారు. జాతర ఉత్సవాలు ప్రశాంతంగా ఎలాంటి అల్లర్లు జరగకుండా నిర్వహించాలని సూచించారు.

# ఓంకార రూపాయ... నమ:శివయా...

### మహాశివరాత్రికి ముస్తాబైన ఈస్‌గాం శివమల్లన్న ఆలయం

### నేటి నుండి మూడు రోజుల పాటు ప్రత్యేక పూజలు

### జాతరకు ఏర్పాట్లు పూర్తి

### వేలాదిగా తరలి రానున్న భక్తులు

కాగజ్‌నగర్‌రూరల్,ప్రభాతవార్త :



కాగజ్‌నగర్ మండలంలోని ఈస్‌గాం శివమల్లన్న ఆలయంలో మహాశివరాత్రి సందర్భంగా ఈనెల 17 శుక్రవారం నుండి 19వ తేదీ వరకు మూడు రోజుల పాటు నిర్వహించే మహాశివరాత్రి జాతర ఏర్పాట్లు పూర్తయినట్లు ఆలయ కార్యనిర్వహణ అధికారి గర్రెపల్లి వేణుగోపాల్ గుప్తా, ఆలయ కమిటి చైర్మన్ ఇందారపు రాజేశ్వర్ తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు వారు తెలిపారు. జాతకు వేలాదిగా భక్తులు తరలి రానున్న దృష్ట్యా జాతరకు వచ్చే బక్తుల సౌకర్యార్థం ఆసిఫాబాద్ డిపో నుండి ఈస్‌గాం వరకు ఆర్టిసి ఆధ్వర్యంలో ప్రత్యేక బస్సు సౌకర్యం కల్పించనున్నారు. భక్తులకు వైద్య,ఆరోగ్య శాఖ వారిచే మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేయనున్నారు. జాతర సందర్భంగా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా కాగజ్‌నగర్ డీఎస్పి కరుణాకర్ ఆధ్వర్యంలో కాగజ్‌నగర్ రూరల్ సీఐ నాగరాజు, ఈస్‌గాం ఎస్ఐ జగదీష్ పోలీసు బందోబస్తు చేపట్టనున్నారు.

**ఈస్‌గాం శివ మల్లన్న ఆలయ చరిత్ర...**

భక్తులు కొంగుబంగారమైన ఈస్‌గాం శివమల్లన్న ఆలయంలో శివరాత్రి జాతరకు ముస్తాబు చేస్తున్నారు. ఇక్కడ శివుడు ఎంతో మహిమ మహిమ గల వాడని, పూజలు నిర్వహిస్తే కోరిన కోరికలు నెరవేతాయన్నది భక్తుల విశ్వాసం. కాగజ్‌నగర్‌కు 5 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈ ఆలయానికి వందేళ్ల చరిత్ర ఉంది. ఈ శివాలయంలో నలువైపులా హన్మంతుడు, వినాయకుడు, కాల భైరవుడు, వీరభద్ర స్వామి, మహాంకాళీ దేవత, శీతల దేవత, అమ్మవారి ఆలయాలు ఉన్నాయి. 9వ శతాబ్దంలో శివుడు వెలిసినట్లుగా స్థల పురాణం ప్రకారం చారిత్రక ఆధారాలు ఉన్నాయి. కాకతీయుల కాలం నాటి కళాఖండాలు కనబడతాయి. 1979 మే నెలలో శివ మల్లన్న పేరుతో ప్రాణప్రతిష్టి గావించబడింది. ఇక్కడ శివ లింగానికి స్వభావ సిద్దమైన విభూతి రేఖలు ఉండుట విశేషం. ప్రకాశ, కార్తీక మాసాలలో ప్రత్యేక అభిషేకాలు, దసరా, మార్గశిర మాసంలో షష్టిబోనాలు నిర్వహించబడతాయి. శివరాత్రికి మూడు రోజులు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు.

**మూడు రోజుల పాటు మహాశివరాత్రి జారత ఉత్సవాలు...**

ఈనెల 18న మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఈస్‌గాం శివమల్లన్న ఆలయంలో మూడు రోజుల పాటు మహాశివరాత్రి జాతర ఉత్సవాలు నిర్వహించనున్నారు. ఈనెల 17న శుక్రవారం ఉదయం 4 గంటలకు సుప్రభాత సేవ, 5 గంటలకు స్వామివారికి అభిషేకము, ఉదయం 6 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు సర్వ దర్శనము, అర్చనలు, అభిషేకములు, మధ్యాహ్నం 12 గంటలకు నివేద, హారతి, రాత్రి 8 గంటలకు మహాహారతి, రాత్రి 9 గంటలకు ద్వార బంధనం, 18వ తేదీ శనివారం మహాశివరాత్రి సందర్భంగా ఉదయం 4 గంటలకు సుప్రభాతం, 4.30 గంటలకు రుద్రాభిషేకము, ఉదయం 5 గంటల నుండి రాత్రి 11 గంటల వరకు స్వామివారి దర్శనం, సాయంత్రం 5.15 గంటలకు శ్రీ శివమల్లన్న స్వామి వారి కళ్యాణ మహోత్సవం సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప దంపతులచే, కళ్యాణ మహోత్సవం అనంతరం రథోత్సవ కార్యక్రమం జితేందర్ కుమార్ రుంగ్టా కాగజ్‌నగర్‌చే ప్రారంభం. రాత్రి 11 గంటలకు మహాన్యాసపూర్వక రుద్రాభిషేకము, రాత్రి 12 గంటలకు నిశీ భార్గవి పూజ (బిల్వార్చన), 19వ తేదీ ఆదివారం రోజున ఉదయం 4 గంటలకు సుప్రభాత సేవ, ఉదయం 5 గంటలకు రుద్రాభిషేకము, ఉదయం 6 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు సర్వదర్శనము, పూజలు, మధ్యాహ్నం 2 గంటల నుండి రాత్రి 7 గంటల వరకు సర్వదర్శనము, అర్చనలు, అభిషేకములు, రాత్రి 8 గంటలకు వమహారతి ద్వారబంధం ఉంటుందని, వేద పండితులు ముద్దు నరహరి శర్మ, ఆలయ అర్చకులు ఇందారపు సంతోష్ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు వారు తెలిపారు.

# ప్రభుత్వ పథకాల నిర్దేశిత లక్ష్యాలను సాధించేలా సమిష్టిగా కృషి చేయాలి

**-రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి**

కలెక్టరేట్, ప్రభాతవార్త

ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల నిర్దేశిక లక్ష్యాలను పూర్తిస్థాయిలో సాధించేలా సమిష్టిగా కృషి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అన్నారు. గురువారం హైదరాబాద్ నుండి రాష్ట్ర స్థాయి ఉన్నత అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, సంబంధిత అధికారులతో కంటి వెలుగు, పోడు భూములు, 58,59,76,118 ప్రభుత్వ జి.ఓ.ల ప్రకారం చేయవలసిన క్రమబద్ధికరణ, తెలంగాణకు హరితహారం, రెండు పడక గదుల ఇండ్ల నిర్మాణాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా జిల్లాల పరిధిలో చేపట్టిన కంటి వెలుగు 2వ విడుత కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాల నిర్వహణ పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, రానున్న వేసవి కాలం దృష్ట్యా శిబిరాలకు హాజరయ్యే ప్రజల కోసం త్రాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచడంతో పాటు కూర్చునేందుకు నీడ ఏర్పాట్లు చేయాలని తెలిపారు. శిబిరాలకు హా.రైన ప్రజలకు పరీక్షలు నిర్వహించాన అనందరం ఫలితాల ఆధారంగా ప్రిస్క్రిప్షన్ అద్దాలను పంపిణి చేయడం జరుగుతుందని, సదరు లబ్దిదారులకు అద్దాలను అందించిన తర్వాత వారికి ఫోటో వెబ్ సైట్‌లో అప్‌లోడ్ చేయాలని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా అర్హులైన పేదవారికి గూడు కల్పించాలని ఉద్దేశంతో ప్రభుత్వం చేపట్టిన రెండు పడక గదుల ఇండ్ల పథకంలో భాగంగా రాష్ట్రంలో జి5.హెచ్.ఎం.సి మినహాయించి పట్టణ ప్రాంతాలలో నిర్మించిన 42 లేలకు పైగా రెండు పడక గదుల ఇండ్ల నిర్మాణాల లబ్దిదారులను కేటాయింపు చేయవలసి ఉండగా, ఇప్పటి వరకు 6వేల 620 మాత్రమే జరిగిందని, ఫిబ్రవరి 26 నాటికి పెండింగ్‌లో ఉన్న ఇండ్ల లబ్దిదారు ఎంపిక పూర్తి చేసి వివరాలు ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయడంతో పాటు నిర్ణీత ప్రోఫార్మా 1 ప్రకారం అసెంబ్లీ నియోజకవర్గల వారీగా సమాచారం త్వరితగతిన అందించాలని, అధికారులు వారి వద్ద ఉనన్న సమాచారం మేరకు నివేదిక తయారు చేసి అందించాలని అధికారులను ఆదేశింఆచరు. ఆర్.ఓ.ఎఫ్.ఆర్ చట్టం-2005 ప్రకారం ఏండ్లుగా పోడు వ్యవసాయం సాగు చేసుకుంటున్న గిరిజనుల కోసం ప్రభుత్వం చేపట్టిన పోడు భూముల పట్టాల పంపిణీ కార్యక్రమం కోరకు జిల్లా స్థాయి కమిటీ వద్ద పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను ప్రభుత్వ నియమ నిబంధనల మేరకు పరిశీలించి త్వరగా ఆమోదించాలని, జిల్లాలో ఆమోదించిన దరఖాస్తులో పట్టాదారు ఫోటో, ఇతర వివరాలు పాలిగాన్ చెక్ చేసి, సరిగ్గా ఉన్న దరఖాస్తులను వెంటనే పట్టా పాస్ పుస్తకాల ముద్రణకు పంపాలని తెలిపారు. భవిష్యత్తు తరాలకు స్వచ్ఛమైన ఆరోగ్యకరమైన వాతావరణం అందించడం కోసం ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన తెలంగాణకు హరితహారం కార్యక్రమంలో భాగంగా వచ్చే సంవత్సరంలో అవసరమైన మొక్కల పెంపకం నర్సరీలో పూర్తి చేయాలని, జిల్లాలో మొక్కలు నాటే స్థలాల గుర్తింపు, రిజిస్ట్రేషన్ వంటి అంశాలు పక్కాగా జరిగేలా ప్రణాళిక సిద్దం చేయాలని, వేసవిని దృష్టిలో పెట్టుకోని మొక్క సంరక్షణ అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా జి.ఓ.నం.58 ప్రకారం ఆమోదించిన దరఖాస్తుదారుల పట్టాను స్థానిక మంత్రి, ప్రజాప్రతినిధులు ఆధ్వర్యంలో పంపిణి పూర్తి చేయాలి, పెండింగ్ దరఖాస్తుల ధృవీకరణ పూర్తి చేయాలని, ఈ మేరకు క్షేత్రస్థాయి పరిశీలన



100శాతం పూర్తి చేయాలని అన్నారు.

జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ కంటి వెలుగు 2వ విడుత కార్యక్రమంఒ నిర్వహణ కోసం 40 బృందాలను నియమించి జిల్లా వ్యాప్తంగా 40 కంటి వెలుగు శిబిరాల ద్వారా ప్రజలకు సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ శిబిరాలలో పరీక్షలు నిర్వహించిన అనంతరం ప్రిస్క్రిప్షన్ అద్దాలు అవసరం ఉన్న వారి కోసం చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రెండు పడక గదుల ఇండ్ల పథకంలో భాగంగా జిల్లాలో నార్మాణ పనులు కొనసాగుతూన్నయని, నిర్మాణలు పూర్తయిన ఇండ్ల పంపిణి కొరకు లబ్దిదారుల ఎంపిక కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. పోడు భూముల పట్టాల పంపిణీ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి క్షేత్రస్థాయి పరిశీలన కొరకు ఎఫ్.ఆర్‌జసి కమిటీ సమన్వయంతో రెవెన్యూ అటవీ శాఖ అధికారులతో కలిసి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. తెలంగాణకు హరితహారం కార్యక్రమంలో భాగంగా జిల్లాకు కేటాయించిన లక్ష్యాలను సాధించేందుకు మొక్కలను సిద్ధం చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)బి. రాహుల్, జిల్లా అటవీ అధికారి శివ ఆశిష్ సింగ్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా॥జి.సి సుబ్బారాయుడు, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి బి.శేషాద్రి సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వార్షిక లక్ష్యాన్ని సాధించడం హర్షణీయం

నస్పూర్, ప్రభాతవార్త

శ్రీరాంపూర్ ఏరియాలోని ఆర్కే- న్యూటెక్ గని 44 రోజుల ముందుగా నిర్దేశిత వార్షిక లక్ష్యాన్ని సాధించడం హర్షణీయమని ఆర్కే౹7 గనుల గ్రూపు ఏజెంట్ ఎన్.సత్యనారాయణ అన్నారు. గురువారం ఆర్కే-న్యూటెక్ గనిపై గని మేనేజర్ ఇ.స్వామిరాజు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఏజెంట్ ఎన్.సత్యనారాయణ మాట్లాడుతూ ఆర్కే-న్యూటెక్ గని 2022-23 వార్షిక లక్ష్యం 1,60,000 టన్నులను 44రోజుల ముందుగా చేరుకోవడం అభినందనీయమని పేర్కొన్నారు. గని అధికారులు, సూపర్ వైజర్లు, ఉద్యోగులు, నాయకుల సమన్వయంతో పని చేయడం వల్లనే వార్షిక ఉత్పత్తి లక్ష్యం సాధ్యమైందన్నారు.. ఇదే స్ఫూర్తిని రాబోవు రోజుల్లో కొనసాగించాలని తెలిపారు. ఉద్యోగులు రక్షణతో కూడిన ఉత్పత్తికి అధిక ప్రాధాన్యం ఇవ్వాలని, తొందరపాటుతో విధులు నిర్వహించి ప్రమాదాలకు గురి కావద్దన్నారు. మనం చేసే పనులతో ఇతరులకు ప్రమాదాలు జరగకుండా చూసుకోవాలని సూచించారు. అనంతరం తెబొగకాసం ఏరియా ఉపాధ్యక్షుడు కె.సురేందర్ రెడ్డి మాట్లాడుతూ భూగర్భ గనుల్లో కంపెనీ వ్యాప్తంగా ఆర్కే-న్యూటెక్ గనికి ప్రత్యేక గుర్తింపు ఉందని, గని ఉద్యోగులు కంపెనీ అభివృద్ధిలో భాగస్వాములు కావడం అభినందనీయమన్నారు. గని మేనేజర్ ఇ.స్వామి రాజు మాట్లాడుతూ వార్షిక సంవత్సరం మార్చి చివరి నాటికి అధికోత్పత్తి సాధించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఉద్యోగులందరూ విధుల్లో చిత్తశుద్ధి చూపడం వల్ల ముందుగా లక్ష్యాన్ని చేరుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గని రక్షణాధికారి కొట్టె రమేష్, తెబొగకాసం ప్రతినిధి బుస్స రమేష్, సంక్షేమధికారి పాల్ సృజన్, ఫిట్ ఇంజనీర్ రాజగోపాలాచారి, ఇంజనీర్ కృష్ణ, సర్వే అధికారి పిచ్చేశ్వర రావు, వెంటిలేషన్ అధికారి శంకరయ్య, జేఓ స్టాన్లీ జోన్స్, అండర్ మేనేజర్లు మిట్టపల్లి శ్రీనివాస్, సాత్విక్, ఇతర అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# హమాలి కార్మికులకు ఇరవై శాతం కూలి రేట్లు పెంచి చెల్లించాలి

బెల్లంపల్లి, ప్రభాతవార్త

బెల్లంపల్లి పట్టణంలోని గోదావరి ఏరియాలో పనిచేస్తున్న చిన్న హమాలి, పెద్ద హమాలి, మూట హమాలీ కార్మకులకు వర్తక వ్యాపారులు హమాలీకూలీ ప్రస్తుతం చెల్లిస్తున్న కూలీ రేట్లకు అదనంగా 20శాతం పెంచి చెల్లించాలని బెల్లంపల్లి హమాలీ మూట వర్కర్స్ యూనియన్ ప్రెసిడెంట్ గెల్లి రాజలింగు తెలిపారు. గురువారం బెల్లంపల్లి పట్టణంలోని మఠా హమాలీ కార్మిక సంఘం కార్యాలయంలో జరిగిన హమాలీ కార్మికుల జనరల్ బాడీ సమావేశంలో గెల్లి రాజలింగు పాల్గొని మాట్లాడారు. ప్రతి రెండు సంవత్సరాలకొకసారి బెల్లంపల్లిలో బజార్ ఏరియాలో పని చేస్తున్న 120 మంది చిన్న,పెద్ద ముఠా హమాలీ కార్మికులకు వ్యాపారులు కూలీ రేట్లు పెంచి చెల్లించే వారని ఆయన తెలిపారు. గడువు ముగిసినప్పటికి వ్యాపారులు కూలీ రేట్లు నిర్ణయించిన ప్రకారం చెల్లించడం లేదని ఆయన ఆరోపించారు. పట్టణంలో గూడ్స్ వాహనాలతో హమాలీ కార్మికులు తిరిగి లోడింగ్ చేయాల్సి వస్తుందని ఆయన తెలిపారు. కూలీ రేట్లు 20 శాతం పెంచాలని కోరుతూ వ్యాపార సంస్థలకు సమ్మె నోటీసులు జారీ చేస్తామన్నారు. ఐనా వారు వినకుంటే నిరవదిక సమ్మె చేపడుతామని ఆయన వ్యాపారులను హెచ్చరించారు. పట్టణంలోని కిరాణా, క్లాత్, రేడిమెడ్, ఎరువుల దుకాణాలు, హార్డవేర్ షాపులు, ఏజెన్సీలు ఈ విషయాన్ని చెప్పినా వారు పట్టించుకోవడం లేదని ఆయన పేర్కొన్నారు. కొన్ని వ్యాపార సంస్థలు లోపాయికారంగా వ్యవహరిస్తు హమాలీ కార్మికులకు అన్యాయం చేయాలని చూస్తున్నారని హమాలీ కార్మికులు అప్రమత్తంగా ఉండి వారి



విధానాలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. హమాలీ కార్మికులకు కొందరు వ్యాపారులు అన్యాయం చేయాలని చూస్తున్నారని వారు పద్ధతులు మార్చుకోవాలని హెచ్చరించారు. న్యాయ పరమైన సమస్యలను కార్మిక శాఖ అధికారులకు విన్నవించి హమాలీ కార్మికులను కూడా గట్టి బెల్లంపల్లిలో పెద్ద ఎత్తున సమ్మె పోరాటం చేపడతామని అన్నారు. ఈ సమావేశంలో చిన్న, పెద్ద హమాలీ, హమాలీ ముఠా వర్కర్స్ యూనియన్ కార్మికులు, సంఘం కార్యదర్శి ఎం.సంపత్, నాయకులు కొమురయ్య, దర్శి శంకర్, పెద్ద సంఖ్యలో హమాలీ కార్మికులు పాల్గొన్నారు.

# మంచిర్యాల వార్త

## ప్రభుత్వ కళాశాలకు మహిళా తరంగణి స్వచ్ఛంద సేవా సంస్థ విరాళం

మంచిర్యాల, ప్రభాతవార్త



మంచిర్యాల మహిళా తరంగిణి స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకులు గురువారం రోజు లక్షెట్టిపేట ప్రభుత్వ డిగ్రి కళాశాలను సందర్శించి స్వచ్ఛంద విరాళాం అందజేశారు. కళాశాల విద్యార్థినీ విద్యార్థుల పోటీ పరీక్షలకు చదువుకోవడానికి అవసరమయిన పుస్తకాలు కొనుగోలు చేయడానికి మమత సభ్యురాలు శ్రీమతి ముంద్రు సత్యవతి రామాంజనేయులు పదివేల రూపాయల నగదును అందజేశారు. అలాగే మమత జాయింట్ సెక్రటరీ కొత్తలీల సురేందర్ 50 కిలోల బియ్యం అందజేశారు. మమత సంస్థ అధ్యక్షురాలు శ్రీమతి చందూరి సునీత మహేందర్ మాట్లాడుతూ మరిన్ని ఉపయోగకరమైన విరాళాలు కళాశాలకు అందజేస్తామని హామీ ఇచ్చారు. పేద విద్యార్థుల ప్రయోజనం కోసమే సంస్థ ద్వారా అవసరమయిన విరాళాలు ఇస్తున్నట్లు తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ డా॥జైకిషన్ ఓజా మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలలో చదివే పేద విద్యార్థుల కోసం ఇలాంటి సేవా సంస్థలు పాటు పడటం సంతోషదాయకమని పేర్కొన్నారు. మమత సంస్థను ఆదర్శంగా తీసుకుని మరిన్ని సంస్థలు కళాశాలకు విరాళాలు ఇవ్వడానికి ముందుకు వస్తే విద్యార్థులకు చేయూత ఇచ్చినవారు అవుతారని పేర్కొన్నారు. కార్యక్రమంలో మంచిర్యాల రెడ్ క్రాస్ జిల్లా వైస్ చైర్మన్ చందూరి మహేందర్ కళాశాల ప్రిన్సిపాల్ డా॥జైకిషన్ ఓజా, వైస్ ప్రిన్సిపల్ డా॥ ఘఫ్; ఃక్యుఎసి కోఆర్డినేటర్ సవిత, ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ కుమారస్వామి, లైబ్రరీ ఇంచార్జి డా॥ రాజ్‌కుమార్, అధ్యాపకులు డా॥.శ్రీలత, డా॥సురేష్, డా॥ హరీష్, మంజుల, ఇందిరా దేవి, మల్లయ్య, మహేష్, రాయలింగు బోధనేతర సిబ్బంది కళాశాల అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌తోనే దేశాభివృద్ధి

**-డిసిసి అధ్యక్షురాలు సురేఖ ప్రేమ్‌సాగర్‌రావు**

లక్షెట్టిపేట రూరల్, ప్రభాతవార్త

కాంగ్రెస్‌తోనే దేశాభివృద్ధి సాధ్యమని జెండా వెంకటాపూర్ గ్రామంలో డిసిసి అధ్యక్షురాలు సురేఖ ప్రేమ్‌సాగర్‌రావు జెండా ఆవిష్కరించి అన్నారు. గురువారం పాదయాత్ర ద్వారా ఇంటింటికి వెళ్లి ప్రేమ్ సాగర్‌రావు చేస్తున్న సేవలు, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే చేసే సంక్షేమ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా కొక్కిరాల సురేఖ మాట్లాడుతూ రైతులకు రుణమాఫీ ఇల్లు నిర్మించుకునే వారికి ఇల్లు మంజురు, రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నలిమెల రాజు, మండల అధ్యక్షుడు పింగిళి రముష్, పట్టణ అధ్యక్షులు ఎండి ఆరిఫ్, ఎంపీపీ అన్నం మంగ చిన్నన్న, వైస్ ఎంపీపీ దేవేందర్ రెడ్డి, సర్పంచ్ కందుల మోహన్, ఎంపీటీసీ సుజాత, సురేష్, ముత్తె సుధాకర్, సీనియర్ నాయకులు పాయల్ చిన్నయ్య, గ్రామ కాంగ్రెస్ కమిటీ జెండా వెంకటాపూర్ ఎల్లాపు భూమయ్య, రాజన్న, రామన్న, సత్తన్న చిన్నయ్య, తానుగుల మల్లేష్, రాము, సూరం రాజయ్య, మామిళ్ళ సత్తయ్య, సంఘం శ్రీనివాస్, నస్పూరి గణేష్, అతే రాజయ్య, సాయినాథ్, కారుకురి శేఖర్, కారుకురి చిన్న, వెంకటేష్, గుత్తికొండ శ్రీధర్, షఫి పాల్గొన్నారు.

## సింగరేణి కార్మికుల సమస్యలపై ధర్నా

నస్పూర్, ప్రభాతవార్త

సింగరేణి గని కార్మికుల సమస్యలపై బిఎంఎస్ ఆధ్వర్యంలో సింగరేణి వ్యాప్తంగా అన్ని జనరల్ మేనేజర్ కార్యాలయాల ముందు ధర్నా నిర్వహిస్తామని బిఎంఎస్ నాయకుడు పేరం రమేష్ తెలిపారు. గురువారం నస్పూర్ ప్రెస్ క్లబ్‌లో విలేకరులతో మాట్లాడుతూ సింగరేణి కార్మికుల పెండింగ్ సమస్యలపై ఈ నెల 17,18,20 తేదీల్లో గనులపై నల్ల బ్యాడ్జిలతో నిరసన తెలిపి మేనేజర్లుకు వినతిపత్రం ఇస్తామని, 21న సింగరేణి వ్యాప్తంగా అన్ని ఏరియాల్లో జియం కార్యాలయాల ముందు ధర్నా నిర్వహిస్తామని తెలిపారు. శ్రీరాంపూర్ ప్రగతి స్టేడియంలో సీఎం ఇచ్చిన హామీలు ఒక్కటి నెరవేరలేదని, టిబిజికెఎస్, ఏఐటీయూసిలు కార్మిలకు చేసింది ఏమిలేదని, సంస్థ పరంగా తీసుకున్న నిర్ణయాలు తామే సాధించినట్లు టిబిజికెఎస్ వ్యవహరిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఎంఎస్ నాయకులు మోహన్ రెడ్డి, నాతాడి శ్రీధర్ రెడ్డి, పంచెర్పుల నరేష్, ప్రభాకర్, రామకృష్ణ, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు

**- రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**



**సిరిసిల్ల బ్యూరో, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త :** జిల్లాలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ హెచ్చరించారు. ఇటీవల జిల్లా కేంద్రంలో ఒక మృతదేహన్ని పోస్ట్‌మార్టం చేయకుండ ఆపి బలవంతంగా మృతదేహన్ని ఆసుపత్రి భయటకు తెచ్చి రోడ్డుపై దర్నా నిర్వహించారని ఆయన తెలిపారు. కోనరావుపేట మండలం కొండాపూర్ గ్రామ పరిధిలోని హనుమాన్ తండాకు చెందిన లకావత్ తిరుపతి అనే వ్యక్తి ఈ నెల 11న కడుపునొప్పితో బాదపడుతూ నిమ్మపల్లికి చెందిన ఆర్ఎంపి చేపూరి ప్రసాద్ వద్దకు వెళ్ళగా ఇంజక్షన్ ఇచ్చారని పెర్కొన్నారు. ఇంజన్ వికటించి తిరుపతి చనిపోవడంతో శవాన్ని సిరిసిల్ల ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకురాగా ఆసుపత్రి వద్ద మృతుని బందువులు ఎ1 నుంచి ఎ8 వరకు మరొకొంత మందితో కలిసి ఆర్ఎంపి డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఆందోళన నిర్వహించారని తెలిపారు. కొంతమంది కట్టెలు పట్టుకుని పోలీస్‌లు ఎంత చెప్పినా వినకుండ విదులకు ఆటంకం కలిగిస్తూ బలవంతంగా శవాన్ని తీసుకెళ్లి కొత్త చెరువు వద్ద దర్నా చేసి శాంతి భద్రతలకు విఘాతం కలిగించారని తెలిపారు. పోలీస్‌లు నచ్చజెప్పడానికి ప్రయత్నించిన వినకుండ పోలీసులపై దాడి చేసి కొట్టారని తెలిపారు. ఈ సంఘటనలో గురువారం ఎనిమిది మందిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్పీ వివరించారు. జిల్లాలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అలాగే పోలీస్ విదులకు ఆటంకం కలిగిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించమని తెలిపారు. శాంతి భద్రతల విషయంలో జిల్లాలోని ప్రజలందరు పోలీసులకు సహకరించాలని ఎస్పీ కోరారు.

# యువతకు మానసిక నైపుణ్యాలపై అవగాహన కార్యక్రమం

**- యువత పర్యావరణ జీవన శైలి అలవర్చుకోవాలి**
**- యువత మనసు చేసే అల్లరికి బానిస కావద్దు**
**- మానసిక బలానికి పునాది.... చిత్తశుద్ధి ఏకాగ్రతే**
**- తెలంగాణ సైకలాజికల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు, ప్రముఖ సీనియర్ సైకాలజిస్ట్ డాక్టర్ ఎం.ఏ. కరీం**



**తిమ్మాపూర్, ప్రభాత వార్త:** యువత, మానసిక భావ కాలుష్యానికి దూరంగా ఉండాలని, చేసే పనిలో ఏకాగ్రత అవసరం ఉందని, చిత్తశుద్ధి, ఏకాగ్రతే మానసిక బలానికి పునాదిగా నిలుస్తుందని తెలంగాణ సైకలాజికల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు, ప్రముఖ సీనియర్ సైకాలజిస్ట్ డాక్టర్ ఎం.ఏ. కరీం అన్నారు. గురువారం స్థానిక శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో యువతీ, యువకులకు, విద్యార్థులకు మానసిక సామర్థ్య స్థాయిని బలపరుస్తూ భారతదేశం ప్రపంచీకరణపై జీ - 20, వై - 20 ప్రాతినిధ్య పరపతి అంశాలపై జిల్లా నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన సదస్సులో సీనియర్ సైకాలజీస్ట్ డాక్టర్ కరీం ప్రధాన శిక్షకులుగా పాల్గొని యువతీ యువకులకు పర్యావరణ జీవన శైలి - వ్యక్తిగత మానసిక వివేకం అనే అంశంపై సానుకూల వైఖరీ ఏర్పర్చుకునేలా పలు ప్రయోగాత్మక సూచనలు ఇచ్చారు. వారిలో మానసిక ఒత్తిడిని తగ్గించేందుకు వ్యక్తిగత అంశాలపై శిక్షణ ఇచ్చారు. ప్రతి ఒక్కరిలో అంతర్గతంగా ఓ దివ్య శక్తి దాగి ఉంటుందని, అది పరిసరాల ప్రభావంతో వ్యర్థమైన ఆలోచనలకు గురి కాకుండా జాగ్రత్త పడాలని ఆయన అన్నారు. యువత సమన్వయ ఆలోచనలతో ముందుకు సాగితేనే దేశ ప్రగతి ఉన్నత స్థాయిలో నిలుస్తుందని అన్నారు. కంప్యూటర్ మీటలపై ప్రపంచ గమనం సాగిపోతున్న ఈ సమయంలో యువత అరచేతిలో స్మార్ట్ ఫోన్, అంతర్జాలంతో ఇమిడిపోకుండా మానసిక భవిష్యత్తును కట్టుదిట్టం చేసుకోవాలని అన్నారు. అనంతరం మానసిక సాంద్రతని అత్యధికంగా పెంచుకునే టెక్నిక్స్‌లు హైపవర్ రేంజ్ డేమోనిస్ట్రేషన్ రూపంలో చూపించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు, జిల్లా ఎస్సి కార్పొరేషన్ ఈడి నాగార్జున, జాతీయ యువజన అవార్డు గ్రహీతలు కిరణ్ కుమార్, డాక్టర్ ఆజాం, ప్రముఖ న్యాయవాది కొమురయ్య, నెహ్రూ యువ కేంద్రం జిల్లా ప్రోగ్రామింగ్ ఆఫీసర్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం ఏర్పాట్ల పరిశీలన

**రామగిరి,ఫిబ్రవరి16,ప్రభాతవార్త:** మండలంలోని సింగరేణి సంస్థ ఆర్జీ3ఏరియాలోని ఓసిపి2 ఆధ్వర్యంలో ప్రభావిత గ్రామాల్లో ఉచిత వైద్యశిబిరంను ప్రభావిత గ్రామం పన్నూరులో జరుగుతున్న ఏర్పాట్లను సర్పంచ్ అల్లం పద్మతో కలిసి ఆర్జీ3 ఎస్ఓటూ జీయం గుంజపడిగే రఘుపతి గురువారం పరిశీలించారు. వివరాల్లోకి వేళ్ళితే సింగరేణి సంస్థలోని ఆర్జీ3 ఏరియాలోని ఓసిపి1 వీస్తరణలో భాగంగా గతంలో జరిగిన పర్యావరణ పరిరక్షణ (పబ్లిక్ హియరింగ్‌లో) వివిధ ప్రభావిత గ్రామాల అభివృద్ధి, తదితర కార్యక్రమాల నిర్వహణకు హామీలు ఇచ్చారు. ఇందులో భాగంగా మండలంలోని సింగరేణి సంస్థ ఆర్జీ3 ఏరియా ఓసిపి1 ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరంను నిర్వహించడంకు గ్రామాల వారిగా ఏర్పాట్లను చేసి శిబిరాలను నిర్వహిస్తున్నారు. కాగా ఇందులో భాగంగా పన్నూరు గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో 19తేదీ ఆదివారం రోజున ఆర్జీ3 జీయం టీవిరావుతో శిబిరంను ప్రారంభించి నిర్వహించడంకు ఎస్ఓటూ జీయం అధికారులతో కలిసి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈశిబిరంలో ప్రభావిత గ్రామాల్లోని ప్రజలకు ఉచితంగా కంటి, ఎముకల, గుండె, చెవి, ముక్కు, చాతి, దంత వివిధ రకాల వైద్యాధికారులు పాల్గోన్ని తదితర పరీక్షలను



నిర్వహించి తగిన మందులను అందజేయడం జరుగుతుందన్నారు. ఆయన వేంట జెడ్పిటీసీ మ్యాదరబోయిన శారధ, వైస్ ఎంపిపి కాపురబోయిన శ్రీదేవి, ఎంపిటీసీ చిందం మహేష్, పర్సనల్ డిజీయం విలాస్ శ్రీనివాస్ పొద్దార్, ఎన్వీరాల్‌మెంట్ అధికారి ఏం.ఎ షఫీ, వైద్యాధికారి పద్మ, ఉపసర్పంచ్ శ్రీనివాస్, నాయకులు అల్లం తిరుపతి, తదితరులున్నారు.

# పాఠశాలలో నాగుపాము

**- పట్టుకోని బయట వేసిన ఉపాధ్యాయుడు - భయాందోళనలో విద్యార్థులు**

కోనరావుపేట,ప్రభాతవార్త: కోనరావుపేట మండలం సుద్దాల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నాగుపాము ప్రత్యక్షం కావడంతో ఉపాధ్యాయుడు పట్టుకోని ఊరు బయట వదిలిపెట్టారు. పాఠశాలలో మన ఊరు–మన బడి కార్యక్రమంలో భాగంగా మరమ్మతు పనులు జరుగుతుండగా, ఒక్కసారిగా నాగు పాము ప్రత్యక్షం కావడంతో కూలీలు, విద్యార్థులు భయాందోళనకు గురయ్యారు. దీందో పల్లిమక్త ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడు కాపిల్ల నరేశ్‌కు సమాచారం అందించడంతో సుద్దాల పాఠశాలకు విచ్చేసి, దానిని వాటర్ బబుల్ పెట్టి, గ్రామ శివారున వదిలిపెట్టారు. దీంతో విద్యార్థులు, కూలీలు,ఉపాధ్యాయులు ఊపిరి పీల్చుకున్నారు. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ విష పురుగులకు ఎలాంటి హాని తలపెట్టవద్దనీ, వాటిని మానవులు హాని చేస్తేనే, అవి కూడా ప్రతిఘటిస్తాయన్నారు. నాగుపామును పట్టుకోని వదిలిపెట్టిన నరేష్‌ను స్థానికులు అభినందించారు.



# నాణ్యత ప్రమాణాలను పరిశీలించిన ఢిల్లీ బృందం




**కమాన్‌పూర్, ప్రభాతవార్త:** కమాన్‌పూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఢిల్లీ నాణ్యత ప్రమాణాల బృందం సభ్యులు డాక్టర్ అచల, డాక్టర్ సిల్కుమార్ నస్కర్లు గురువారం పరిశీలించారు. పిహెచ్‌సిలోని వైద్య సిబ్బందితో బృందం సభ్యులు ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. సమావేశంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న కార్యక్రమాల నిర్వహణ తీరు గురించి అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలోని ల్యాబ్, మెడిసన్ స్టాక్ రిజిస్టర్లను, నోటీసు బోర్డులను, అవగాహన బోర్డులను, రోగుల వార్డులు, ప్రసవాల గదితోపాటు ఆసుపత్రి లోపల బయట పరిశుభ్రత నిర్వహణ తీరును పరిశీలించారు. గత ఏడాది డిసెంబర్ మాసంలో క్వాలిటీ కంట్రోల్ రాష్ట్ర బృందం కమాన్‌పూర్ పిహెచ్‌సిని సందర్శించి నివేదికను పంపించగా, ఈ మేరకు ఢిల్లీ నాణ్యత ప్రమాల బృందం పర్యవేక్షించింది. 2019లో కమాన్‌పూర్ పిహెచ్‌సి అవార్డుకు ఎంపికైంది. ఈ కాల వ్యవధి మూడు సంవత్సరాలు పూర్తి కావడంతో రీ అసెస్మెంట్లో భాగంగా ఈ బృందం పర్యవేక్షించడం జరిగింది. రీ అసెస్మెంట్ సర్టిఫికేషన్ లభిస్తే మళ్లీ అవార్డు లభించడంతోపాటు మూడు సంవత్సరాల కాలపరిమితి ఉంటుంది. ఈ కార్యక్రమంలో జిల్లా క్వాలిటీ మెనేజర్ అనిల్ కుమార్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**- రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్**



**ధర్మపురి, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రజల సంక్షేమమే బిఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. ధర్మపురి నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం బుగ్గారం మండలానికి చెందిన 81 మంది కళ్యాణలక్ష్మి లబ్ధిదారులకు రూ.81 లక్ష విలువ గల చెక్కులను పంపిణీ చేశారు. అలాగే ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన 23 మంది లబ్ధిదారులకు రూ.5 లక్షల 91 వేయి 500 లు విలువ గల చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం ధర్మపురి మండలం కమలాపూర్ గ్రామంలోని నిరుపేదలైన దళితులకు అసైన్డ్‌మెంట్‌కు చెందిన 11 ఎకరాల స్థలాన్ని 44 మంది లబ్ధిదారులకు 10 గుంటల చొప్పున పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషిచేస్తుందని, ప్రత్యేక రాష్ట్రం ఏర్పడ్డాక ముఖ్యమంత్రి కేసీఆర్ పేద ప్రజలకు అనుకూలమైన పథకాలను ప్రవేశపెడుతూ అమలు చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్తెమ్మ, ఎంపిపి చిట్టిబాబు, ధర్మపురి, బుగ్గారం జడ్పీటీసీ సభ్యులు బత్తిని అరుణ, బాదినేని రాజేందర్, ఏఎంసి చైర్మన్ రాజేష్, వైస్ చైర్మన్ సునీల్, తహసీల్దార్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# కంటి వెలుగు దేశానికే ఆదర్శం

**- కంటి వెలుగు కార్యక్రమాన్ని అందరూ వినియోగించుకోవాలి - జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్**

**బీర్‌పూర్,ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి కంటి వెలుగు రెండవ విడత కార్యక్రమంలో భాగంగా జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలం తాళ్ల ధర్మారం గ్రామంలో కంటి వెలుగు కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. కేంద్రంలో అన్ని ఔషదాలు అందుబాటులో ఉండే విధంగా చూడాలని జిల్లా వైద్యాధికారి శ్రీధర్‌ను ఫోన్‌లో తెలిపిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి చాలా ముందు చూపుతో రాష్ట్రంలో ఏ ఒక్కరు కూడా కంటిచూపుతో బాధపడకూడదు అనే సదుద్దేశ్యంతో గ్రామ గ్రామాన ప్రతి వ్యక్తికి కంటి పరీక్ష చేపించి అవసరమైన వారికి కంటి అద్దాలను అందజేస్తూ తప్పనిసరి అయితే ఆపరేషన్లు కూడా ప్రభుత్వం ఖర్చుతో చేపించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కెడిసిసి జిల్లా మెంబర్ ముప్పల రాంచందర్‌రావు, జిల్లా రైతుబంధు సమితి సభ్యులు కోలుముల రమణ, మండల పార్టీ అధ్యక్షులు రమేష్, సర్పంచుల ఫోరం మహిపాల్‌రెడ్డి, మండల ఉప అధ్యక్షులు శ్రీనివాస్ రావు, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్‌రావు, పంచాయతీ కార్యదర్శి ఆదిత్య, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

